17. 6 సం॥ లోపు జనాభాలో స్త్రీ,పురుషుల నిష్పత్తిని ప్రణాళికా అంతానికి 935 కి, 2017 నాటికి 950 కి పెంచాలి.
18. ప్రభుత్వ పథకాల లబ్ధిదారులలో కనీసం 33% మంది స్త్రీలు, పిల్లలు ఉండాలి.
19. పిల్లలందరూ తమ బాల్యంను అనుభవించగలగాలి.

**V. అవస్థాపనా సదుపాయాలు (4 అంశాలు):**

20. 2009 నాటికి అన్ని గ్రామాలకు, BPL కుటుంబాలకు విద్యుత్ కనెక్షన్లు అందించాలి.
21. 1000 కంటే ఎక్కువ జనాభాగల గ్రామాల్లో (కొండప్రాంతాలైతే 500 జనాభా) అన్ని కాలాలకూ పనికి వచ్చే విధంగా రోడ్లు నిర్మించాలి.
22. 2012 నాటికి అన్ని గ్రామాలకూ టెలిఫోన్ సౌకర్యం కల్పించాలి.
23. 2012 నాటికి అందరికీ ఇండ్ల స్థలాలు కల్పించి 2017 నాటికి ఇండ్లు నిర్మించాలి.

**VI. పర్యావరణం (4 అంశాలు):**

24. అడవులను, చెట్లను 5% పాయింట్లు పెంచాలి.
25. 2012 నాటికి అన్ని ప్రధాన నగరాలలో WHO నిర్దేశించిన గాలి నాణ్యతను సాధించాలి.
26. శక్తిని 20% పాయింట్లు పెంచాలి.
27. అన్ని నదులను శుభ్రపరిచేందుకై పట్టణాలలో మురికినీటిని శుభ్రపరచాలి.

- పై 27 లో 13 లక్ష్యాలను రాష్ట్రాలకు నిర్దేశించుటకు జరిగింది.
- 11వ ప్రణాళిక నందు తలసరి ఆదాయం 7.6% వృద్ధిని సాధించాలి. మరియు రాబోయే 10 సం॥లలో తలసరి ఆదాయంను రెట్టింపు చేయాలని లక్ష్యం.

**స్థూల ఆర్థిక సూచీలు:**

| | |
|---|---|
| 1. జి.డి.పి. లో పొదుపురేటు | 34.8% |
| 2. ప్రస్తుత ఖాతా లోటు | 1.88% |
| 3. జి.డి.పి. లో పెట్టుబడి రేటు | 36.7% |
| 4. ICOR | 4.1 |
| 5. జి.డి.పి. వృద్ధిరేటు | 9% |

**ప్రణాళికా వనరులు – కేటాయింపులు:**

- 11వ ప్రణాళికలో ప్రభుత్వరంగ కేటాయింపు 36,44,718 కోట్ల రూ॥లు
  - కేంద్రం వాటా 21,56,571 కోట్ల రూ॥లు (59.2%)
  - రాష్ట్రాల వాటా 14,88,147 కోట్ల రూ॥లు (40.8%)
- 11వ ప్రణాళికలో రంగాలవారీ కేటాయింపుల్లో;

| | |
|---|---|
| 1. సాంఘిక సేవలు | 30% |
| 2. శక్తి | 23.4% |
| 3. రవాణా,సమాచారం | 18.3% |



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



➢ **వివిధ రంగాలకు కేటాయింపులు:**

| రంగం | 10వ ప్రణాళిక(%) | 11వ ప్రణాళిక (రూ॥కోట్లలో) | 11వ ప్రణాళిక(%) |
|---|---|---|---|
| 1. వ్యవసాయం, అనుబంధ రంగాలు | 3.8 | 1,36,381 | 3.7 |
| 2. గ్రామీణ అభివృద్ధి | 8.5 | 3,01,069 | 8.3 |
| 3. ప్రత్యేక ప్రాంతాల కార్యక్రమం | 1.0 | 26,329 | 0.7 |
| 4. నీటిపారుదల, వరదల నివారణ | 6.9 | 2,10,326 | 5.8 |
| వ్యవసాయ రంగం (1 to 4) | 20.2 | 6,74,105 | 18.5 |
| 5. శక్తి | 22.4 | 8,54,123 | 23.4 |
| 6. పరిశ్రమలు, గనులు | 4.0 | 1,53,600 | 4.2 |
| 7. రవాణా | 16.3 | 5,72,413 | 15.7 |
| 8. సమాచారం | 5.1 | 95,380 | 2.6 |
| రవాణా&సమాచారము(7 to 8) | 21.4 | 6,67,793 | 18.3 |
| 9. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం, పర్యావరణం | 1.8 | 87,933 | 2.4 |
| 10. సాధారణ ఆర్థిక సేవలు | 1.9 | 62,523 | 1.7 |
| 11. సాంఘిక సేవలు | 27.0 | 11,02,327 | 30.3 |
| 12. సాధారణ సేవలు | 1.3 | 42,283 | 1.2 |
| | | **36,44,718** | |

➢ పరిశ్రమలు, గనులపై కేవలం 4.2% కేటాయించారు.

➢ సాంఘిక సేవలు 11,02,327 కోట్లు (30.3%) దీనిలో

| | |
|---|---|
| విద్య | 3,47,338 కోట్లు (9.5%) |
| ఆరోగ్యం | 1,75,000 కోట్లు (5.0%) |
| నీటి సరఫరా, పారిశుధ్యం | |
| గృహనిర్మాణం | |
| పట్టణాభివృద్ధి | 1,54,000 కోట్లు (4.2%) |
| ఇతర సాంఘికసేవలు | మొ॥ కలవు |

➢ 11వ ప్రణాళికలో అత్యధిక కేటాయింపులు సాంఘిక సేవలపై దీనిలో కూడా విద్యపై (3,47,000 కోట్లు) కేటాయించుట వల్ల ప్రధాని మన్మోహన్‌సింగ్ దీన్ని "విద్యాప్రణాళిక" గా పేర్కొన్నారు.

➢ 10వ ప్రణాళికతో పోలిస్తే 11వ ప్రణాళికలో కేటాయింపులు 125% పెరిగినవి.

➢ 10వ ప్రణాళికతో పోలిస్తే 11వ ప్రణాళికలో వ్యవసాయరంగంపై కేటాయింపులు 20% నుండి 18.5% కి తగ్గినవి.

➢ ముఖ్యంగా వ్యవసాయాభివృద్ధికి అవసరమైన నీటిపారుదలపై కేటాయింపులు తగ్గెను.

➢ 58% (సుమారు 60%) ఆధారపడ్డ వ్యవసాయరంగంలో వృద్ధిని సాధించాలన్నా, సమ్మిళిత వృద్ధిని సాధించాలన్నా, నిర్దేశించిన వ్యవసాయరంగంలో 4% వృద్ధిని సాధించాలన్నా నీటిపారుదలపై కేటాయింపులు తగ్గించడం సరికాదన్నది విమర్శకుల అభిప్రాయం.



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



- 10వ ప్రణాళికతో పోలిస్తే 11వ ప్రణాళికలో రవాణా, సమాచారం వాటా కూడా తగ్గింది. ముఖ్యంగా సమాచారం వాటా సగం తగ్గింది. సమాచారరంగంలో ప్రైవేట్ పెట్టుబడులు రోజురోజుకీ పెరుగుతూ రావడం వల్ల ఈ తగ్గింపు సమర్థనీయమేనని ప్రణాళికవేత్తల అభిప్రాయం.
- మానవాభివృద్ధికి ప్రాధాన్యమిచ్చి సాంఘిక సేవలపై నిధుల కేటాయింపు అనేది 27% నుంచి 30% పెంచుట మంచి పరిణామంగా చెప్పవచ్చు.

**విద్యుత్:-** 11వ ప్రణాళికలో 92,577 మెగావాట్ల విద్యుత్‌ను అదనంగా ఉత్పత్తి చేయాలని పేర్కొనెను.

10వ ప్రణాళికలో 41,110 మెగావాట్లు అదనంగా ఉత్పత్తి చేయాలని నిర్దేశించగా 21,000 మెగావాట్ల ఉత్పత్తి జరిగింది.

**ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (IT):-** 2012 నాటికి 18 మిలియన్ల మందికి ఉపాధినందించాలనేది లక్ష్యం.

**ఉద్యోగిత:-** 11వ ప్రణాళికలో 58 మిలియన్ల మందికి ఉపాధినందించాలనేది లక్ష్యంగా నిర్దేశించెను.

(10వ ప్రణాళికలో 47 మిలియన్ల మందికి ఉపాధిని అందించెను)

**ప్రాంతీయ అసమానతలు:-**

11వ ప్రణాళికలో గోవా 12% వృద్ధి, గుజరాత్ 11.2% వృద్ధి, ఆంధ్రప్రదేశ్ 9.5% వృద్ధిని సాధించాలి.

(10వ ప్రణాళికలో జార్ఖండ్ 11% వృద్ధినీ, గుజరాత్ 10% వృద్ధినీ సాధించెను.)

- 11వ ప్రణాళికలో వృద్ధిరేట్లు;

| | |
|---|---|
| మొదటి సంవత్సరం (2007-08) | 9.3 % |
| రెండవ సంవత్సరం (2008-09) | 6.8 % |
| మూడవ సంవత్సరం (2009-10) | 8.0 % |
| నాల్గవ సంవత్సరం (2010-11) | 8.5 % (సవరించిన అంచనా) |

- ఈ ప్రణాళికలో 2007 అక్టోబర్ 1 న **"రాష్ట్రీయ స్వాస్థ్య బీమాయోజన" (RSBY)** పథకం ప్రారంభం. ఇది అవ్యవస్థీకృత రంగంలో పనిచేసే పేదరికపు రేఖ దిగువనున్న వారికి ఉద్దేశించబడింది.
- 2007 అక్టోబర్ లో **"ఆమ్ ఆద్మీ బీమా యోజన" (AABY)** ప్రారంభం. గ్రామీణ భూమిలేని కుటుంబాలకు బీమారక్షణ కల్పించేందుకు ఉద్దేశించబడింది. దీనికి చెల్లించే ప్రీమియం 200 రూ॥లు. దీని నిర్వహణ బాధ్యత LIC కు అప్పగించారు. నిధులను కేంద్ర,రాష్ట్రాలు 50:50 గా భరిస్తాయి. 2010 జూలై నాటికి 1.45 కోట్ల మందికి దీన్ని వర్తింపజేశారు.
- 2007 డిసెంబర్‌లో **"ఉజ్వల పథకం"** ప్రారంభం. వ్యభిచార వృత్తిలో ఉన్నవారికి పునరావాసం కల్పించేందుకు ఇది ఉద్దేశించబడింది.
- 2009 RMSA (రాష్ట్రీయ, మాధ్యమిక, శిక్ష అభియాన్) ప్రారంభం.
- 2010 RGSEAG (Rajiv Gandhi Scheme for Empowerment of Adolescent Girls) ప్రారంభం.

**విమర్శ:-**

- పేదరికంను 28% నుండి 18% కి తగ్గించుట, 58 మిలియన్ల మందికి ఉపాధినందించుట, నిరుద్యోగితను 5% కి తగ్గించుట ఈ ప్రణాళిక ముందున్న సవాళ్లుగా పేర్కొనవచ్చు.
- వ్యవసాయరంగంలో 4% వృద్ధిని సాధించుట కూడా కష్టమే కావచ్చు.



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



➢ ఇప్పటికే ప్రణాళిక 2,3 సం॥లలో అనుకున్న వృద్ధికంటే తక్కువగా నమోదయింది. రాబోయే సం॥లలో 9% పైన వృద్ధి నమోదయితేనే సవరించిన 8.1% వృద్ధి అయినా సాధించగలం.

## వివిధ ప్రణాళికలు-వ్యయం

| ప్రణాళిక | ప్రతిపాదిత వ్యయం(కోట్లు) | ప్రైవేట్ వ్యయం(కోట్లు) | ప్రభుత్వ వ్యయం(కోట్లు) | ప్రభుత్వరంగ వాస్తవవ్యయం(కోట్లు) |
|---|---|---|---|---|
| I (1951-56) | 3,870 | 1,800 | 2,070(54%) | 1960 |
| II (1956-61) | 7,900 | 3,100 | 4,800(61%) | 4600 |
| III (1961-66) | 11,600 | 4,100 | 7,500(65%) | 8500 |
| IV (1969-74) | 24,880 | 8,980 | 15,900(64%) | 15,900 |
| V (1974-79) | 53,410 | 16,160 | 37,250(70%) | 39,430 |
| IV (1980-85) | 1,58,710 | 61,210 | 97,500(61%) | 1,09,290 |
| VII (1985-90) | 3,48,150 | 1,68,150 | 1,80,000(52%) | 2,18,730 |
| VIII (1992-97) | 8,71,000 | 4,37,000 | 4,34,100(49.8%) | 4,85,460 |
| IX (1997-02) | 23,03,200 | 14,44,000 | 8,59,200(37%) | 7,05,820 |
| X (2002-07) | | | 15,25,639 | 16,18,460 |
| XI (2007-12) | | | 36,44,718 | |

➢ మొదటి ప్రణాళిక యందు 3870 కోట్లు కంటే, రెండవ ప్రణాళికలో 7900 కోట్ల రూ॥లు. ఇంచుమించుగా రెట్టింపు అయ్యింది.

➢ అయితే 3వ ప్రణాళికలో విదేశీ మారక నిల్వల కొరతవల్ల ఇది రెట్టింపు కాలేకపోయింది.

➢ మరలా 6వ ప్రణాళిక నుండి రెట్టింపవుతూ వచ్చింది.

➢ ప్రభుత్వరంగ ప్రతిపాదిత వ్యయం:

1వ ప్రణాళికలో 54% కాగా,

5వ ప్రణాళికలో 70% గా ఉంది. ఇది తగ్గుతూ వచ్చి,

8వ ప్రణాళిక నాటికి 50% కంటే తక్కువకు పడిపోయింది.

8వ ప్రణాళికలో ప్రభుత్వ ఆధిపత్యం తగ్గుతూ ప్రైవేట్‌రంగం ఆధిపత్యం కన్పిస్తోంది.

www.CareerJobIndia.com



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



**వివిధ ప్రణాళికలు – వివిధ రంగాలవారీ వ్యయం (శాతాల్లో):**

| ప్రణాళిక | వ్యవసాయ రంగం | శక్తి | పరిశ్రమలు | రవాణా,సమాచారం | సాంఘికసేవలు |
|---|---|---|---|---|---|
| I | 31 | 13 | 6 | 27 | 22 |
| II | 20 | 10 | 24 | 28 | 18 |
| III | 21 | 14 | 23 | 25 | 17 |
| IV | 24 | 15 | 23 | 20 | 18 |
| V | 22 | 19 | 26 | 18 | 17 |
| VI | 24 | 28 | 16 | 16 | 16 |
| VII | 22 | 28 | 13 | 19 | 18 |
| VIII | 21 | 27 | 10 | 21 | 22 |
| IX | 21.4 | 23.3 | 6.4 | 25.1 | 23.8 |
| X | 20.2 | 22.4 | 4.0 | 21.4 | 27 |
| XI | 18.5 | 23.4 | 4.2 | 18.3 | 30.3 |

**వ్యవసాయం & నీటిపారుదల:–**

I, IV ప్రణాళికలో ప్రథమస్థానం

- వ్యవసాయం–అనుబంధ రంగాలు, గ్రామీణాభివృద్ధి, ప్రత్యేక పథకాల కార్యక్రమం, నీటిపారుదల – వరదల నివారణ ఇవన్నీ కలిపి వ్యవసాయం & నీటిపారుదలగా పిలువబడుతున్నాయి.
- 1వ ప్రణాళికలో దీనికి 31% కేటాయించగా, 10వ ప్రణాళిక 20% కి తగ్గింది.
- 11వ ప్రణాళికలో దీనికి 18.5 % కేటాయించెను.

**శక్తి :–**

- 6వ ప్రణాళిక నుండి విద్యుత్‌కు బదులు 'శక్తి' అనే పదం ఉపయోగిస్తున్నారు.
- దీనిలో శక్తి, పెట్రోలియం, బొగ్గు, లిగ్నైట్, సాంప్రదాయేతర వనరులు భాగాలుగా ఉన్నాయి.
- మొదటి 4 ప్రణాళికలలో 10–15% మధ్య కేటాయింపులు జరిగెను. 6వ ప్రణాళిక నుండి కేటాయింపులు. పెరిగెను. 6,7,8 ప్రణాళికలలో శక్తి ప్రథమస్థానం ఆక్రమించింది.

**రవాణా & సమాచారం:–**

- 2,3,9 ప్రణాళికలలో ప్రథమస్థానం రవాణా & సమాచారం
- 11వ ప్రణాళికలో దీనిపై 18% వనరులు కేటాయించెను.
- సమాచార రంగంలో ప్రైవేట్ రంగం ముందుకు రావడమే దీనికికారణం.

**పరిశ్రమలు, గనులు:–**

భారీ, కీలక, మధ్య, చిన్న తరహా పరిశ్రమలు & గనులు దీనిలో భాగాలు.

- 1వ ప్రణాళికలో దీనిపై 6% మాత్రమే కేటాయించెను.
- 2వ ప్రణాళికలో ఇది 24% కి పెరిగింది.
- 5వ ప్రణాళికలో ఇది ప్రథమస్థానం పొందింది.
- 6వ ప్రణాళిక నుండి తగ్గుతూ వస్తోంది.
- 10వ ప్రణాళికలో కేవలం 4% మాత్రమే వ్యయం జరిగింది.
- 11వ ప్రణాళికలో 4.2% మాత్రమే కేటాయించెను.

ప్రభుత్వరంగ వ్యయమంతా భారీపరిశ్రమల్లోనే జరిగింది. అనగా గృహ, చిన్న పరిశ్రమలకుప్రాధాన్యమివ్వలేదు. అందుచే గాంధేయ ఆర్థికవేత్తలు విమర్శించారు.



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



**సాంఘిక సేవలు:** విద్య, ఆరోగ్యం, గృహ, పట్టణాభివృద్ధి, వెనకబడిన తరగతులు దీనిలో భాగాలు.
10,11వ ప్రణాళికలలో ఇది ప్రథమస్థానం పొందినది.

- నిర్దేశించిన లక్ష్యాలకంటే ఎక్కువ వృద్ధిని సాధించిన ప్రణాళికలు: 1,5,6,7,8
  నిర్దేశించిన లక్ష్యాలకంటే తక్కువ వృద్ధిని సాధించిన ప్రణాళికలు: 2,3,4,9,10
- ఎక్కువగా విజయవంతం అయిన ప్రణాళికలు: 1,8
- అతితక్కువ వృద్ధిరేటును సాధించిన ప్రణాళిక: 3వ ప్రణాళిక
- ఇప్పటి వరకూ అత్యధిక వృద్ధిరేటు సాధించినది: 10వ ప్రణాళిక

## ప్రణాళికలు-విజయాలు, అపజయాలు

**విజయాలు:**

**1. జాతీయ, తలసరి ఆదాయాలు పెరిగాయి:-**

- 1980 దశకానికి పూర్వం జాతీయ, తలసరి ఆదాయాలు 3.4%, 1.2% చొప్పున పెరిగాయి.
  1980 తర్వాత 5.5%, 3.4% చొప్పున పెరిగాయి.
- అంటే రాజ్‌కృష్ణ పేర్కొన్న 'హిందూ వృద్ధిరేటు' ను అధిగమించగలిగాం.
- 10వ ప్రణాళికలో వృద్ధి 7.8% నమోదైంది. అనగా జాతీయ, తలసరి ఆదాయాలు ఆశించిన విధంగా పెరిగాయి.

**2. వ్యవసాయ అభివృద్ధి:-**

1960 దశకంలో IADP, IAAP, HYVP, హరితవిప్లవం లు ప్రారంభించబడ్డాయి. ఫలితంగా ఎరువుల వినియోగం 1950-51 లో 0.7 మిలియన్ టన్నులుకాగా, 2008-09 నాటికి 25 మిలియన్ టన్నులకు పెరిగింది.

- నీటిపారుదల గల భూమి : 1950-51 లో 23 మిలియన్ హెక్టార్లు కాగా, 2008-09 నాటికి ఇది 85 మిలియన్ హెక్టార్లకు పెరిగింది (3 రెట్లకు పైగా పెరిగింది).
- ఆహారధాన్యాల ఉత్పత్తి 1950-51లో 51 మిలియన్ టన్నులు కాగా, 2008-09 నాటికి 234 మిలియన్ టన్నులకి పెరిగింది. 2010-11 లో 241MT కి చేరింది.

| వ్యవసాయోత్పత్తులు(మి॥టన్నుల్లో) | 1950-51 | 2008-09 | 2010-11 |
|---|---|---|---|
| ఆహార ధాన్యాలు | 51 | 234 | 241.6 |
| వరి | 21 | 99 | 95 |
| గోధుమ | 7 | 81 | 80.8 |
| బంగాళాదుంప | 2 | 29 | |

- 58 సం॥ల కాలంలో బంగాళాదుంపల ఉత్పత్తిలో అత్యధిక పెరుగుదల ఉంది.
- బంగాళాదుంపల తర్వాత గోధుమ ఉత్పత్తిలో అధిక పెరుగుదల కన్పిస్తుంది.

**3. పరిశ్రమల వృద్ధి:-**

- భారీ పరిశ్రమల్లో వైవిధ్యీకరణ సాధించగలిగాం.
- జనతా ప్రభుత్వం 6వ ప్రణాళికను ప్రవేశపెడుతూ భారత పారిశ్రామిక సామర్థ్యం విస్తరించుటయేగాక వైవిధ్యీకరణ చెందినదని పేర్కొనెను. దీనికికారణం - మహలనోబిస్ భారీ పరిశ్రమల వ్యూహమే.



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



| పారిశ్రామికోత్పత్తులు | 1950-51 | 2008-09 |
|---|---|---|
| బొగ్గు (MT) | 32 | 525 |
| ఇనుము (MT) | 3 | 215 |
| విద్యుత్ KWH (B) | 5 | 724 |
| పెట్రోలియం (MT) | 0.3 | 33 |

- వినియోగ వస్తువుల ఉత్పత్తి కూడా ప్రణాళికల కాలంలో పెరిగింది.

**4. ఆర్థిక అవస్థాపనా సౌకర్యాలు వృద్ధి చెందాయి:-**

- రోడ్లు, రవాణా, నీటిపారుదల, జలవిద్యుత్ ప్రాజెక్టులు, బ్యాంకింగ్ సంస్థలు వృద్ధిచెందాయి.

**5. ఎగుమతులు, దిగుమతుల వైవిధ్యం:-**

- భారత ఎగుమతుల్లో మార్పు వచ్చింది. ప్రారంభంలో ముడిసరుకులు ఎగుమతి జరిగేది. నేడు మూలధన, ఇంజనీరింగ్ వస్తువులను ఎగుమతి చేస్తున్నాం.
- మన దిగుమతుల్లో కూడా మార్పు వచ్చింది. వినియోగ వస్తువుల దిగుమతి తగ్గింది. వాటిని మనమే తయారు చేసుకుంటున్నాం. అనగా దిగుమతుల ప్రతిస్థాపన జరిగింది.
- మూలధన వస్తువుల దిగుమతులపై ఆధారపడటం తగ్గింది.

**6. Development of Science & Technology :-**

- ఆధునిక పరిశ్రమలను నిర్వహించగలిగే సాంకేతిక, నిర్వహణా నైపుణ్యంను సాధించగలిగాం.
- Middle East ఆఫ్రికాదేశాలకు మనమే సాంకేతిక నిపుణులను పంపేస్థాయికి ఎదగగలిగాం.

అంతరిక్షంలోకి అడుగుపెట్టిన 6వ దేశంగా భారత్ గుర్తింపు పొందింది.

**7. Development of Huge Educational System:-**

- 2004-05 నాటికి 1-12 తరగతుల మధ్య School Enrollment 21.9 కోట్ల మంది కలరు.
- ప్రపంచంలోనే ఇంత భారీనమోదు కలిగిన దేశాల్లో చైనా తర్వాత భారత్ 2వ స్థానంలో ఉంది.

**8. పొదుపు పెట్టుబడుల పెరుగుదల:-**

- 1950-51 లో భారత పొదుపు జి.డి.పి లో 9% లోపు ఉండేది. 2009-10 నాటికి ఇది 33.7%కి పెరిగింది. ఇదే కాలంలో పెట్టుబడి కూడా 9% నుండి 36.5% కి పెరిగింది.
- ప్రణాళికలు పూర్తయిన 40సం။ల తర్వాత లక్డావాలా భారత ప్రణాళికల విజయంపై వ్యాఖ్యానిస్తూ;
  - పొదుపు, పెట్టుబడులు పెరిగాయనీ;
  - ఆహారధాన్యాల్లో స్వావలంబన సాధించగలిగామనీ;
  - భారత పారిశ్రామిక నిర్మాణంలో మార్పొచ్చిందనీ;
  - నైపుణ్యంగల మానవశక్తిని వృద్ధిచేసుకోగలిగామనీ;
  - బ్యాంకింగ్ వ్యవస్థ విస్తరించిందనీ;
  - ప్రభుత్వ, సహకార సంస్థలు విస్తరించాయనీ;
  - ప్రజల జీవన నాణ్యతలో (Birth Rate, death Rate, IMR) మార్పు వచ్చిందనీ పేర్కొనెను.



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



**వైఫల్యములు:-**

- సుఖ్‌మాయ్ చక్రవర్తి "Development Planning the Indian Experience"గ్రంథంలో వైఫల్యాలను చర్చించెను. అవి:
  1. ప్రభుత్వరంగ సంస్థలు సమర్థవంతంగా పనిచేయకపోవడం
  2. వృత్తులవారీ విభజనలో మార్పురాకుండుట
  3. వ్యవసాయరంగంలో మార్పు అసంపూర్ణంగా ఉండుట

     Ex: భూసంస్కరణలు సమర్థవంతంగా అమలుచేయలేకపోవడం.
- ఇవిగాక కొన్ని సాధారణ వైఫల్యాలు కన్పిస్తున్నాయి.

**1. పేదరిక నిర్మూలనలో వైఫల్యం:-**

- 1973-74 లో 55% ఉన్న పేదరికం 2004-05 నాటికి 27.5% కి తగ్గింది. ఈ కాలంలో పేదల సంఖ్య 32 కోట్ల నుండి 30 కోట్లకు మాత్రమే తగ్గింది.
- సురేష్ టెండూల్కర్ నివేదికలో 37% పేదరికం అంటే 40 కోట్ల మంది పేదలు కలరు.
- P.R. బ్రహ్మానంద వేతన-వస్తు నమూనా ద్వారా పేదరికంపై ప్రత్యక్షంగా దాడిచేయడానికి బదులు పేదరిక నిర్మూలనా పద్ధతులు అవలంబించెను అనెను.

**2. నిరుద్యోగిత:-**

- మొదట్నుంచీ మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతులకు ప్రాధాన్యమిచ్చెను. ఫలితంగా నిరుద్యోగిత తగ్గలేదు.
- 1వ ప్రణాళికలో 5 మిలియన్లు ఉన్న నిరుద్యోగులు 10వ ప్రణాళిక ప్రారంభంనాటికి 35 మిలియన్లకు చేరెను.

**3.** ఆదాయ అసమానతలు తగ్గలేదు.

**4.** నల్లధనంను తగ్గించలేకపోయెను (జి.డి.పి. లో 40% కలదు)

**5.** ఆర్థికశక్తి కేంద్రీకరణను నిరోధించలేకపోయెను.

**6.** భూసంస్కరణల అమలులో వైఫల్యం.

www.CareerJobIndia.com



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



# ఆర్థిక సంస్కరణలు
# (ECONOMIC REFORMS)

1991 నాటికి భారత ఆర్థిక వ్యవస్థ.. ప్రభుత్వ ఆధిపత్యంగల ఆర్థికవ్యవస్థగా రూపొందినది. 1991 నాటి ఆర్థిక సమస్య అకస్మాత్తుగా సంభవించినది కాదు. ఇది గతంలోని ప్రభుత్వ విధానాల ఫలితమే.

**సంస్కరణలకు పూర్వం ఆర్థికవ్యవస్థ లక్షణాలు:-**

**1. మిశ్రమ ఆర్థిక వ్యవస్థ:-**

* 1948-పారిశ్రామిక తీర్మానం మిశ్రమ ఆర్థికవ్యవస్థకు పునాదివేసింది.
* 1956-పారిశ్రామిక తీర్మానం మిశ్రమ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేసింది.
* 1955, 1969, 1980, 1956, 1972 లలో వివిధ బ్యాంకులు, బీమా సంస్థలను జాతీయం చేయుటద్వారా ప్రభుత్వరంగం విస్తరించింది.

**2. ప్రభుత్వరంగ విస్తరణ:-**

* 1951-52 లో 5 ప్రభుత్వరంగ సంస్థలు ఉండేవి (29 కోట్ల పెట్టుబడితో),
* 1991-92 నాటికి ఇవి 237 సంస్థలకు పెరిగెను (118 వేల కోట్లకు పెరిగెను).

**3. ప్రైవేట్‌రంగంపై అధిక నియంత్రణ:-**

* L,P,Q (లైసెన్సులు, పర్మిట్‌లు, కోటాలు) వంటి విధానాల ద్వారా ప్రైవేట్‌రంగాన్ని నియంత్రించెను.
* 1951 లో Industrial Development and Regulation Act ద్వారా పారిశ్రామిక లైసెన్సింగ్ విధానంను ప్రవేశపెట్టెను.
* 1969 లో MRTP ని ప్రవేశపెట్టి పరిశ్రమలను విస్తరించాలన్నా, స్థలాన్ని మార్పిడి చేయాలన్నా ముందు అనుమతి పొందాలి...అనే నిబంధన ద్వారా నియంత్రించెను.

**4. విదేశీ మూలధనం, పెట్టుబడి:-**

* 1991 కి పూర్వం విదేశీ పెట్టుబడిపై అధిక ఆంక్షలుండేవి.
* విదేశస్థులు సగం కంటే తక్కువ శాతం మాత్రమే పెట్టుబడులు పెట్టాలి. యాజమాన్యం భారతీయుల చేతులలో ఉండేది.

**5. విదేశీ వ్యాపార విధానం:-**

* 1991 కి పూర్వం దిగుమతుల ప్రతిస్థాపనకు ప్రాధాన్యమిచ్చెను.
* చిన్న పరిశ్రమలకు కూడా రక్షణ కల్పించెను. ఫలితంగా మన వస్తువులు అంతర్జాతీయ పోటీకి నిలబడలేకపోయాయి.
* 1956 లో State Trading Corporation స్థాపించుట ద్వారా విదేశీ వ్యాపారం క్రమబద్ధీకరించబడింది.
* 1963 లో Minerals and Metals Trading Corporation ను స్థాపించుట ద్వారా లోహ వ్యాపారంను ప్రభుత్వ స్వాధీనం చేసుకున్నది.
* విదేశీ మారక నియంత్రణకై 1973 లో Foreign Exchange Regulating Act (FERA) తీసుకొచ్చారు.



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



**నూతన ఆర్థిక సంస్కరణల ఆవశ్యకత:-**

**1. తక్కువ, అసంతృప్తి వృద్ధిరేటు** సంస్కరణలకు పూర్వం భారత్‌లో వృద్ధిరేటు అల్పంగా ఉంది మరియు అసంతృప్తికరంగా ఉంది. దీనికి కారణం PSU ల అసమర్థత, ప్రైవేట్‌రంగంపై విపరీత నియంత్రణ.

**2. ఇతర దేశాల అనుభవం**

* చైనా ప్రైవేట్ పెట్టుబడులకు ద్వారాలు తెరిచి వృద్ధి పథంలో పయనిస్తుంది.

* ఉత్తర కొరియా, తూర్పు ఐరోపా దేశాలు ప్రభుత్వ నియంత్రణావ్యవస్థను కలిగి అల్ప వృద్ధిరేటుతో ఉండగా, దక్షిణ కొరియా, పశ్చిమ ఐరోపా దేశాలు మార్కెట్ ఆర్థికవ్యవస్థకు ప్రాధాన్యమిచ్చి అధిక వృద్ధిని కలిగి ఉన్నాయి.

* మలేషియా, థాయిలాండ్, సింగపూర్‌లు మార్కెట్ ఆర్థికవ్యవస్థవైపు పయనించి అధిక వృద్ధితో ముందుకు పోతున్నవి. దీనితో భారత ఆర్థికవ్యవస్థ ఆలోచించాల్సిన సమయమొచ్చింది.

**3. ప్రభుత్వ సంస్థల అసమర్థత :-** ప్రభుత్వరంగ సంస్థల (PSUs) లో అసమర్థ యాజమాన్యం, వారి ఉత్పాదకతతో సంబంధం లేకుండా జీతాలివ్వడం, ఉద్యోగులలో పని సంస్కృతి కొరవడటం వలన ప్రభుత్వ సంస్థలు ఎక్కువగా నష్టాల్లో నడిచేవి.

**4. ద్రవ్యోల్బణం:-** 1990-91 లో ద్రవ్యోల్బణం రెండంకెల సంఖ్య (సుమారు 16%) కు చేరుకుంది.

**5. కోశలోటు:-** అంతర్గత ఋణాలు పెరుగుట, ప్రణాళికేతర వ్యయం, వడ్డీ చెల్లింపులు పెరగడం మరోవైపు పన్నురాబడి...వ్యయం పెరిగినంత వేగంగా పెరగకపోవడం వల్ల కోశలోటు ఏర్పడింది. 1991 నాటికి కోశలోటు 6.6% కి చేరింది.

**6. BOP లో సంక్షోభం:-**

* కోశలోటును భర్తీ చేసుకునేందుకు విదేశాల నుండి అధికంగా ఋణాలు స్వీకరించడం, దిగుమతులు భారీగా పెరగడం, దానికనుగుణంగా ఎగుమతులు పెరగకపోవడం వలన BOP నందు సంక్షోభం ఏర్పడింది.
* విదేశీ మారకపు నిల్వలు 15 రోజుల దిగుమతులకు కూడా సరిపడగా లేవు.
* 1991 లో భారత విదేశీ మారక నిల్వలు 2.2 బిలియన్ డాలర్లు.
* 1991 నాటికి ఎగుమతి ఆర్జనలో 30% ఋణసేవలకైపోతుంది.
* 1991 ఆర్థిక సంక్షోభానికి ప్రధానకారణం BOP లో ఏర్పడిన సంక్షోభమే.
* 1990 లో గల్ఫ్ సంక్షోభం కూడా మన BOP పై ప్రతికూల ప్రభావం చూపింది.

**లక్ష్యాలు**

* కోశలోటును తగ్గించుట
* ప్రభుత్వరంగ పరిధిని తగ్గించి, ప్రైవేట్ రంగానికి అప్పగించుట
* పారిశ్రామిక లైసెన్సుల ఎత్తివేత
* విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించుట
* విదేశీ వ్యాపారంలో Tarriff లు, Quota ల ఎత్తివేత మొదలగునవి.

**1991 నాటికి భారత ఆర్థికవ్యవస్థలో కనబడే లక్షణాలు :-**

1. ప్రభుత్వరంగ ఆధిపత్యంలో ఎక్కువ పరిశ్రమలు ఉండటం



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



2. లైసెన్సింగ్ విధానం
3. MRTPఆంక్షలు
4. MNCsపై ఆంక్షలు
5. బ్యాంకులపై ప్రభుత్వ నియంత్రణ
6. Stock Exchange పై ప్రభుత్వ నియంత్రణ
7. దిగుమతులపై ఆంక్షలు
8. అధిక పన్నులు.

**1991 – ఆర్థిక సంస్కరణలలో భాగాలు:–** 1980 వ దశకం మధ్యలో రాజీవ్‌గాంధీ కాలంలో దిగుమతల సరళీకరణ జరిగినప్పటికీ పూర్తిస్థాయి సంస్కరణలు 1991 లో పి.వి.నరసింహారావు, మన్మోహన్‌సింగ్ ల ఆధ్వర్యంలో జరిగాయి. ఈ నూతన ఆర్థిక సంస్కరణలను 2 రకాలుగా పిలుస్తారు.

1. Macro Economic Stabilisation Measures (స్థూల ఆర్థిక స్థిరీకరణ చర్యలు) ఇవి స్వల్పకాలానికి చెందినది. వీటినే 'Demand Management చర్యలు అంటారు.

2. Structural Adjustment Policy (SAP) /నిర్మాణాత్మక సర్దుబాటు చర్యలు. ఇవి దీర్ఘకాలానికి చెందినది. మరియు సప్లయ్‌వైపు ఆర్థికవ్యవస్థకు చెందినది.

**1. స్థూల ఆర్థిక స్థిరీకరణ చర్యలు:–** ఆర్థిక వ్యవస్థలో వెంటనే సర్దుబాటు చేసేందుకు ఉపయోగించినవి. దీనిలో భాగంగా;

**ఎ) ద్రవ్యోల్బణాన్ని తగ్గించుట:–** ద్రవ్య సప్లయ్‌ను తగ్గించుట ద్వారా ద్రవ్యోల్బణాన్ని తగ్గించే ప్రయత్నం చేసెను.

**బి) కోశ సర్దుబాటు చర్యలు:–** పన్నురాబడిని పెంచేందుకు 1991 లో రాజాచెల్లయ్యకమిటీ నియమించారు.

* ప్రణాళికేతర వ్యయాన్ని తగ్గించేందుకు 2000లో గీతాకృష్ణన్ కమీషన్ నియమించారు.
* పన్నేతర రాబడిని పెంచేందుకు నీటి పారుదల, విద్యుత్, రోడ్లు మొదలగు వాటిపై యూజర్ చార్జీలు విధించెను.
* కోశలోటును తగ్గించేందుకు 2003లో FRBM చట్టాన్ని ప్రవేశపెట్టెను.

**సి) BOP లో సర్దుబాట్లు:–** BOP లో లోటును తగ్గించేందుకు రూపాయి మూల్యహీనీకరణ చేసెను.

* 1992-93 లో LERMS ను ప్రవేశపెట్టెను.

2. Structural Adjustment Policy :-

దీనిలో భాగంగా LPG ని ప్రవేశపెట్టెను.

**ఎ) సరళీకరణ (L- Liberalisation):–** నియంత్రిత ఆర్థికవ్యవస్థకు స్వేచ్ఛను ప్రసాదించుటయే 'సరళీకరణ'. అనగా ప్రభుత్వ జోక్యం తగ్గించి మార్కెట్ శక్తులకు స్వేచ్ఛనివ్వడమే.

* భారత్‌లో 1991 లో 18 పరిశ్రమలు మినహా మిగిలిన వాటికి లైసెన్సులు ఎత్తివేసెను. ప్రస్తుతం లైసెన్సులను 5 కు కుదించెను.
* విదేశీపెట్టుబడుల పరిమితిని పెంచెను.
* Mining, Ports, Harbers, అవస్థాపనా సదుపాయాల్లో 100% విదేశీ పెట్టుబడులను అనుమతించెను.



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



బి) ప్రైవేటీకరణ (P- Privatisation):– దీనిలో భాగంగా ప్రభుత్వానికి Reserve చేసిన పరిశ్రమల సంఖ్యను '8' కి తగ్గించెను. ప్రస్తుతం '3' కు తగ్గించారు. ప్రభుత్వరంగ సంస్థలలో పెట్టుబడులను ఉపసంహరించెను.

సి) ప్రపంచీకరణ (G- Globalisation) :– భారత ఆర్థికవ్యవస్థను ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో అనుసంధానం చేయుటయే 'ప్రపంచీకరణ'. దీనిలో భాగంగా;

* వస్తువులు, సేవలు, మూలధనం, సాంకేతిక పరిజ్ఞానం లను ప్రపంచదేశాల మధ్య తరలించేటపుడు ఎలాంటి ముందస్తు అనుమతులు తీసుకోనక్కర్లేదు.
* దిగుమతి లైసెన్సులను సరళీకరించెను.
* దిగుమతి సుంకాలను 97% నుండి తగ్గించుకుంటూ వచ్చి 10% కి తీసుకువచ్చెను.

డి) విదేశీ మారక నిర్వహణలో సంస్కరణలు:–

* 1992–93 Budget లో LERMS (Liberatised Exchange Rate Management System) ను ప్రవేశపెట్టెను. దీనిలో ఎగుమతిదారుడు తాను సంపాదించిన విదేశీమారక ద్రవ్యములో 40% RBI కి అధికారిక రేటువద్ద వినిమయం చేసి రూపాయిలోకి మార్చుకోగా మిగిలిన 60% బహిరంగ మార్కెట్‌లో demand supply ఆధారంగా నిర్ణయించబడ్డ వినిమయరేటుకు మార్పిడిచేసి రూపాయిలోకి మార్చుకొనును. అనగా రూపాయికి పాక్షిక మార్పిడి కల్పించెను. ఈ పద్ధతిని "ద్వంద్వ వినిమయ రేటు" అంటారు.
* 1993–94 బడ్జెట్ లో రూపాయికి Trade Account లో పూర్తి మార్పిడి అవకాశం కల్పించెను (Full convertability of Rupee on Trade Account).
* 1994 ఆగష్టు (1994–95) లో Current Account లో రూపాయికి పూర్తి మార్పిడి కల్పించెను. (Full Convertability of Rupee on Current Account)
* మూలధన ఖాతాలో రూపాయికి పూర్తి మార్పిడి కల్పించే విషయంలో RBI మాజీ DY. గవర్నర్ అయిన S.S. తారాపూర్‌ని 1997 లో నియమించెను.

– తారాపూర్ కమిటీ కోశలోటును 3.5% కు తగ్గించి, ద్రవ్యోల్బణంను 3%–5% మధ్య ఉంచి, CRR ను 3% కి తగ్గించి, NPA ను 5% కి తగ్గించి రూపాయికి మూలధన ఖాతాలో పూర్తి మార్పిడిని అందించాలని పేర్కొన్నది.

– 2006 లో తారాపూర్ కమిటీని రెండవసారి నియమించెను.

ఇది 3 దఫాలుగా రూపాయికి పూర్తి మార్పిడి కల్పించాలని పేర్కొన్నది.

మొదటి దఫా – 2006–07 లో

రెండవ దఫా – 2007–09 లో

మూడవ దఫా – 2011 నాటికి మూలధన ఖాతాలో పూర్తిమార్పిడిని కల్పించాలి.

> ఆర్థిక సంస్కరణలను మరోక విధంగా కూడా వర్గీకరించవచ్చు.

1. మొదటి తరం సంస్కరణలు
2. రెండవ తరం సంస్కరణలు



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



**1. మొదటి తరం సంస్కరణలు**

**ఎ) పారిశ్రామిక రంగ సంస్కరణలు:–**

* లైసెన్సుల ఎత్తివేత
* ప్రభుత్వానికి Reserve చేసిన వాటిని తగ్గించుట
* MRTP చట్టం సవరించుట.

అనగా de- licensing, de-reservation, de-Regulation లాంటి చర్యలు.

**బి) ప్రభుత్వరంగ సంస్కరణలు:–**

* ప్రభుత్వరంగ పాత్రను కుదించుట
* Golden Shake hand
* మినీరత్న, నవరత్న, మహారత్న విధానాలు
* National Renewal Fund (NRF) ఏర్పాటు

**సి) కోశపరమైన సంస్కరణలు :–**

* పన్నురేట్లు తగ్గించి పన్నురాబడిని పెంచుట
* సబ్సిడీలు తగ్గించుట
* ప్రభుత్వోద్యోగుల పరిమాణాన్ని తగ్గించుట
* User Charges విధించుట

**డి) బ్యాంకింగ్ రంగ సంస్కరణలు :–**

* బ్యాంకింగ్ రంగంలో నరసింహం కమిటీ సిఫార్సుల అమలు.
* SLR, CRR లను తగ్గించుట
* Computerisation of Banks
* CRAR/ CAR (Capital to Risk Assets Ratio) ను Banks అనుసరించుట
* NPA (Non Performing Assets- నిరర్థక ఆస్తులు) ను తగ్గించేందుకు Assets Reconstruction Company (ARC) ఏర్పాటుచేయుట (2002 లో)
* BSRB ని రద్దుచేయడం,

**ఇ) విదేశీరంగ సంస్కరణలు:–**

* 1991 లో రూపాయి విలువను తగ్గించడం.
* Quantitative Restrictions ఎత్తివేయుట.
* ఎగుమతులను ప్రోత్సహించేందుకు Exports Orient Units (EOU) ను స్థాపించుట
* దిగుమతి సుంకాలను తగ్గించుట

www.CareerJobIndia.com



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



* SEZ లను ఏర్పాటు చేయుట

* రూపాయికి పూర్తి మార్పిడి కల్పించుట.

**2. రెండవతరం సంస్కరణలు :-**

రెండవతరం సంస్కరణలలో '2' భాగాలు కలవు.

ఎ) మొదటి తరం సంస్కరణల కొనసాగింపు

బి) నూతనంగా ప్రవేశపెట్టిన సంస్కరణలు

**నూతనంగా ప్రవేశపెట్టిన సంస్కరణలు :-**

మొదటితరం సంస్కరణలు విస్మరించిన అంశాలపై 2వ తరం దృష్టి సారించింది.

**1. శ్రామిక సంస్కరణలు :-** దీనిలో కార్మికుల చట్టాల్లో సరళత్వంను తీసుకొచ్చారు. అనగా కార్మికుల నియామకంలోను, తొలగింపులోను యజమానికి స్వేచ్ఛ ఇచ్చెను.

**2. వ్యవసాయరంగ సంస్కరణలు :-** 2000 సంగులో నూతన వ్యవసాయ విధానం ప్రకటించి వ్యవసాయ వృద్ధిరేటును 4% సాధించాలని నిర్దేశించెను.

* వ్యవసాయరంగంలోకి ప్రైవేట్, Corporate పెట్టుబడులను ప్రోత్సహించెను.

* వ్యవసాయ వస్తువుల తరలింపులపై ఆంక్షలు ఎత్తివేసెను.

* వ్యవసాయ వస్తువులలో Future Trading కి అవకాశం కల్పించెను.

* Agriculture Export Zones (AEZ) ను ప్రోత్సహించెను.

**3. రాష్ట్రాలకు సంస్కరణల విస్తరింపు :-**

* FRBM Act ను రాష్ట్రాలకు విస్తరించడం

* VAT ను రాష్ట్రాలకు విస్తరించుట

**4. Legal System:-** నూతన ఆర్థిక సంస్కరణల్లో భాగంగా మన చట్టాలను తాజాపరచడం జరిగెను.

Ex: MRTP చట్టం స్థానంలో 'పోటీ చట్టం'.

SICA స్థానంలో 'కంపెనీ సవరణ బిల్లు చట్టం'.

పాత పన్నుల స్థానంలో క్రొత్తగా 'GST చట్టం'.

**5. సాంఘిక భద్రతా సంస్కరణలు**

**6. పర్యావరణ కొనసాగింపు సంస్కరణలు**

**7. విద్యాసంబంధ సంస్కరణలు**

**సమీక్ష:-** * నూతన ఆర్థిక సంస్కరణల వల్ల వృద్ధిరేటు పెరిగింది. పారిశ్రామిక రంగంలో వృద్ధి మెరుగైంది.

* PSUs గతం కంటే మెరుగ్గా పనిచేస్తున్నాయి (Public Sector Units).

* సేవారంగం...ముఖ్యంగా IT రంగం వృద్ధి చెందుతోంది.

* విదేశీ పెట్టుబడులు పెరుగుచున్నవి.

* విదేశీ వ్యాపారం పెరిగింది.

అయితే కొన్ని ప్రతికూల అంశాలు కలవు.



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



- నిరుద్యోగిత పెరుగుతుంది.
- ముఖ్యంగా వ్యవస్థీకృత రంగంలో ఉపాధి తగ్గి, అవ్యవస్థీకృత రంగంలో ఉపాధి పెరుగుతోంది.
- Regular Employees తగ్గుతూ casual Labour పెరుగుతున్నారు.
- వ్యవసాయరంగంలో పెట్టుబడులు క్షీణించడం వలన సంక్షోభం ఏర్పడుతుంది.
- ప్రాంతీయ అసమానతలు పెరుగుతున్నవి.
- దేశ ఆర్థిక సార్వభౌమత్వం తగ్గవచ్చు అనేది విమర్శకుల వాదన.

## పేదరిక నిర్మూలన – నిరుద్యోగ నిర్మూలన పథకాలు & ముఖ్య సంస్థలు స్థాపన

| | | |
|---|---|---|
| 1. | సామాజిక అభివృద్ధి పథకం (CDP) | – 1952 |
| 2. | జాతీయ విస్తరణ సేవా పథకం (NES) | – 1953 |
| 3. | చిన్న పరిశ్రమల అభివృద్ధి సంస్థ (SIDO) | – 1954 |
| 4. | ఖాదీ గ్రామీణ పరిశ్రమల కార్యక్రమం (KVIP) | – 1957 |
| 5. | సాంద్ర వ్యవసాయ జిల్లాల కార్యక్రమం (IADP) | – 1960–61 |
| 6. | సాంద్ర వ్యవసాయ ప్రాంతాల కార్యక్రమం (IAAP) | – 1965 |
| 7. | క్రెడిట్ ఆథరైజేషన్ స్కీమ్ (CAS) | – 1965 |
| 8. | అధిక దిగుబడి వంగడాల కార్యక్రమం (HYVP) | – 1966–67 |
| 9. | ఇండియన్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ (ITDC) | – 1966 |
| 10. | హరితవిప్లవం | – 1966–67 |
| 11. | బహుళ పంటల కార్యక్రమం | – 1966–67 |
| 12. | గ్రామీణ విద్యుదీకరణ కార్పోరేషన్ | – 1969 |
| 13. | మహారాష్ట్ర ఉపాదిహామీ పథకం | – 1972–73 |
| 14. | అనావృష్టి ప్రాంతాల అభివృద్ధి పథకం | – 1973–74 |
| 15. | ఎక్సిలరేటెడ్ రూరల్ వాటర్ సప్లై ప్రోగ్రాం (ARWSP) | – 1972–73 |
| 16. | కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ ప్రోగ్రాం | – 1974–75 |
| 17. | 20 సూత్రాల కార్యక్రమం | – 1975 |
| 18. | నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ | – 1977 |
| 19. | ఎడారి అభివృద్ధి పథకం | – 1977–78 |
| 20. | పనికి ఆహార పథకం | – 1977–78 |
| 21. | అంత్యోదయ పథకం (రాజస్థాన్‌లో ప్రారంభం) | – 1977–78 |
| 22. | ట్రైనింగ్ రూరల్ యూత్ ఫర్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ | – 1979 |
| 23. | సమీకృత గ్రామీణ అభివృద్ధి పథకం (1978–79లో మొదట ప్రారంభం) | – 1980 |
| 24. | జాతీయ గ్రామీణ ఉపాధి పథకం (NREP) | – 1980 |
| 25. | డ్వాక్రా (DWCRA) | – 1982 |
| 26. | గ్రామీణ ప్రాంతాల్లో భూమి లేనివారికి ఉపాది హామీ పథకం (RLEGP) | – 1983 |
| 27. | రైతు వ్యవసాయ సేవా కేంద్రాలు (FASC's) | – 1983–84 |
| 28. | భారత పారిశ్రామిక పునర్నిర్మాణ బ్యాంకు (IRBI) | – 1985 |
| 29. | సమగ్ర పంటల బీమా పథకం | – 1985 |



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



| | | |
|---|---|---|
| 30. | CAPART – కౌన్సిల్ ఫర్ ఎడ్వాన్స్‌మెంట్ ఆఫ్ పీపుల్స్ ఎక్షన్ అండ్ రూరల్ టెక్నాలజి | – 1986 |
| 31. | పట్టణ పేదలకు స్వయం ఉపాది పథకం (SEPUP) | – 1986 |
| 32. | SEBI | – 1988 |
| 33. | జవహర్ రోజ్‌గార్ యోజన (JRY) | – 1989 |
| 34. | నెహ్రూ రోజ్‌గార్ యోజన (NRY) | – 1989 |
| 35. | స్కీమ్ ఆఫ్ అర్బన్ మైక్రో ఎంటర్ ప్రైజస్ | – 1990 |
| 36. | నేషనల్ రిన్యువల్ ఫండ్ | – 1992 |
| 37. | SITRA– (గ్రామీణ కళాకారులకు మెరుగైన పరికరాల సప్లై) | – 1992 |
| 38. | ఎంప్లాయిమెంట్ ఎస్యూరెన్స్ స్కీమ్ (EAS) | – 1993 |
| 39. | MPLADS (పార్లమెంటు సభ్యుల స్థానిక ప్రాంతాల అభివృద్ధి పథకం) | – 1993 |
| 40. | ప్రధానమంత్రి రోజ్‌గార్ యోజన | – 1993 |
| 41. | DRDA జిల్లా గ్రామీణ అభివృద్ధి ఏజెన్సీ | – 1993 |
| 42. | మహిళా సమృద్ధి యోజన | – 1993 |
| 43. | PMIUPEP | – 1995 |
| 44. | జాతీయ సాంఘిక సహాయ పథకం (NSAP) | – 1995 |
| 45. | గంగా కళ్యాణ్ యోజన (GKY) | – 1997-98 |
| 46. | భారత పారిశ్రామిక పెట్టుబడి బ్యాంకు (IIBI) | – 1997 |
| 47. | స్వర్ణజయంతి సహరి రోజ్‌గార్ యోజన (SJSRY) | – 1997 డిసెంబర్ |
| 48. | రాజరాజేశ్వరి మహిళా కళ్యాణ్ యోజన | – 1998 |
| 49. | స్వర్ణజయంతి గ్రామ స్వరాజ్‌గారీ యోజన | – 1999 ఏప్రిల్ |
| 50. | జవహర్ గ్రామ సమృద్ధి యోజన | – 1999 |
| 51. | జనశ్రీ భీమా యోజన | – 2000 |
| 52. | ప్రధానమంత్రి గ్రామోదయ యోజన | – 2000 |
| 53. | ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన (PMGSY) | – 2000 |
| 54. | సంపూర్ణ గ్రామీణ రోజ్‌గార్ యోజన (SGRY) | – 2001 సెప్టెంబర్ 25 |
| 55. | వాల్మీకి అంబేద్కర్ ఆవాస్ యోజన | – 2001 |
| 56. | PURA (గ్రామీణప్రాంతాల్లో పట్టణ సౌకర్యాల కల్పన) | – 2003 |
| 57. | జాతీయ పనికి ఆహార పథకం | – 2004 నవంబర్ |
| 58. | నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ (NRHM) | – 2005 |
| 59. | జవహర్‌లాల్‌నెహ్రూ నేషనల్ అర్బన్ రెన్యువల్ మిషన్ (JNNURM) | – 2005-06 |
| 60. | భారత నిర్మాణ్ | – 2005 డిసెంబర్ |
| 61. | జాతీయ గ్రామీణ ఉపాది హామీపథకం (చట్టం 2005) | – 2006 ఫిబ్రవరి 2 |
| 62. | రాష్ట్రీయ స్వాస్థ్య భీమా యోజన | – 2007 అక్టోబర్ 1 |
| 63. | ఆమ్ ఆద్మీ బీమా యోజన | – 2007 అక్టోబర్ 2 |
| 64. | ఉజ్వల పథకం | – 2007 డిసెంబర్ |
| 65. | రాష్ట్రీయ మాధ్యమిక శిక్ష అభియాన్ | – 2009 |

**పట్టణ పథకాలు :**

SEPUP, NRY, UBSP, PMIUPEP, SJSRY, VAMBAY, JNNURM మొదలైనవి పట్టణ ప్రాంత పథకాలు.



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in

# ECONOMY

## KEY POINTS

| | | |
|---|---|---|
| 1. | Planned Economy for India | - మోక్షగుండం విశ్వేశ్వరయ్య |
| 2. | Bombay plan | - బొంబాయి పారిశ్రామికవేత్తలు |
| 3. | గాంధీ ప్రణాళిక | - శ్రీమన్నారాయణ అగర్వాల్ |
| 4. | ప్రజా ప్రణాళిక | - యమ్.యన్.రాయ్ |
| 5. | సర్వోదయ ప్రణాళిక | - జయప్రకాష్ నారాయణ |
| 6. | ప్రణాళిక సంఘం స్వభావం | - సలహాసంస్థ, రాజ్యాంగేతర సంస్థ |
| 7. | ప్రణాళికా సంఘం అధ్యక్షుడు | - ప్రధానమంత్రి |
| 8. | ప్రణాళికా సంఘం ఏర్పాటు | - 1950 |
| 9. | జాతీయాభివృద్ధి మండలి ఏర్పాటు | - 1952 |
| 10. | ప్రణాళికలను తుదిగా ఆమోదించేది | - జాతీయాభివృద్ధి మండలి |
| 11. | రాష్ట్ర ప్రణాళికలకు కేంద్ర సహాయం | - 'గాడ్గిల్ ఫార్ములా' |
| 12. | గాడ్గిల్ ఫార్ములా సవరణ | - 'ముఖర్జీ ఫార్ములా' |
| 13. | 8వ ప్రణాళిక నుండి మనదేశంలో అమలులో ఉన్న ప్రణాళిక | - సూచనాత్మక ప్రణాళిక |
| 14. | నిరంతర ప్రణాళిక | - గున్నార్ మిర్థాల్ |
| 15. | భారతదేశంలో నిరంతర ప్రణాళిక | - లక్డావాలా |
| 16. | భారతదేశంలో ప్రణాళికా విరామం | - 1966-99, 1990-92 |
| 17. | Planning and the Poor | - బి.యస్.మిన్హాస్ |
| 18. | వృద్ధి జరిగితే దిగువ వర్గాల వారికి విస్తరించి పేదరికం దానంతట అదే తగ్గును | - ట్రికిల్ డౌన్ థియరీ |
| 19. | హిందూ వృద్ధిరేటు | - ప్రొఫెసర్ రాజ్‌కృష్ణ |
| 20. | వృద్ధిరేట్ల విషయంలో లక్ష్యాన్ని మించి సాధించిన ప్రణాళికలు | - 1,5,6,7,8 ప్రణాళికలు |
| 21. | లక్ష్యం కంటే తక్కువ వృద్ధి సాధించిన ప్రణాళికలు | - 2,3,4,9,10 ప్రణాళికలు |
| 22. | రెండవ ప్రణాళిక వ్యూహం | - మహలనోబిస్ వ్యూహం |
| 23. | మొదటి పంచవర్ష ప్రణాళిక నమూనా | - హారాడ్-డోమర్ |
| 24. | LPG నమూనా | - డా॥ మన్మోహన్‌సింగ్ |
| 25. | PURA నమూనా | - ఎ.పి.జె.అబ్దుల్ కలామ్ |
| 26. | వేతన వస్తు నమూనా | - వకీల్ మరియు బ్రహ్మానందం |
| 27. | 4వ ప్రణాళిక వృద్ధి నమూనా | - అశోకరుద్ర మరియు మానె |
| 28. | 4వ ప్రణాళిక ముసాయిదా రూపకర్త | - డి.ఆర్.గాడ్గిల్ |
| 29. | మొదటి పంచవర్ష ప్రణాళిక అధిక ప్రాధాన్యత ఇచ్చినరంగం | - వ్యవసాయరంగం |
| 30. | Community Development Programme | - 1వ ప్రణాళిక |
| 31. | 2వ ప్రణాళిక ప్రాధాన్యత ఇచ్చిన రంగం | - పారిశ్రామిక రంగం |
| 32. | 3వ ప్రణాళిక లక్ష్యం | - స్వావలంబన, స్వయంపోషకత్వం |

www.CareerJobIndia.com



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



| | | |
|---|---|---|
| 33. | 4వ ప్రణాళిక లక్ష్యం | – స్థిరత్వంతో కూడిన వృద్ధి, ఆర్థిక స్వావలంభన |
| 35. | 5వ పంచవర్ష ప్రణాళిక లక్ష్యం | – పేదరిక నిర్మూలన, ఆర్థిక స్వావలంభన |
| 36. | 6వ పంచవర్ష ప్రణాళిక లక్ష్యం | – ఉపాది కల్పన, పేదరిక నిర్మూలన, సాంకేతిక స్వావలంభన |
| 37. | 7వ ప్రణాళిక ప్రాధాన్యత ఇచ్చింది | – ఆహారం, పని, ఉత్పాదకత |
| 38. | 8వ ప్రణాళిక ప్రాధాన్యత ఇచ్చింది | – మానవ వనరుల అభివృద్ధి |
| 39. | 9వ ప్రణాళిక దీనిపై దృష్టిని కేంద్రీకరించింది | – సమానత్వంతో కూడిన వృద్ధి, సాంఘీక న్యాయం |
| 40. | 11వ ప్రణాళిక | – సత్వర, సమ్మిళిత వృద్ధి |
| 41. | పరిశ్రమలు-రవాణా ప్రణాళిక, బోల్డ్ ప్రణాళిక | – 2వ ప్రణాళిక |
| 42. | రూర్కెలా, దుర్గాపూర్, బిలాయ్ ప్రారంభం | – 2వ ప్రణాళిక |
| 43. | 3వ ప్రణాళిక ముసాయిదాను రూపొందించినది | – అశోక్ మెహతా |
| 44. | 1966లో రూపాయి మూల్యహీనీకరణ (36.5) | – ప్రణాళికా విరామ కాలములో |
| 45. | రష్యా సహకారంతో బొకారో ఉక్కు కర్మాగారం | – 4వ ప్రణాళిక |
| 46. | కనీస అవసరాల పథకం, 20 సూత్రాల కార్యక్రమం | – 5వ ప్రణాళిక |
| 47. | IRDP, NREP, DWCRA, RLEGP | – 6వ ప్రణాళిక |
| 48. | Poverty in India | – రాత్, మరియు దండేకర్ |
| 49. | JRY, NRY, SEBI, CCI, జాతీయ అక్షరాస్యతా మిషన్ | – 7వ ప్రణాళిక |
| 50. | PMRY, NSAP, RIDF, AIDP, EAS | – 8వ ప్రణాళిక |
| 51. | కిసాన్ క్రెడిట్ కార్డ్ | – 1998 |
| 52. | PMGY, PMGSY, AAY, SGSY, SGRY | – 9వ ప్రణాళిక |
| 53. | 10వ ప్రణాళిక వృద్ధిరేటు లక్ష్యం | – 8 శాతం |
| 54. | 10వ ప్రణాళిక సాధించిన వృద్ధిరేటు | – 7.6 (7.8గా సవరించెను) |
| 55. | రాష్ట్రీయ సమ వికాసయోజన | – 10వ ప్రణాళిక |
| 56. | 10వ ప్రణాళికలో ఏరంగంలో అత్యధిక వ్యయం చేసిరి | – సాంఘీక సేవలు |
| 57. | NREGS, భారతనిర్మాణ్ JANNURM | – 10వ ప్రణాళిక |
| 58. | 11వ ప్రణాళిక వృద్ధిరేటు లక్ష్యం | – 9% (చివరి సం॥లో 10%) |
| 59. | ఆమ్ ఆద్మి భీమా యోజన, రాష్ట్రీయ స్వాస్థ్య భీమా యోజన | – 11వ ప్రణాళిక |
| 60. | 11వ ప్రణాళిక ప్రభుత్వరంగ పెట్టుబడి వ్యయం | – 36,44,718 కోట్లు |
| 61. | పన్ను రంగంలో సంస్కరణలు | – రాజా చెల్లయ్య |
| 62. | కరెంట్ అకౌంట్‌లో రూపాయి పూర్తి మార్పిడి | – 1994 ఆగష్టు (1994-95) |
| 63. | మూలధన ఖాతాలో రూపాయి మార్పిడి | – తారాపోర్ కమిటీ (1997 & 2006) |
| 64. | బ్యాంకింగ్ రంగ సంస్కరణలు, విత్తరంగ సంస్కరణలు | – నర్సింహం కమిటీ |

www.CareerJobIndia.com



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



| | | |
|---|---|---|
| 65. | ద్రవ్య విధానం పనితీరు (1982) | – షుకుమార్ చక్రవర్తి |
| 66. | ఖాతాదారునికి మెరుగైన సేవలు | – గొయిపోరియో |
| 67. | బ్యాంకుల పర్యవేక్షణ | – పద్మనాభన్ |
| 68. | బలహీన బ్యాంకుల పునర్వ్యవస్థీకరణ | – వర్మ కమిటీ |
| 69. | బ్యాంకులు, అభివృద్ధి విత్త సంస్థల సమన్వయం | – ఖాన్ వర్కింగ్ గ్రూప్ |
| 70. | భీమా పరిశ్రమలో సంస్కరణలు | – మల్హోత్రా |
| 71. | బ్యాంకింగ్, పారిశ్రామిక, వర్తక, విత్తరంగ సంస్కరణలు | – మొదటి దశ ఆర్థిక సంస్కరణలు |
| 72. | శ్రామిక, వ్యవసాయ సంస్కరణలు | – రెండవ దశ నూతన ఆర్థిక సంస్కరణలు |
| 73. | ప్రభుత్వ ప్రణాళికేతర వ్యయం తగ్గింపు | – గీతాకృష్ణన్ కమీషన్ |
| 74. | లకడావాలా ఫార్ములా | – పేదరికం కొలమానంపై |
| 75. | మౌళిక సదుపాయాలపై సిఫార్సులు | – రాకేశ్ మోహన్ |
| 76. | పెట్టుబడుల ఉపసంహరణ | – రంగరాజన్ కమిటీ |
| 77. | కంపెనీ చట్టం సంస్కరణలు | – ఇరాని కమిటీ |
| 78. | ఒక సంవత్సరం ముందుగా రద్దయిన ప్రణాళిక | – 5వ ప్రణాళిక |
| 79. | 11వ ప్రణాళిక అత్యధిక కేటాయింపులు చేయబడ్డ రంగం | – సాంఘీక సేవలు |
| 80. | వెనుకబడ్డ ప్రాంతాలను గుర్తించుటకు | – పాండే కమీషన్ |
| 81. | 1975 పి.సి.నాయక్ కమిటీ సూచనపై ఏర్పడిన సంస్థ | – వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి అథారిటీ |

www.CareerJobIndia.com



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



## ONE WORD QUESTIONS

### ప్రణాళికలు - చరిత్ర

1. "కొన్ని ప్రభుత్వ సంస్థలు ఉద్దేశ పూర్వకంగాను, సుధీర్ఘ ఆలోచన తరువాత ఆర్థిక ప్రాధాన్యతలను ఎంపిక చేసుకొనుటయే ప్రణాళికా రచన" అని నిర్వచించినది ఎవరు ?

జ. శ్రీమతి బార్బారా ఊటన్

2. భారత ప్రజల జీవన ప్రమాణాన్ని పెంచాలంటే దేశంలో ఉన్న వనరులను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పరచాలని సూచించినది ఎవరు ?

జ. సర్ ఆర్థర్ సాల్టర్ (1931 లో)

3. ప్రణాళికాబద్ధమైన కృషి ద్వారా తక్కువ కాలంలో అభివృద్ధి సాధించిన దేశం ?

జ. రష్యా

4. భారతదేశంలో ప్రణాళికలను ఏర్పాటుచేసేందుకు ప్రభావితం చేసిన అంశాలు.

జ. (1) తక్కువకాలంలో రష్యా సాధించిన అభివృద్ధి, (2) 1929లో ప్రపంచంలో ఏర్పడిన ఆర్థికమాంద్యం, (3) అమెరికాలో రూజ్‌వెల్ట్ ప్రవేశపెట్టిన న్యూడీల్ సంస్కరణలు.

5. 1934లో Planned Economy for India (ప్రణాళికాబద్ధమైన ఆర్థిక వ్యవస్థ – భారతదేశం) అనే గ్రంథాన్ని రచించినది.

జ. మోక్షగుండం విశ్వేశ్వరయ్య.

6. మన దేశానికి ప్రణాళికా సంఘం అవసరమని ప్రస్తావించిన మొట్టమొదటి జాతీయ నాయకుడు.

జ. సుభాష్ చంద్రబోస్

7. భారత జాతీయ కాంగ్రెస్ 1938లో ఎవరి అధ్యక్షతన జాతీయ ప్రణాళికా కమిటి (NPC) ని నియమించింది.

జ. జవహర్‌లాల్ నెహ్రూ (రెండవ ప్రపంచ యుద్ధం వలన ఈ కమిటీ నివేధికను తయారుచేయడంలో జాప్యం చేసింది).

8. 1943లో టాటా, బిర్లా లాంటి పారిశ్రామికవేత్తలు తయారుచేసిన భారతదేశ ఆర్థికాభివృద్ధికై ప్రణాళిక (A plan for Economic Development of India) ను ఏ పేరుతో పిలుస్తారు ?

జ. బొంబాయి ప్రణాళిక (Bombay plan).

9. బొంబాయి ప్రణాళిక అధిక ప్రాధాన్యతను ఏ రంగానికి ఇచ్చింది ?

జ. పారిశ్రామికాభివృద్ధి (ఇది వ్యవసాయరంగాన్ని విస్మరించింది).

10. బొంబాయి ప్రణాళిక 10వేల కోట్ల వ్యయంతో ఎన్ని సంవత్సరాలకు తలసరి ఆదాయాన్ని రెట్టింపు చేయాలని రూపొందించబడినది.

జ. 15 సంవత్సరాలు

11. ప్రజా ప్రణాళికను రూపొందించినది.

జ. యమ్.యన్.రాయ్ (ఇండియన్ లేబర్ ఫెడరేషన్‌కు చెందినవారు)



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



12. ప్రజా ప్రణాళికలో అధిక ప్రాధాన్యత ఏ రంగాలకు ఇవ్వబడింది.
జ. వ్యవసాయం, వినియోగ వస్తు పరిశ్రమలు.
13. బాంబే ప్రణాళికకు, ప్రజా ప్రణాళికకు గల తేడా ఏమిటి ?
జ. బాంబే ప్రణాళిక పెట్టుబడిదారీ లక్షణాలతో ఉండగా, ప్రజా ప్రణాళిక సామ్యవాద లక్షణాలతో ఉంది.
14. గాంధీ సిద్ధాంతాలను దృష్టిలో పెట్టుకుని 3500 కోట్ల వ్యయంతో గాంధీ ప్రణాళికను రూపొందించినది.
జ. శ్రీమన్నారాయణ అగర్వాల్
15. వికేంద్రీకృత ఆర్థిక వ్యవస్థ, గ్రామ స్వయం సమృద్ధత లక్ష్యాలుగా రూపొందించబడ్డ ప్రణాళిక.
జ. గాంధీ ప్రణాళిక (దీనిలో పరిశ్రమలు కన్నా వ్యవసాయానికి, పెద్ద పరిశ్రమల కన్నా కుటీర పరిశ్రమలకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది.)
16. 1944లో ప్రణాళికా అభివృద్ధి శాఖ (Department of planning and dvelopment) ను ఎవరి ఆధ్వర్యంలో ప్రభుత్వం నెలకొల్పింది.
జ. సర్ అర్దేషర్ దలాల్ (ఇతను బొంబాయి ప్రణాళిక నిర్మాతలలో ఒకరు)
17. 1946లో ఏర్పడిన మధ్యంతర ప్రభుత్వం నియమించిన High level Advisory Planning Board అధ్యక్షుడు ఎవరు ?
జ. కె.సి.నియోగి (ఇది ఒక స్థిర ప్రణాళికా సంఘాన్ని ఏర్పాటు చేయాలని సిఫార్సు చేసెను.)
18. 1950లో సర్వోదయ ప్రణాళికను రూపొందించినది.
జ. శ్రీ జయప్రకాష్ నారాయణ
19. భారత రాజ్యాంగంలోని ఏ అంశం ప్రాతిపదికగా ప్రణాళికా సంఘం ఏర్పడింది.
జ. ఆదేశిక సూత్రాలు (ఆర్టికల్ 39)
20. ప్రణాళికా సంఘం ఏర్పడిన సంవత్సరం.
జ. 1950 మార్చి 15 (కేంద్ర మంత్రిమండలి తీర్మానం ద్వారా ఏర్పడినది)
21. ప్రణాళికా సంఘం స్వభావం.
జ. రాజ్యాంగేతర సంస్థ, మరియు శాసనేతర సంస్థ. (extra constitutional and non-statutory body)
**Note :** ఇది కేవలం సలహా సంస్థ మాత్రమే (Advisory Body)
22. ప్రణాళికా సంఘానికి అధ్యక్షుడు ఎవరు. (ex-officio chairman)
జ. ప్రధానమంత్రి
23. మొదటి ప్రణాళికా సంఘ అధ్యక్షుడు ఎవరు.
జ. జవహర్‌లాల్ నెహ్రూ
24. మొదటి ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షుడు ఎవరు.
జ. గుల్జారిలాల్ నందా
25. ప్రస్తుత ప్రణాళికా సంఘ అధ్యక్షుడు ఎవరు.
జ. డా॥ మన్మోహన్ సింగ్



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



26. ప్రస్తుత ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షుడు ఎవరు.
జ. డా॥ మాంటెక్‌సింగ్ అహ్లూవాలియా.
27. దేశంలోని భౌతిక, మానవ వనరులను అంచనావేసి, వాటిని సమర్థవంతంగా వినియోగించేందుకు దోహదపడే సంస్థ.
జ. ప్రణాళికా సంఘం
28. ఆర్థిక ప్రణాళికలు రాజ్యాంగంలోని ఏ జాబితాకు చెంది ఉన్నవి.
జ. ఉమ్మడి జాబితా
29. జాతీయాభివృద్ధి మండలి ఏర్పాటయిన సంవత్సరం.
జ. 1952 (ఇది కేంద్ర కార్యనిర్వాహక వర్గం ఉత్తర్వు ద్వారా ఏర్పడింది)
30. ప్రణాళికలను పరిశీలించి తుదిగా ఆమోదించేది.
జ. జాతీయాభివృద్ధి మండలి (NDC)
31. జాతీయాభివృద్ధి మండలికి అధ్యక్షుడుగా ఎవరు వ్యవహరించెను.
జ. ప్రధానమంత్రి
32. 1967 తరువాత NDC లో సభ్యులు.
జ. కేంద్ర కేబినెట్ మంత్రులు, కేంద్రపాలిత ప్రాంతాల పాలకులు, ప్రణాళికా సంఘం సభ్యులు, రాష్ట్ర ముఖ్యమంత్రులు.
33. ప్రణాళికా నిర్మాణంలో రాష్ట్రాలకు ప్రాతినిద్యం వహించే సంస్థ.
జ. జాతీయాభివృద్ధి మండలి.
34. జాతీయాభివృద్ధి మండలి స్వభావం.
జ. ఇదికూడా రాజ్యాంగేతర సంస్థయే.
35. రాష్ట్ర ప్రణాళికా బోర్డు చైర్మన్‌గా ఎవరు వ్యవహరిస్తారు ?
జ. రాష్ట్ర ముఖ్యమంత్రి
36. జిల్లా ప్రణాళికాబోర్డు చైర్మన్‌గా ఎవరు వ్యవహరిస్తారు ?
జ. జిల్లా కలెక్టర్
37. ఏ అధికరణ ప్రకారం రాష్ట్రాలకు ప్రణాళికలకై గ్రాంట్లు మంజూరు చేయబడును ?
జ. ఆర్టికల్ 282
38. 4వ పంచవర్ష ప్రణాళిక నుంచి రాష్ట్ర ప్రణాళికలకు కేంద్ర సహాయం ఎవరి ఫార్ములా ఆధారంగా పంపిణీ చేయబడుతుంది ?
జ. గాడ్గిల్ ఫార్ములా (ప్రస్తుతం గాడ్గిల్ ఫార్ములా స్థానంలో ముఖర్జీ ఫార్ములా అమలుచేయబడుతుంది.)
39. NDC కి కార్యదర్శిగా వ్యవహరించేది ?
జ. ప్రణాళికా సంఘం కార్యదర్శి.




www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



## ప్రణాళికలు - రకాలు

40. ప్రణాళికా రచన, అమలు ఒక కేంద్ర అధికార యంత్రాంగం వద్ద కేంద్రీకృతమై ఉంటే అట్లాంటి ప్రణాళికను ఏమందురు ?

జ. కేంద్రీకృత ప్రణాళిక (రష్యా లాంటి సామ్యవాద ఆర్థిక వ్యవస్థలో ఇలాంటి ప్రణాళిక కనపడును).

41. ప్రాంతీయ అవసరాలను దృష్టిలో పెట్టుకుని రూపొందించే ప్రణాళికలు ?

జ. వికేంద్రీకృత ప్రణాళికలు.

42. ఆదేశాత్మక లేదా నిర్దేశాత్మక ప్రణాళికలో ప్రణాళికా రచన, అమలు ఎవరి ఆధీనంలో ఉంటాయి ?

జ. కేంద్ర సంస్థ లేదా ప్రభుత్వం (రష్యా, చైనా లాంటి దేశాలలో కన్పడును.)

43. ప్రభుత్వం స్థూల అంశాలను నిర్ణయించి వాటిని సాధించుటకు ప్రయివేట్ రంగానికి అన్ని సౌకర్యాలు కల్పించే ప్రణాళిక ఏది ?

జ. సూచనాత్మక ప్రణాళిక (మొదట దీన్ని ఫ్రాన్స్ ప్రభుత్వం అవలంబించింది)

44. 8వ ప్రణాళిక నుండి భారతదేశంలో ఏరకమైన ప్రణాళికలను అమలు పరుస్తున్నారు ?

జ. సూచనాత్మక ప్రణాళిక (Indicative Plan) (కేంద్రీకృత ప్రణాళిక స్థానంలో దీన్ని అమలు పరుస్తున్నారు.)

45. 20 లేదా 25 సంవత్సరాల కాలాన్ని దృష్టిలో పెట్టుకొని రచించే ప్రణాళిక.

జ. Perspective planning (దీర్ఘదర్శి ప్రణాళిక)

46. ఒక సంవత్సర కాల వ్యవదిలో రచించే ప్రణాళికలు.

జ. స్వల్పకాలిక ప్రణాళిక లేదా వార్షిక ప్రణాళికలు.

47. నూతనంగా ఉత్పన్నమయ్యే పరిస్థితులను బట్టి ప్రణాళికా లక్ష్యాలను నిరంతరం మార్చుటకు అవకాశం కల్పించే ప్రణాళిక.

జ. నిరంతర ప్రణాళిక

48. నిరంతర ప్రణాళిక అనే బావనను ప్రవేశపెట్టినది.

జ. గున్నార్ మిర్థాల్

49. 1978లో జనతాప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రణాళిక.

జ. నిరంతర ప్రణాళిక

50. భారతదేశంలో నిరంతర ప్రణాళికను రూపొందించినది ?

జ. లక్డావాలా

51. కొన్ని సంవత్సరాల కాలాన్ని స్థిరంగా నిర్ణయించి, లక్ష్యాలు సాధించుటకు రూపొందించే ప్రణాళిక ?

జ. స్థిర ప్రణాళిక (ఉదా : భారత్‌లో ప్రతి 5 సంవత్సరాలకు పంచవర్ష ప్రణాళికలు రూపొందిస్తారు.)

52. భారతదేశంలో పంచవర్ష ప్రణాళికకు మరో పంచవర్ష ప్రణాళికకు మద్య కాలాన్ని ఈ విధంగా పిలుస్తారు?

జ. ప్రణాళికా విరామం (1966-69, 1990-92)

www.CareerJobIndia.com





www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



53. భారత పంచవర్ష ప్రణాళిక లక్షణాలు ఏవి ?

జ. 8వ ప్రణాళిక నుంచి సూచనాత్మక స్వభావం కలిగి ఉంది.
ప్రణాళికా ప్రక్రియ అన్ని రంగాలకు వర్తిస్తుంది కాబట్టి ఇది సమగ్రమైన ప్రణాళిక.
ఇది దీర్ఘకాలిక స్వభావం కలిగి ఉంది.

## ప్రణాళికా లక్ష్యాలు

54. రాజ్యాంగంలోని ఏ నిబంధన స్త్రీ, పురుషులకు సమాన జీవన ప్రమాణాన్ని అందించాలని, సహజ వనరులు సమానంగా పంపిణీ చేయాలని, ఆర్థిక శక్తి కేంద్రీకృతం కాకుండా చూడాలని పేర్కొంటుంది ?

జ. ఆదేశ సూత్రాలలోని 39 నిబంధన.

55. 'Planning And The Poor' గ్రంథ రచయిత ?

జ. బి.ఎస్. మిన్హాస్

56. ప్రణాళికా సంఘం ఏర్పరచిన దీర్ఘకాలిక లక్ష్యాలు ఏవి ?

జ. 1) సత్వర ఆర్థిక వృద్ధి, (ఉత్పత్తిని గరిష్టంగా పెంచి, జాతీయ తలసరి ఆదాయాలు పెంచుట)
2) సంపూర్ణ ఉద్యోగితను సాదించుట
3) ఆదాయ, సంపద వ్యత్యాసాలు తగ్గించుట
4) సాంఘిక న్యాయంతో కూడిన సామ్యవాద సమాజం ఏర్పడేటట్లు చేయడం

**నోట్ :** మొదటి రెంటు లక్ష్యాలు ఆర్థిక లక్ష్యాలు కాగా, తరువాత రెండు సాంఘిక లక్ష్యాలు.

57. ప్రణాళికా ఆర్థిక లక్ష్యాలలో ఒకటయిన సత్వర ఆర్థిక వృద్ధి సాధనకు తీసుకొన్న చర్యలేవి ?

జ. వ్యవసాయం, పరిశ్రమలు, రవాణా, కమ్యూనికేషన్స్ లాంటి రంగాలు అభివృద్ధి ద్వారా జాతీయ, తలసరి ఆదాయాలు పెంచేందుకు ప్రయత్నం చేసిరి.

58. Trickle Down Theory అనగా ?

జ. ఆర్థిక వృద్ధి జరిగి జాతీయ, తలసరి ఆదాయాలు పెరిగితే అది దిగువ వర్గాలకు ప్రసరించి పేదరికం దానంతట అదే తగ్గును.

59. హిందూ వృద్ధి రేటు అనగా ?

జ. భారత జాతీయాదాయ వృద్ధి రేటు 3 నుంచి 3.5 మధ్య తక్కువగా ఉండడాన్ని హిందూవృద్ధి రేటు అని ప్రొఫెసర్ రాజ్ కృష్ణ పేర్కొనెను.

60. 1950–51 నుంచి 1980–81 మధ్య భారతదేశ జాతీయాదాయ, తలసరి ఆదాయాల వృద్ధిరేట్లు సగటున ఎంతగా నమోదయినాయి ?

జ. జాతీయాదాయ వృద్ధిరేటు 3.5, తలసరి ఆదాయ వృద్ధిరేటు 1.2

61. ఏ దశకం నుండి రాజ్‌కృష్ణ పేర్కొన్న హిందూ వృద్ధిరేటు భారతదేశం అధిగమించింది ?

జ. 1980 దశకం నుంచి.



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



62. 1980-81 నుంచి 2000-01 మధ్య భారత జాతీయ, తలసరి ఆదాయాల వృద్ధిరేట్లు సగటున ఎంత ఉన్నాయి ?
జ. జాతీయాదాయ వృద్ధిరేటు 5.6, తలసరి ఆదాయ వృద్ధిరేటు 3.2గా ఉంది.
63. 2000-01 నుంచి 2006-07 మధ్య జాతీయ తలసరి ఆదాయ వృద్ధిరేట్లు సగటున ఎంత నమోదయినాయి?
జ. జాతీయాదాయ వృద్ధిరేటు 7.5, తలసరి ఆదాయ వృద్ధిరేటు 5.6.
64. అనుకున్న లక్ష్యం కంటే ఎక్కువ వృద్ధి రేట్లు సాధించబడిన ప్రణాళికలు ?
జ. 1, 5, 6, 7, 8 ప్రణాళికలు.
65. నిర్దేశించిన లక్ష్యం కంటే తక్కువ వృద్ధి సాదించబడిన ప్రణాళికలు ?
జ. 2, 3, 4, 9 ప్రణాళికలు.
66. 10వ ప్రణాళిక వృద్ధిరేటు లక్ష్యం 8% కాగా సాధించిన వృద్ధిరేటు ఎంత ?
జ. 7.8 (ఇప్పటివరకు భారత ప్రణాళికలలో అత్యధిక వృద్ధిరేటు ఇదే)
67. 10వ ప్రణాళికలో సాధించిన తలసరి ఆదాయ వృద్ధిరేటు ?
జ. 6.1
68. ఉపాధికి, ఆర్థిక వృద్ధికి మధ్య వైరుధ్యాన్ని గుర్తించి, ఉపాధికి ప్రాధాన్యత ఇచ్చిన మొదటి ప్రణాళిక ఏది ?
జ. జనతాపార్టీ ప్రవేశపెట్టిన 6 ప్రణాళిక (ఇదే నిరంతర ప్రణాళిక)
69. IRDP, NREP, RLEGP లాంటి ఉపాధి పథకాలు ప్రవేశపెట్టబడిన ప్రణాళిక ?
జ. 6వ ప్రణాళిక
70. సాంఘిక లక్ష్యాలలో భాగంగా ఆదాయ అసమానతలను తగ్గించేందుకు తీసుకున్న చర్యలు ఏవి ?
జ. మధ్యవర్తులను తొలగించుట, కమతాలపై గరిష్ఠ పరిమితిని విదించుట మొదలయినవి.
71. సాంఘిక మరియు ఆర్థిక ప్రజాస్వామ్యం గురించి ప్రస్తావించబడిన ప్రణాళిక ?
జ. 4వ ప్రణాళిక
72. 1991 నూతన ఆర్థిక సంస్కరణల తరువాత మార్కెట్ శక్తులకు చోటు ఇచ్చుట వలన ప్రణాళిక యొక్క ఏ లక్ష్యాలు విస్మరించబడ్డాయి ?
జ. సాంఘిక లక్ష్యాలు
73. భారత పంచవర్ష ప్రణాళికలలో గల వైరుధ్యం ఏమిటి ?
జ. సత్వర వృద్ధి సాదించుటకై అధిక పెట్టుబడులు పెట్టే మూలధన సాంద్రత పద్ధతి ఉపయోగించుట వలన ఆర్థిక శక్తి కొద్దిమంది వద్దే కేంద్రీకృతమై ఆదాయ అసమానతలు పెరుగుచున్నవి.
74. ఆచరణలో భారత ప్రణాళికలు ఏ లక్ష్యానికి అధిక ప్రాధాన్యత ఇచ్చెను ?
జ. సత్వర వృద్ధి

www.CareerJobIndia.com



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



## ప్రణాళికా వ్యూహాలు

75. రెండవ ప్రణాళిక నుంచి భారత ప్రణాళికలలో అమలు పరచిన వ్యూహాలు ఏవి ?

జ. మహల్ నోబిస్ నమూనా, గాంధీ నమూనా, రావు-మన్మోహన్ సింగ్ నమూనా, పురా నమూనా.

76. ఏ పంచవర్ష ప్రణాళిక నుంచి స్పష్టమైన అభివృద్ధి వ్యూహం కనపడును ?

జ. రెండవ పంచవర్ష ప్రణాళిక.

77. రష్యా అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని స్పష్టమైన అభివృద్ధి నమూనాను రూపొందించినది ?

జ. పి.సి. మహల్‌నోబిస్

78. రెండవ పంచవర్ష ప్రణాళిక రూపశిల్పిగా ఎవరిని పిలుస్తారు ?

జ. పి.సి. మహల్‌నోబిస్

79. సత్వర ఆర్థికాభివృద్ధికి పారిశ్రామికీకరణ అవసరమని దీనికై భారీపరిశ్రమలలో అధిక పెట్టుబడులు పెట్టాలని పేర్కొన్న వ్యూహం.

జ. పి.సి. మహల్‌నోబిస్ వ్యూహం

80. పారిశ్రామికీకరణ అంటే భారీ పరిశ్రమల అభివృద్ధే అని పేర్కొన్న ప్రధాని ?

జ. జవహర్‌లాల్ నెహ్రూ

81. మహల్‌నోబిస్ వ్యూహంలో లోపాలు.

జ. వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేయుట, చిన్న పరిశ్రమలను వినియోగవస్తు పరిశ్రమలను నిర్లక్ష్యం చేయుట, ఆదాయ అసమానతలు, పేదరికం తగ్గకపోవుట, నిరుద్యోగం పెరుగుట.

82. వ్యవసాయరంగాన్ని నిర్లక్ష్యం చేయడం భారతజాతికి ప్రణాళికావేత్తల శాపమని నెహ్రూ విధానాన్ని విమర్శించినది.

జ. చరణ్‌సింగ్

83. మహల్‌నోబిస్ నాలుగు రంగాల నమూనాలో గల అంశాలు.

జ. (a) పెట్టుబడిరంగం(K) ; (b) వినియోగవస్తురంగం (ఇది 3 రంగాలుగా ఉంటుంది)

$c_1$ రంగం = కర్మాగారాలలో వినియోగ వస్తువులలో ఉత్పత్తి

$c_2$ రంగం = చిన్న, గృహ పరిశ్రమలలో వినియోగ వస్తు ఉత్పత్తి వ్యవసాయ వస్తువుల ఉత్పత్తితో సహా

$c_3$ రంగం = సేవారంగం

84. మొదటి పంచవర్ష ప్రణాళిక ఎవరి నమూనా ఆధారంగా రూపొందించడం జరిగింది ?

జ. హారాడ్ – డోమర్ నమూనా (వృద్ధిరేటు = పొదుపురేటు / మూలధన ఉత్పత్తి నిష్పత్తి)

85. హారాడ్-డోమర్ నమూనా ప్రకారం ఆర్థిక వృద్ధికి, పొదుపు లేదా పెట్టుబడికి మధ్యగల సంబంధం.

జ. ప్రత్యక్షంగా ఉంటుంది.

86. హారాడ్-డోమర్ నమూనా ప్రకారం వృద్ధిరేటు ఏ అంశంతో విలోమ సంబంధం కలిగి ఉండును ?

జ. మూలధన ఉత్పత్తి నిష్పత్తి





www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



87. 5శాతం వృద్ధి రేటును సాదించాలంటే మూలధన ఉత్పత్తి నిష్పత్తి 3 అయినపుడు, పొదుపు లేదా పెట్టుబడి శాతం ఎంత ఉండాలి ?

జ. 15 $\left[5 = \frac{?}{3}\right]$

88. 1978లో జనతాపార్టీ 6వ ప్రణాళికను (1978-83) రూపొందించినపుడు స్వీకరించిన వ్యూహం ఏది?

జ. గాంధీ ఆర్థికాభివృద్ధి నమూనా

89. గాంధీ నమూనాను రూపొందించినది.

జ. శ్రీమన్నారాయణ అగర్వాల్

90. గాంధీ నమూనా యొక్క మౌళిక లక్ష్యం.

జ. సాధారణ ప్రజానీకం యొక్క భౌతిక, సాంస్కృతిక జీవన స్థాయిని పెంచుట. దీనికై వ్యవసాయ శాస్త్రీయాభివృద్ధి, కుటీర గ్రామీణ పరిశ్రమలు అభివృద్ధి చేయుట.

91. గాంధీ ప్రణాళిక లక్షణాలు.

జ. 1) ఉత్పత్తి ప్రధాన ప్రణాళిక కంటే ఉపాధి ప్రణాళికకు ప్రాధాన్యతను ఇచ్చుట,
2) ఎక్కువమందికి ఉపాధి కల్పించేందుకు వ్యవసాయానికి ప్రాధాన్యత ఇచ్చుట,
3) భారీ పరిశ్రమలకు బదులు చిన్న పరిశ్రమలకు ప్రాధాన్యత ఇచ్చుట

92. L.P.G. నమూనాను 1991లో ప్రవేశపెట్టినది.

జ. డా|| మన్మోహన్‌సింగ్

93. రావు, మన్మోహన్‌సింగ్ నమూనాకు మరొకపేరు.

జ. L.P.G. నమూనా (సరళీకరణ, ప్రయివేటీకరణ, ప్రపంచీకరణ)

94. L.P.G. నమూనా ముఖ్య లక్షణాలు.

జ. ప్రభుత్వరంగానికి రిజర్వు చేసిన అంశాలను ప్రయివేట్ రంగానికి అనుమతిచ్చుట. MRTP చట్టంలో పరిమితులు ఎత్తివేత, పారిశ్రామిక లైసెన్సింగ్ ఎత్తివేత, ప్రభుత్వరంగ సంస్థలకు స్వతంత్ర ప్రతిపత్తిని కల్పించుట, విదేశీపెట్టుబడులకు అనుమతి ఇచ్చుట.

95. L.P.G. నమూనాలో లోపాలు.

జ. అధిక ఉపాధిని కల్పించే వ్యవసాయం, వ్యవసాయాధార పరిశ్రమలను నిర్లక్ష్యం చేయుట, విచక్షణారహితంగా MNC లకు అనుమతిచ్చుట, దిగుమతులకు అనుమతిచ్చుట వలన వ్యాపార లోటు పెరుగుట, మూలధన సాంద్రత పద్ధతికి అధిక ప్రాధాన్యత ఇచ్చుట.

96. PURA నమూనా (పట్టణ ప్రాంత సౌకర్యాలు గ్రామీణ ప్రాంతంలో కల్పించుట) రూపొందించినది.

జ. అబ్దుల్ కలాం

www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



97. 10శాతం వృద్ధిని సాధించి దానిని నిలబెట్టుకోవాలంటే అబ్దుల్ కలాం ప్రకారం ఏ ఐదు అంశాలలో చర్యలు అవసరం.

జ. 1) వ్యవసాయం, ఆహార ప్రక్రియ ; 2) నమ్మదగిన, నాణ్యమైన విద్యుత్ ; 3) అందరికీ విద్య, ఆరోగ్యం, 4) సమాచార, సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తరించుట ; 5) అంతరిక్ష, అణు, రక్షణ, సాంకేతిక పరిజ్ఞానాల అభివృద్ధి ద్వారా వ్యూహాత్మక రంగాలను అభివృద్ధి చేయుట.

98. నవీన గాంధీ విధానంగా పిలవబడ్డ నమూనా.

జ. PURA నమూనా

99. భౌతిక, విజ్ఞానపరమైన, ఎలక్ట్రానిక్ పరమైన, ఆర్థికపరమైన అనుసంధానాలు గ్రామాల మధ్య ఉండాలని పేర్కొన్న నమూనా.

జ. PURA నమూనా

100. మహల్‌నోబిస్ వ్యూహానికి ప్రత్యామ్నాయంగా, వేతన వస్తు నమూనాను రూపొందించినది.

జ. వకీల్ మరియు బ్రహ్మానందం

101. అశోకరుద్ర, మానే లు 30 రంగాల అంతర పరిశ్రమ ఆధారంగా రూపొందించిన నమూనా ఏ ప్రణాళికకు ఆధారమయింది ?

జ. 4వ ప్రణాళిక

**Note :** 4వ ప్రణాళిక ముసాయిదా రూపకర్త D.R. గాడ్గిల్. నమూనా మాత్రం మానె మరియు రుద్ర రూపొందించిరి.

www.CareerJobIndia.com



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



**మొదటి ప్రణాళిక :**

102. మొదటి పంచవర్ష ప్రణాళిక కాలం.

జ. 1951 ఏప్రిల్ 1 నుంచి 1956 మార్చి 31.

103. పునరావాసం, ఆహార కొరత నివారణ, ద్రవ్యోల్బణం తగ్గించుట లక్ష్యాలుగా ప్రారంభించబడిన ప్రణాళిక.

జ. మొదటి పంచవర్ష ప్రణాళిక

104. మొదటి పంచవర్ష ప్రణాళికలో వాస్తవంగా ఖర్చుచేసిన మొత్తం.

జ. 1960 కోట్లు (మొదట్లో కేటాయించినది 2069 కోట్లు, తరువాత దీన్ని 2378 కోట్లకు పెంచెను. కాని వాస్తవంగా ఖర్చు చేసినది 1960 కోట్లు)

105. వ్యవసాయం, సమాజాభివృద్ధి, నీటి పారుదలపై ఖర్చుచేసిన వ్యయశాతం.

జ. 31% (15% + 16%)

106. మొదటి పంచవర్ష ప్రణాళిక అధిక ప్రాధాన్యత ఇచ్చిన రంగం.

జ. వ్యవసాయరంగం

107. వ్యవసాయం, నీటిపారుదల తరువాత అధిక కేటాయింపులు చేయబడిన రంగం.

జ. రవాణా, కమ్యూనికేషన్లు

108. మొదటి ప్రణాళికలో పరిశ్రమలపై కేటాయించిన మొత్తం.

జ. 6% (చిన్న పరిశ్రమలకు 2% ; పరిశ్రమలు, ఖనిజాలపై 4%)

109. మొదటి ప్రణాళిక ఏ వృద్ధి నమూనా ఆధారంగా రూపొందించడినది.

జ. హారాడ్ – డోమర్

110. మొదటి పంచవర్ష ప్రణాళిక కాలంలో ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షుడు.

జ. గుల్జారిలాల్ నందా (అధ్యక్షుడు జవహర్‌లాల్ నెహ్రూ)

111. మొదటి పంచవర్ష ప్రణాళిక నాటి ప్రణాళికా సంఘ డిప్యూటీ సెక్రటరీ.

జ. టర్లోక్ సింగ్ (సెక్రటరీ యన్.ఆర్.పిళ్ళై)

112. మొదటి పంచవర్ష ప్రణాళిక వృద్ధిరేటు లక్ష్యం.

జ. 2.1% (వాస్తవంగా సాధించినది 3.6%)

113. మొదటి పంచవర్ష ప్రణాళికా కాలంలో ఆహారధాన్యాల ఉత్పత్తి లక్ష్యం.

జ. 61.6 మిలియన్ టన్నులు (వాస్తవంగా సాధించినది 65.8 మిలియన్ల టన్నులు)

114. మొదటి ప్రణాళికా కాలంలో స్థాపించబడ్డ ముఖ్యమైన సంస్థలు.

జ. సింద్రీ ఎరువుల కర్మాగారం, చిత్తరంజన్ లోకోమోటివ్ ఫ్యాక్టరీ, హిందుస్థాన్ షిప్‌యార్డ్, భారతీయ టెలిఫోన్ పరిశ్రమ.

115. గ్రామీణ ప్రాంతాలలో సమగ్ర అభివృద్ధికై వి.టి.కృష్ణమాచారి సూచన మేరకు ప్రారంభించబడ్డ కార్యక్రమము.

జ. సమాజ అభివృద్ధి పథకం (Community Development Programme)



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



116. మొదటి పంచవర్ష ప్రణాళికా కాలంలో ప్రారంభించబడ్డ ముఖ్యమైన ప్రాజెక్టులు.

జ. నాగార్జునసాగర్ ప్రాజెక్టు, మాచ్‌ఖండ్ జల విద్యుత్ ప్రాజెక్టు, బాక్రానంగల్, దామోదర్ వేలీ, హీరాకుడ్ ప్రాజెక్టులు.

117. ప్రాధాన్యత దృష్ట్యా వ్యవసాయ ప్రణాళికగా పిలవబడే ప్రణాళిక.

జ. మొదటి ప్రణాళిక (దీనినే వ్యవసాయం, నీటిపారుదల ప్రణాళిక అంటారు)

118. జమిందారీ పద్ధతి రద్దుచేయబడిన ప్రణాళిక.

జ. మొదటి ప్రణాళిక.

119. పారిశ్రామిక అభివృద్ధి నియంత్రణ చట్టం (IDRA), జాతీయాభివృద్ధి మండలి (NDC), ICICI చిన్న పరిశ్రమల అభివృద్ధి సంస్థ (SIDO) లు ఏ ప్రణాళికలో ఏర్పాటుచేయబడ్డాయి ?

జ. మొదటి ప్రణాళిక

120. మొదటి పంచవర్ష ప్రణాళికకు కావలసిన వనరులు ఏ మార్గాల ద్వారా సమీకరించబడ్డాయి ?

జ. దేశీయబడ్జెట్ వనరులు (73%), విదేశీ సహాయం (10%), లోటు దారీ ఆర్థిక విధానం (17%).

121. మొదటి పంచవర్ష ప్రణాళిక లోని వైఫల్యాలు ఏమి ?

జ. ప్రణాళిక అంతానికి నిరుద్యోగిత పెరిగింది. పరిశ్రమలను నిర్లక్ష్యం చేసింది, భౌతిక వనరులు కంటే ద్రవ్య వనరులకు ప్రాధాన్యత ఇచ్చుటవలన నిర్దేశించిన లక్ష్యం కంటే తక్కువ ఖర్చు చేయడం జరిగింది.

122. స్థబ్ధంగా ఉన్న ఆర్థిక వ్యవస్థలో చైతన్యవంతమైన వృద్ధిని ప్రేరేపించే శక్తులను ప్రవేశపెట్టి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించిన ప్రణాళిక ఏది ?

జ. మొదటి ప్రణాళిక

**<u>రెండవ ప్రణాళిక :</u>**

123. రెండవ పంచవర్ష ప్రణాళిక కాలం.

జ. 1956 ఏప్రిల్ 1 నుంచి 1961 మార్చి 31.

124. రెండవ పంచవర్ష ప్రణాళిక ఎవరి వృద్ధి నమూనా ఆధారంగా రూపొందించబడింది.

జ. పి.సి.మహల్ నోబిస్ 4 రంగాల నమూనా (దీన్నే నెహ్రూ–మహల్ నోబిస్ (N-M) నమూనా అంటారు).

125. రెండవ పంచవర్ష ప్రణాళిక అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిన రంగం.

జ. భారీ పరిశ్రమలు

126. సామ్యవాదరీతి సమాజ స్థాపన దిశగా చర్యలు తీసుకున్న ప్రణాళిక.

జ. రెండవ పంచవర్ష ప్రణాళిక.

127. రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంనాటి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు.

జ. వి.టి.కృష్ణమాచారి.



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



128. రెండవ ప్రణాళికలో ప్రభుత్వం వాస్తవంగా ఖర్చు చేసినది.

జ. 4672 కోట్లు (4800 కోట్లు ఖర్చు చేయాలని భావించినప్పటికీ 4672 కోట్లే ఖర్చయింది.)

129. మొదటి పంచవర్ష ప్రణాళిక, రెండవ పంచవర్ష ప్రణాళిక లలో వ్యయ కేటాయింపులలో ప్రధానమైన తేడా.

జ. వ్యవసాయం నీటి పారుదలపై మొదటి ప్రణాళికలో 31% నిధులు కేటాయించగా, రెండవ ప్రణాళికలో 20% నికి తగ్గను. మొదటి ప్రణాళికలో పరిశ్రమలపై 4% నిధులు కేటాయించగా, రెండవ ప్రణాళికలో 20% నికి పెంచెను.

130. రెండవ పంచవర్ష ప్రణాళికలో అత్యధిక కేటాయింపులు ఏ రంగంపై జరిగింది.

జ. రవాణా, సమాచారం

131. ప్రాధాన్యతలను బట్టి పరిశ్రమలు-రవాణా, ప్రణాళిక దేనిని అంటారు.

జ. రెండవ ప్రణాళిక (దీనినే బోల్డ్ ప్లాన్ అంటారు)

132. రెండవ ప్రణాళికలో చిన్న పరిశ్రమలకు కేటాయించబడిన వ్యయ శాతం.

జ. 4% (పరిశ్రమలకు 20%, మొత్తం పరిశ్రమలపై 24%)

133. రెండవ పంచవర్ష ప్రణాళిక వృద్ధిరేటు లక్ష్యం.

జ. 4.5 (సాధించినది 4.3)

134. మూడు ఉక్కు కర్మాగారాలు ప్రభుత్వరంగంలో స్థాపించబడ్డ ప్రణాళిక ఏది ?

జ. రెండవ ప్రణాళిక

135. రూర్కెలా ఉక్కు కర్మాగారానికి సహాయం అందించిన దేశం.

జ. జర్మనీ (బిలాయ్‌కు రష్యా, దుర్గాపూర్‌కు ఇంగ్లాండ్ సహకారాన్ని అందించెను)

136. రెండవ పంచవర్ష ప్రణాళికలో అవలంబించిన వృద్ధి వ్యూహం.

జ. అసంతులిత వృద్ధి వ్యూహం. (గతంలో దీనిని రష్యా అనుసరించింది)

137. రాంచీ వద్ద భారీ యంత్ర నిర్మాణ కర్మాగారం స్థాపనకు చర్యలు తీసుకొన్న ప్రణాళిక.

జ. రెండవ ప్రణాళిక

138. రెండవ పంచవర్ష ప్రణాళికపై గల ప్రధాన విమర్శలు.

జ. ఇది శక్తికి మించిన ప్రణాళిక, వ్యవసాయ రంగాన్ని విస్మరించింది, ధరలు 30% పెరిగాయి.

139. ఆర్థిక వ్యవస్థలో సంస్థాగత పటిష్టతను సాధించి ఆర్థిక వ్యవస్థను ప్లవన దశకు చేర్చిన ప్రణాళిక.

జ. రెండవ పంచవర్ష ప్రణాళిక

140. SBI అనుబంధ బ్యాంకులను జాతీయం చేయుట, సాంద్ర వ్యవసాయ జిల్లాల కార్యక్రమం ప్రారంభించుట ఏ ప్రణాళికలో జరిగింది.

జ. రెండవ పంచవర్ష ప్రణాళిక



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



**మూడవ ప్రణాళిక :**

141. మూడవ పంచవర్ష ప్రణాళిక కాలం.
జ. 1961 ఏప్రిల్ 1 నుంచి 1966 మార్చి 31.

142. వ్యవసాయ పారిశ్రామిక రంగాల ఆవశ్యకతను దృష్టిలో పెట్టుకొని సంతులన ప్రణాళికగా ఏర్పాటుచేయబడిన ప్రణాళిక.
జ. మూడవ పంచవర్ష ప్రణాళిక

143. చైనా, పాకిస్థాన్ లతో యుద్ధాలు ఎదుర్కొన్న ప్రణాళిక.
జ. మూడవ పంచవర్ష ప్రణాళిక

144. స్వావలంబన (Self-Reliant), స్వయం పోషకం (Self Generation), లక్ష్యాలుగా కలిగిన ప్రణాళిక.
జ. మూడవ పంచవర్ష ప్రణాళిక

145. ఆహారదాన్యాల విషయంలో స్వయం సమృద్ధి సాధించాలని నిర్ణయించిన ప్రణాళిక.
జ. మూడవ పంచవర్ష ప్రణాళిక

146. మూడవ పంచవర్ష ప్రణాళికలో వాస్తవంగా జరిగిన వ్యయం.
జ. 8577 కోట్లు

147. మూడవ ప్రణాళికలో అత్యధిక వ్యయం జరిగిన రంగం.
జ. రవాణా, సమాచారం (25%)

148. మూడవ పంచవర్ష ప్రణాళిక ముసాయిదాను రూపొందించినది.
జ. అశోక్ మెహతా (ఇది పీతాంబర పంత్ రచించిన సిద్ధాంతంపై ఆధారపడి ఉంది)

149. మూడవ పంచవర్ష ప్రణాళిక వృద్ధి రేటు లక్ష్యం.
జ. 5.6% (సాధించినది 2.8%)

150. దీర్ఘకాలిక దృక్పథంతో రూపొందించిన ప్రణాళిక.
జ. మూడవ ప్రణాళిక

151. UTI, IDBI, FCI, వ్యవసాయ ధరల కమీషన్, సాంద్ర వ్యవసాయ ప్రాంతాల కార్యక్రమం ప్రారంభించబడ్డ ప్రణాళిక.
జ. మూడవ పంచవర్ష ప్రణాళిక

152. మూడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షుడు.
జ. గుల్జారీలాల్ నందా

**వార్షిక ప్రణాళికలు :**

153. మొదటిసారి ప్రణాళికా విరామం (Plan Holiday) ప్రకటించబడిన కాలం.
జ. 1966–69





www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



154. పిగ్మీ ప్రణాళికలు అని వేటిని అంటారు.

జ. వార్షిక ప్రణాళికలు

155. వార్షిక ప్రణాళికా కాలంలో మొత్తం ప్రణాళికా వ్యయం.

జ. 6625 కోట్లు

156. రూపాయి మూల్యహీనీకరణ చేపట్టబడ్డ సంవత్సరం.

జ. 1966 జూన్ (1949లో మొదటిసారి రూపాయి విలువను తగ్గించారు.)

157. 1966 జూన్‌లో రూపాయి మూల్యహీనీకరణ చేయబడిన శాతం.

జ. 36.5%

158. సస్య విప్లవం ప్రారంభమయిన సంవత్సరం.

జ. 1966 ఖరీఫ్

## నాల్గవ ప్రణాళిక :

159. నాల్గవ పంచవర్ష ప్రణాళిక కాలం.

జ. 1969 ఏప్రిల్ 1 నుంచి 1974 మార్చి 31 వరకు.

160. స్థిరత్వంతో కూడిన వృద్ధి (Growth with stability), ఆర్థిక స్వావలంబన (Economic Self Reliance) లను దృష్టిలో పెట్టుకొని తయారుచేసిన ప్రణాళిక.

జ. నాల్గవ పంచవర్ష ప్రణాళిక

161. ఆర్థిక స్వావలంబన సాధించి PL 480 కింద దిగుమతి చేసుకునే ఆహార దాన్యాలను 1971 నాటికి నిలిపివేయాలని లక్ష్యంగా నిర్దేశించిన ప్రణాళిక.

జ. నాల్గవ పంచవర్ష ప్రణాళిక

162. నాల్గవ పంచవర్ష ప్రణాళిక ఎవరి నమూనా ఆధారంగా రూపొందించబడింది.

జ. అశోక్‌రుద్ర మరియు యస్.మానే

163. నాల్గవ పంచవర్ష ప్రణాళిక ముసాయిదా రూపకర్త.

జ. డి.ఆర్.గాడ్గిల్

164. నాల్గవ పంచవర్ష ప్రణాళికా కాలం నాటి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు.

జ. డి.ఆర్.గాడ్గిల్ (అధ్యక్షురాలు ఇందిరాగాంధీ)

165. నాల్గవ పంచవర్ష ప్రణాళిక లో ప్రభుత్వరంగ వ్యయం.

జ. 15,779 కోట్లు

166. నాల్గవ పంచవర్ష ప్రణాళిక లో అత్యధిక కేటాయింపులు ఏ రంగంపై కేటాయించడం జరిగింది.

జ. వ్యవసాయం, నీటిపారుదల (24%)

www.CareerJobIndia.com



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



167. నాల్గవ పంచవర్ష ప్రణాళిక వృద్ధిరేటు లక్ష్యం.

జ. 5.7% (సాధించినది 3.3)

168. చమురు సంక్షోభం, 1971 పాకిస్థాన్‌తో యుద్ధం ఎదుర్కొన్న ప్రణాళిక.

జ. నాల్గవ పంచవర్ష ప్రణాళిక

169. ఇందిరాగాంధీ 'గరీబీ హఠావో' నినాదాన్ని ఏ ప్రణాళికలో ఇచ్చింది.

జ. నాల్గవ పంచవర్ష ప్రణాళిక

170. మొదటిసారిగా వర్తకశేషం (BOT) లో మిగులు కనపడిన సంవత్సరం.

జ. 1972-73

171. రష్యా సహకారంతో నాల్గవ ప్రణాళికలో స్థాపించబడిన ఇనుము-ఉక్కు కర్మాగారం.

జ. బొకారో

172. మహారాష్ట్ర ఉపాధి హామీ పథకం, సన్నకారు రైతులు, వ్యవసాయ కూలీల ఏజెన్సీ (MFAL), అనావృష్టి పీడిత ప్రాంతాల అభివృద్ధి పథకం ప్రారంభించబడిన ప్రణాళిక.

జ. నాల్గవ పంచవర్ష ప్రణాళిక

173. ఫ్రాన్స్ లో వలె పారిశ్రామిక ప్రణాళికను ఏ ప్రణాళికలో ప్రవేశపెట్టెను.

జ. నాల్గవ పంచవర్ష ప్రణాళిక

174. 1969 జూలై లో 14 వాణిజ్య బాంకులు జాతీయం, 1973లో FERA ఏర్పాటు ఏ ప్రణాళికా కాలంలో సంభవించాయి.

జ. నాల్గవ పంచవర్ష ప్రణాళిక

175. ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర ప్రణాళికా బోర్డు ఏర్పడిన సంవత్సరం.

జ. 1974 (నాల్గవ ప్రణాళికా కాలంలోనే కేంద్ర, రాష్ట్ర ప్రణాళికలను వేరుచేసిరి)

<u>**ఐదవ ప్రణాళిక :**</u>

176. ఐదవ పంచవర్ష ప్రణాళిక కాలం.

జ. 1974 ఏప్రిల్ 1 నుంచి 1979 మార్చి 31 వరకు

177. ఒక సంవత్సరం ముందుగానే రద్దుచేయబడ్డ ప్రణాళిక.

జ. ఐదవ పంచవర్ష ప్రణాళిక

178. ఐదవ పంచవర్ష ప్రణాళిక ప్రధాన లక్ష్యాలు.

జ. పేదరిక నిర్మూలన (Removal of Poverty), ఆర్థిక స్వావలంబన (Economic Self-Reliance)

179. 5వ ప్రణాళికా ముసాయిదా రూపకర్త.

జ. డి.పి.ధర్ (మొదట దీన్ని సి.సుబ్రహ్మణ్యం రూపొందించినప్పటికీ, తుది డ్రాఫ్ట్ మాత్రం డి.పి.ధర్ రూపొందించెను)



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



180. 5వ ప్రణాళికా కాలం నాటి ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షుడు.
జ. పి.యన్. హాక్సర్
181. అంతర్గత అత్యవసర పరిస్థితి ప్రకటించబడిన ప్రణాళిక.
జ. ఐదవ పంచవర్ష ప్రణాళిక
182. జాతీయ కనీస అవసరాల (MNP) పథకం ప్రారంభించబడిన ప్రణాళిక.
జ. ఐదవ పంచవర్ష ప్రణాళిక
183. ఇందిరాగాంధీ 20 అంశాల కార్యక్రమం ప్రకటించబడిన ప్రణాళిక.
జ. ఐదవ పంచవర్ష ప్రణాళిక
184. సమాజ అభివృద్ధి పథకాన్ని ఒక తీర్థయాత్రగా అభివర్ణించినది.
జ. యస్.కె. డే (ఈ పథకాన్ని మొదటి ప్రణాళికలో ప్రారంభించెను)
185. రెండవసారి భారత వ్యాపారశేషంలో మిగులు చోటు చేసుకున్న సంవత్సరం.
జ. 1976-77
186. ఐదవ పంచవర్ష ప్రణాళికలో అత్యధిక వ్యయ కేటాయింపులు జరిగిన రంగం.
జ. పరిశ్రమలు (26%)
187. ఐదవ పంచవర్ష ప్రణాళిక వృద్ధిరేటు లక్ష్యం.
జ. 4.4 (సాధించినది 4.8)
188. భారీ పరిశ్రమల వ్యూహం నుండి వేతన వస్తు నమూనాకు మారిన చాయలు మొదటగా కనపడిన ప్రణాళిక.
జ. ఐదవ ప్రణాళిక
189. పనికి ఆహార పథకం, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల ప్రారంభం, మొట్టమొదట జాతీయ జనాభా విధానాన్ని ప్రకటించుట ఏ ప్రణాళికలో సంభవించినది.
జ. ఐదవ పంచవర్ష ప్రణాళిక
190. 5వ ప్రణాళికలో ప్రభుత్వరంగ వ్యయం.
జ. 39,426 కోట్లు

www.CareerJobIndia.com

**<u>నిరంతర ప్రణాళిక :</u>**

191. 1978-83 కాలానికి మన దేశంలో ప్రవేశపెట్టిన ప్రణాళిక.
జ. నిరంతర ప్రణాళిక
192. మన దేశంలో నిరంతర ప్రణాళికను రూపొందించినది.
జ. లక్డావాలా



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



193. గాంధీ భావాలతో కూడిన గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చిన ప్రణాళిక.

జ. నిరంతర ప్రణాళిక

194. నిరంతర ప్రణాళికను 1980లో రద్దు చేసినవారు.

జ. ఇంధిరాగాంధీ ప్రభుత్వం

**6వ ప్రణాళిక :**

195. 6వ పంచవర్ష ప్రణాళిక కాలం.

జ. 1980 ఏప్రిల్ 1 నుంచి 1985 మార్చి 31 వరకు.

196. 6వ పంచవర్ష ప్రణాళికలో ప్రాధాన్యత ఇచ్చిన అంశాలు.

జ. ఉపాధి కల్పన, పేదరిక నిర్మూలన, సాంకేతిక స్వావలంబన (employment generation, removal of poverty, technological self reliance)

197. 6వ పంచవర్ష ప్రణాళికా కాలంలో ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షుడు.

జ. యన్.డి.తివారి (ఇతని తరువాత యస్.బి.చవాన్ నియమించబడెను)

198. 6వ పంచవర్ష ప్రణాళికలో ప్రభుత్వరంగ పెట్టుబడి.

జ. 1,09,292 కోట్లు

199. 6వ పంచవర్ష ప్రణాళికలో అత్యధిక వ్యయ కేటాయింపులు జరిగిన రంగం.

జ. శక్తి (energy) 28%

200. 6వ పంచవర్ష ప్రణాళిక వృద్ధిరేటు లక్ష్యం.

జ. 5.2 (సాధించినది 5.7)

201. ఏ పంచవర్ష ప్రణాళిక నుంచి రాజ్‌కృష్ణ పేర్కొన్న హిందూ వృద్ధిరేటును అధిగమించగలిగాము.

జ. 5వ పంచవర్ష ప్రణాళిక నుంచి

202. పేదరికంపై ప్రత్యక్ష దాడి చేసిన ప్రణాళిక.

జ. 6వ పంచవర్ష ప్రణాళిక

203. 6వ పంచవర్ష ప్రణాళిక విజయవంతమై అనుకున్న లక్ష్యాలు సాధించుటకు ఏ రంగంలో అధిక వృద్ధి దోహదపడింది.

జ. వ్యవసాయం మరియు సేవారంగం.

204. 6వ పంచవర్ష ప్రణాళికలో ఏ రంగంలో తక్కువ వృద్ధిరేటు నమోదు అయ్యింది.

జ. మైనింగ్ మరియు మాన్యుఫాక్చరింగ్

205. IRDP, పథకం ఏ సంవత్సరంలో ప్రారంభించబడింది.

జ. 1980

www.CareerJobIndia.com



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



**Note :** కొన్ని బ్లాకులలో 1978-79లో IRDP పథకాన్ని ప్రవేశపెట్టెను. 1980 నుంచి దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టెను.

206. IRDP, NREP, DWACRA, RLEGP, లాంటి గ్రామీణ ఉపాది పథకాలు ఏ పంచవర్ష ప్రణాళికలో ప్రవేశపెట్టబడెను.

జ. 6వ పంచవర్ష ప్రణాళికలో

207. 6 వాణిజ్య బాంకులు జాతీయీకరణ, NABARD స్థాపన, EXIM బాంకు స్థాపన, ఈ ప్రణాళికా కాలంలో సంభవించాయి?

జ. 6వ పంచవర్ష ప్రణాళిక

208. 6వ పంచవర్ష ప్రణాళికలో పేదరికం ఎంత శాతానికి తగ్గింది.

జ. 48% నుండి ప్రణాళికాంతానికి 37% నికి తగ్గింది.

209. 'Poverty in India' గ్రంథ రచయిత ?

జ. దండేకర్ మరియు నీలకంఠ రాత్

210. 6వ పంచవర్ష ప్రణాళిక పేదరికాన్ని దేని ప్రాతిపధికగా నిర్వచించింది.

జ. తలసరి రోజుకు లభ్యమయ్యే పోషకాహారాన్ని బట్టి (గ్రామీణ ప్రాంతాలలో కనీసం తలసరి రోజుకు 2400 కేలరీలు, పట్టణ ప్రాంతాలలో 2100 కేలరీలు శక్తినిచ్చే పోషక ఆహారం పొందలేనివారు పేదవారు)

211. ప్రణాళికా సంఘం ప్రకారం 'స్టాండర్డ్ పర్సన్ ఇయర్' (SPY) అనగా

జ. ఒక వ్యక్తి రోజుకు 8 గంటలు చొప్పున సంవత్సరంలో 273 రోజులు పనిచేస్తే దానిని SPY గా పిలుస్తారు.

212. 1వ పంచవర్ష ప్రణాళిక తరువాత ఎక్కువగా విజయవంతమైన ప్రణాళిక (1985 వరకు) ?

జ. 6వ పంచవర్ష ప్రణాళిక

## 7వ ప్రణాళిక :

213. 7వ పంచవర్ష ప్రణాళిక కాలం.

జ. 1985 ఏప్రిల్ 1 నుంచి 1990 మార్చి 31 వరకు.

214. 7వ పంచవర్ష ప్రణాళిక ప్రాధాన్యత ఇవ్వబడిన అంశం.

జ. ఆహారం, పని, ఉత్పాదకత (Food, Work, Productivity)

215. 7వ పంచవర్ష ప్రణాళిక లక్ష్యాలు

జ. వృద్ధి, ఆధునికీకరణ, స్వావలంబన, సాంఘిక న్యాయం (Growth, Modernisation, Self-Reliance, Social Justice)

216. 7వ పంచవర్ష ప్రణాళికలో అవలంబించిన వ్యూహం.

జ. పారిశ్రామిక రంగానికి తక్కువ ప్రాధాన్యం ఇచ్చి, అవస్థాపనా సౌకర్యాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చెను. దిగుమతులలోను, లైసెన్సులలోను సరళీకరణ ప్రారంభమయింది. దీనిని రాజీవ్ వ్యూహంగా చెబుతారు.





www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



**నోట్ :** ఈ ప్రణాళికలో మహల్ నోబిస్ వ్యూహాన్ని అనుసరించలేదు. రెండవ పంచవర్ష ప్రణాళిక నుంచి 6వ పంచవర్ష ప్రణాళిక వరకు జనతా ప్రభుత్వంలోని కొద్దికాలం మినహా మహల్‌నోబిస్ వ్యూహాన్ని అమలు పరుస్తూ వచ్చారు.

217. 7వ పంచవర్ష ప్రణాళికా కాలం నాటి ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షుడు.

జ. డా॥ మన్మోహన్ సింగ్ (అధ్యక్షుడు రాజీవ్ గాంధీ)

218. 7వ పంచవర్ష ప్రణాళికలో ప్రభుత్వరంగం వ్యయం.

జ. 2,18,730 కోట్లు

219. 7వ పంచవర్ష ప్రణాళికా కాలంలో అత్యధిక కేటాయింపులు ఏ రంగంపై చేయబడినవి.

జ. ఇందన రంగం (28%)

220. 7వ పంచవర్ష ప్రణాళిక వృద్ధి రేటు లక్ష్యం

జ. 5% (సాధించినది 6%)

221. జవహర్ రోజ్‌గార్ యోజన వేతన ఉపాధి పథకాన్ని ఏ ప్రణాళికలో ప్రవేశపెట్టెను ?

జ. 7వ పంచవర్ష ప్రణాళిక

222. ఏఏ పథకాలను విలీనం చేసి JRY ను ప్రవేశపెట్టెను ?

జ. NREP మరియు RLEGP

223. 1989లో ప్రవేశపెట్టిన నెహ్రూ రోజ్‌గార్ యోజన (NRY) దేనికి చెందినది ?

జ. పట్టణాలలో స్వయం ఉపాధిని, వేతన ఉపాధిని అందించుటకు.

224. షేర్వాని కమిటీ సిఫార్సుల మేరకు SEBI ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేసెను.

జ. 1988 (1992లో దీనికి స్వయం ప్రతిపత్తిని ఇచ్చెను)

225. సమగ్ర పంటల భీమా పథకం (CCI), జాతీయ విద్యా విధానం (NEP), జాతీయ ఈక్విటీ నిధి, జాతీయ అక్షరాస్యతా మిషన్ లు ప్రవేశపెట్టబడిన ప్రణాళిక.

జ. 7వ ప్రణాళిక

226. వ్యవసాయాభివృద్ధిలో ప్రాంతీయ అసమానతలు తగ్గించుట, తూర్పు ప్రాంతాలకు హరిత విప్లవాన్ని విస్తరించుట అనే అంశాలు ఏ ప్రణాళికలో చోటు చేసుకున్నాయి ?

జ. 7వ పంచవర్ష ప్రణాళిక

## ANNUAL PLANS :

227. ప్రభుత్వ అనధికార శెలవుగా పిలవబడిన కాలం.

జ. 1990-92 వార్షిక ప్రణాళికలు

228. 1990 సంవత్సరంలో భారత ప్రభుత్వం ముందున్న సమస్యలు.

జ. విదేశీమారకపు నిల్వల కొరత వలన విదేశీ చెల్లింపుల సంక్షోభం, రాజకీయ అస్థిరత, ద్రవ్యోల్బణం.



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



229. 1990-92 వార్షిక ప్రణాళికల కాలంలో చిన్న పరిశ్రమలకు ఋణ సహాయం చేయుటకు ఏర్పడిన సంస్థ.

జ. SIDBI 1990లో ఏర్పడింది.

230. మన్మోహన్‌సింగ్ ఆర్థిక సంస్కరణలు, రాజా చెల్లయ్య పన్ను సంస్కరణలు, నరసింహం కమిటీ బాంకింగ్ సంస్కరణలకు శ్రీకారం చుట్టిన సంవత్సరం.

జ. 1991

**<u>8వ ప్రణాళిక :</u>**

231. 8వ పంచవర్ష ప్రణాళిక కాలం.

జ. 1992 ఏప్రిల్ 1 నుంచి 1997 మార్చి 31 వరకు.

232. 8వ ప్రణాళిక ప్రారంభం నాటికి దేశ ఆర్థిక పరిస్థితి.

జ. నానాటికి పెరుగుతున్న కోశలోటు, తీవ్ర ద్రవ్యోల్బణం, ప్రతికూల విదేశీ వ్యాపార చెల్లింపులు, పరిశ్రమలలో మాంద్యం ఏర్పడుట, మరల వృద్ధిరేటు 3% కంటే తక్కువకు పడిపోవుట.

233. 8వ పంచవర్ష ప్రణాళిక ముఖ్య లక్ష్యాలు.

జ. శతాబ్ధాంతానికి సంపూర్ణ ఉద్యోగిత సాధించుట, జనాభాను నియంత్రించుట, సార్వత్రిక ప్రాథమిక విద్య, త్రాగునీరు, ఆరోగ్య సౌకర్యాలు కల్పించుట, అవస్థాపనా సదుపాయాల కల్పన.

234. 8వ పంచవర్ష ప్రణాళికలో అధిక ప్రాధాన్యత పొందిన అంశం.

జ. వివిద అంశాలలో మానవాభివృద్ధి.

235. 8వ పంచవర్ష ప్రణాళిక నమూనాను ఏ విధంగా పిలుస్తారు ?

జ. L.P.G. నమూనా (సరళీకరణ, ప్రయివేటీకరణ, ప్రపంచీకరణ)

**నోట్ :** హారాడ్-డోమర్ నమూనా, మహల్ నోబిస్ నమూనాలను విడిచిపెట్టి డిమాండుకు అనుగుణంగా సప్లయిను పెంచాలంటే ప్రభుత్వ కృషి మాత్రమే సరిపోదని ప్రయివేట్ రంగం కృషి అవసరమని ఈ ప్రణాళిక గుర్తించింది.

236. 8వ పంచవర్ష ప్రణాళిక నుంచి ఏరకమైన ప్రణాళికను అవలంబించడం జరుగుతుంది.

జ. సూచనాత్మక ప్రణాళిక

237. మొదటిసారిగా ప్రయివేట్ రంగ పెట్టుబడుల కంటె ప్రభుత్వరంగ పెట్టుబడులు తక్కువగా నిర్ణయించబడ్డ ప్రణాళిక.

జ. 8వ ప్రణాళిక

238. 8వ పంచవర్ష ప్రణాళికా కాలం నాటి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు.

జ. ప్రణబ్ ముఖర్జీ (ఆర్థికమంత్రి డా॥ మన్మోహన్ సింగ్, అధ్యక్షుడు పి.వి.నరసింహారావు)



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



239. 8వ పంచవర్ష ప్రణాళికలో ప్రభుత్వరంగ వ్యయం.
జ. 4,34,100 కోట్లు (వాస్తవంగా ఖర్చయింది 4,85,460 కోట్లు)
240. అత్యధిక కేటాయింపులు చేయబడిన రంగం.
జ. శక్తి (26.6%)
241. 8వ పంచవర్ష ప్రణాళిక వృద్ధిరేటు.
జ. 5.6 (సాధించినది 6.8)
242. 8వ పంచవర్ష ప్రణాళికలో వనరుల సేకరణలో దేశీయ బడ్జెట్ వనరుల శాతం.
జ. దేశీయ బడ్జెట్ వనరుల శాతం 86%, (విదేశీ సహాయం 5%, లోటు ద్రవ్యం 9%)
243. మార్కెట్ ఆర్థిక వ్యవస్థకు ప్రాధాన్యత ఇస్తూ రూపొందించబడిన మొదటి ప్రణాళిక.
జ. 8వ ప్రణాళిక
244. ప్రధానమంత్రి రోజ్‌గార్ యోజన (PMRY) ఏ సంవత్సరంలో ప్రవేశపెట్టబడింది.
జ. 1993
245. జాతీయ సామాజిక సహాయ పథకం (NSAP) ప్రవేశపెట్టబడిన సంవత్సరం.
జ. 1995
246. నాబార్డు గ్రామీణ అవస్థాపనా అభివృద్ధి నిధిని (RIDF) ఏర్పాటు చేసిన సంవత్సరం.
జ. 1995-96
247. సత్వర సాగునీటి లబ్ధి పథకం (AIBP) ప్రారంభించబడిన సంవత్సరం.
జ. 1996-97
248. EAS, DPEP, PMIUPEP పథకాలు ఏ ప్రణాళికలో ప్రారంభించబడినాయి.
జ. 8వ ప్రణాళిక

**9వ ప్రణాళిక :**

249. 9వ పంచవర్ష ప్రణాళిక కాలం.
జ. 1997 ఏప్రిల్ 1 నుంచి 2002 మార్చి 31 వరకు.
250. 9వ పంచవర్ష ప్రణాళిక ముఖ్య లక్ష్యం (focus)
జ. సమానత్వంతో కూడిన వృద్ధి, సాంఘిక న్యాయం (Growth with Social Justice and Equity)
251. సమానత్వంతో కూడిన వృద్ధి, సాంఘిక న్యాయంను సాధించుటకు ఏ అంశాలపై ప్రత్యేక దృష్టి సాదించాలని పేర్కొంది.
జ. జీవన నాణ్యత, ప్రాంతీయ అసమానతల తగ్గింపు, ఉపాధిని పెంచుట, స్వావలంబన.

www.CareerJobIndia.com



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



252. 9వ ప్రణాళికలో అవలంభించిన అభివృద్ధి వ్యూహంలోని అంశాలు ఏవి ?

జ. ప్రయివేట్ రంగాన్ని ప్రోత్సహించుట, సాంఘిక సేవలు, ఆర్థిక అవస్థాపనా సదుపాయాలలో ప్రభుత్వ పాత్రను పెంచుట, దిగుమతి సుంకాలను తగ్గించుట, భీమా రంగంలో పబ్లిక్ రంగ ఏకస్వామ్యాన్ని అంతంచేయుట, ప్రణాళికేతర వ్యయాన్ని తగ్గించుట మొదలగునవి.

256. 9వ పంచవర్ష ప్రణాళిక వృద్ధి రేటు లక్ష్యం.

జ. 6.5% (ముందుగా 7% నిర్ణయించి తరువాత 6.5%నకు తగ్గించిరి. సాదించినది 5.4)

257. 9వ ప్రణాళికలో ప్రభుత్వరంగ వ్యయం.

జ. 8, 59, 200 కోట్లు (వాస్తవంగా దీనిలో 82% మాత్రమే, అంటే 7,05,818 కోట్లు ఖర్చు చేసిరి)

258. 9వ ప్రణాళికలో అత్యధిక కేటాయింపులు చేయబడిన రంగం.

జ. రవాణా, సమాచారం (25%)

259. ఒరిస్సాలోని వరదలు, కార్గిల్ యుద్ధం లాంటి అంశాలు వలన అనుకున్న లక్ష్యాలను సాదించలేకపోయిన ప్రణాళిక.

జ. 9వ పంచవర్ష ప్రణాళిక

260. ఉత్పాధకతతో కూడిన ఉత్పత్తిని పెంచుటకు, పేదరికాన్ని తగ్గించుటకు వ్యవసాయం గ్రామీణాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వబడిన ప్రణాళిక.

జ. 9వ ప్రణాళిక

261. స్వయం సహాయక బృందాలు, పంచాయితీ రాజ్ సంస్థలు, సహకార సంఘాల ద్వారా ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించుటకు ప్రాధాన్యత ఇచ్చిన ప్రణాళిక.

జ. 9వ ప్రణాళిక

262. 9వ పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయరంగంలో వృద్ధిరేటును ఎంత సాధించాలని నిర్ణయించెను.

జ. 4% (వాస్తవంగా సాదించినది 2.1)

263. 9వ పంచవర్ష ప్రణాళికలో ఏ రంగంలో అత్యధిక వృద్ధిరేటును లక్ష్యంగా నిర్ణయించెను.

జ. సేవలు 8.5% (వాస్తవంగా సాదించినది 7.8%)

264. స్వర్ణజయంతి సహారీ రోజ్‌గార్ యోజన ప్రారంబించబడిన సంవత్సరం.

జ. 1997 డిశంబర్

265. 1998లో కిసాన్ క్రెడిట్ కార్డ్ (KCC) పథకాన్ని, రాజరాజేశ్వరి మహిళా కళ్యాణ యోజన పథకాన్ని ప్రారంభించిన ప్రణాళిక.

జ. 9వ ప్రణాళిక

266. జాతీయ వ్యవసాయ బీమా పథకాన్ని (NAIS) ప్రవేశపెట్టిన సంవత్సరం.

జ. 1999-2000



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



267. ప్రధానమంత్రి గ్రామోదయ యోజన (PMGY), ప్రధానమంత్రి గ్రామసడక్ యోజన (PMGSY), అంత్యోదయ అన్న యోజన (AAY) పథకాలు ప్రారంభమయిన ప్రణాళిక.

జ. 9వ ప్రణాళిక

268. SGSY, SGRY అనే గ్రామీణ ఉపాధి పథకాలు ప్రారంభించబడిన ప్రణాళిక.

జ. 9వ ప్రణాళిక

269. స్వీడన్ సంస్థ సహాయంతో విద్యా వ్యాప్తి కొరకు 9వ పంచవర్ష ప్రణాళికలో రాజస్థాన్‌లో ప్రారంభించబడిన పథకం

జ. లోక్ జుంబిష్

270. 4% వ్యవసాయ వృద్ధిరేటు లక్ష్యంతో జాతీయ వ్యవసాయ విధానాన్ని ప్రకటించిన సంవత్సరం

జ. 2000

**10వ పంచవర్ష ప్రణాళిక :**

271. 10వ పంచవర్ష ప్రణాళిక ప్రారంభమయిన కాలం

1) 2002 ఏప్రిల్ 1 నుంచి 2007 మార్చి 31 వరకు

272. ఎన్ని సంవత్సరాలకు తలసరి ఆదాయాన్ని రెట్టింపు చేయాలని ప్రధానమంత్రి కోరడం జరిగింది.

జ. 10 సం॥లు

273. 10వ ప్రణాళికలో వార్షిక జనాభావృద్ధి రేటు ఎంత ఉండగలదని అంచనావేసెను ?

జ. 1.6 శాతం

274. 10వ ప్రణాళికలో GDP వృద్ధిరేటు ఎంత సాధించాలని లక్ష్యంగా పెట్టుకొనెను ?

జ. 8 శాతం

275. 10వ పంచవర్ష ప్రణాళిక 2007 నాటికి ఎంతశాతం పేదరికాన్ని తగ్గించాలని నిర్దేశించింది

జ. 5 శాతం

276. ఏ సంవత్సరం నాటికి సార్వత్రిక ప్రాథమిక విద్యను సాధించాలని 10వ ప్రణాళిక భావించింది.

జ. 2007

277. 10వ ప్రణాళిక అంతానికి ఎంత శాతానికి అక్షరాస్యత పెంచాలనెను ?

జ. 75 శాతం

278. 2001-2011 దశాబ్దంలో జనాభా వృద్ధిరేటు ఎంత ఉంటుందని అంచనావేసెను ?

జ. 16.2 శాతం

279. శిశు మరణరేటును 2007 నాటికి ప్రతి వెయ్యి సజీవ జననాలకు ఎంత శాతంకు తగ్గించాలని పేర్కొనెను.

జ. 45 (2012 నాటికి 28కి తగ్గించాలని నిర్దేశించెను)

280. 2007 నాటికి ప్రసూతి మరణరేటును ఎంతకు తగ్గించాలని నిర్దేశించెను. (ప్రతి 1000 సజీవ జననాలకు)

జ. 2 (2012 నాటికి 1కి తగ్గించాలి)



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



281. 2007 నాటికి అడవులు, చెట్ల భూ విస్తీర్ణాన్ని ఎంతకు పెంచాలని నిర్దేశించెను ?

జ. 25 శాతం (2012 నాటికి 33 శాతం)

282. అన్ని ప్రధాన నదులను ఏ సంవత్సరం నాటికి శుద్ధిచేయాలని నిర్ణయించెను ?

జ. 2007 (2012 నాటికి గుర్తించబడిన నదులను శుభ్రం చేయాలి)

283. అక్షరాస్యతలోను, వేతనాలలోను లింగ వివక్షతను 2007 నాటికి కనీసం ఎంతకు తగ్గించాలి ?

జ. 50%

284. 10వ పంచవర్ష ప్రణాళిక ప్రారంభం నాటికి గల BACK LOG నిరుద్యోగుల సంఖ్య ?

జ. 35 మిలియన్లు

285. 10వ పంచవర్ష ప్రణాళిక అంతానికి నూతనంగా చేరే నిరుద్యోగుల సంఖ్య ?

జ. 35 మిలియన్లు

286. 10వ పంచవర్ష ప్రణాళికలో 8% వృద్ధిని సాధించగలిగితే ఎంతమందికి ఉపాధి కలగగలదని అంచనా వేసెను ?

జ. 30 మిలియన్లు

287. ప్రత్యేక ఉపాధి పథకాల ద్వారా ఎంతమందికి ఉపాధి కల్పించాలని లక్ష్యంగా పెట్టుకొనెను ?

జ. 20 మిలియన్లు

288. వృద్ధిరేటు ద్వారా 30 మిలియన్లు, ప్రత్యేక ఉపాధి పథకాల ద్వారా 20 మిలియన్లు మందికి ఉపాధి లభ్యమయితే నిరుద్యోగితారేటు ఎంతకు తగ్గగలదు ?

జ. 5%

289. 10వ పంచవర్ష ప్రణాళికలో స్థూల దేశీయ పొదుపురేటు (GDP లో శాతం) ను ఎంత శాతం నిర్దేశించెను?

జ. 26.84%

290. 10వ పంచవర్ష ప్రణాళికలో పెట్టుబడి రేటును ఎంత శాతంగా నిర్దేశించెను ?

జ. 28.4%

291. 10వ పంచవర్ష ప్రణాళికలో మూలధన ఉత్పత్తి నిష్పత్తి (ICOR) ఎంత శాతంగా ఉండగలదని నిర్దేశించెను?

జ. 3.58%

292. 10వ పంచవర్ష ప్రణాళికలో ఎగుమతుల వృద్ధిరేటును ఎంత శాతంగా నిర్దేశించెను ?

జ. 12.38%

293. 10వ పంచవర్ష ప్రణాళికలో దిగుమతుల వృద్ధిరేటు ఎంత శాతము ఉండగలదని నిర్ణయించెను ?

జ. 17.13%

294. స్థూల దేశీయ పొదుపులోని భాగాలేవి ?

జ. కుటుంబరంగ పొదుపు, ప్రైవేటు కార్పోరేటురంగ పొదుపు, ప్రభుత్వరంగ పొదుపు.





www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



295. ప్రభుత్వరంగ పొదుపులోని భాగాలేవి ?

జ. ప్రభుత్వ పరిపాలన, ప్రభుత్వ సంస్థల పొదుపు

296. ప్రైవేటు రంగ పొదుపులోని భాగాలేవి ?

జ. గృహరంగము, ప్రైవేటు కార్పోరేటు రంగం

297. పదవ ప్రణాళికలో అత్యధిక పొదుపు ఏరంగం నుండి లభ్యమైంది ?

జ. గృహరంగం

298. 10వ పంచవర్ష ప్రణాళికలో ప్రభుత్వరంగ వ్యయం ఎంత ఉండాలని లక్ష్యంగా నిర్ణయించెను ?

జ. 15,25,639 కోట్లు

299. 10వ ప్రణాళిక వనరుల కేటాయింపులో అత్యధిక కేటాయింపు ఏ రంగాన్ని కేటాయించడం జరిగింది ?

జ. శక్తి (26.5%)

300. 10వ ప్రణాళికలో శక్తి తర్వాత అధిక కేటాయింపులు ఏ రంగానికి కేటాయించడం జరిగింది ?

జ. సాంఘిక సేవలు

301. 10వ ప్రణాళికలో వ్యవసాయము, అనుబంధ కార్యకలాపాలకు చేసిన కేటాయింపుల శాతం ?

జ. 3.9%

302. 10వ ప్రణాళికలో గ్రామీణాభివృద్ధికి చేసిన కేటాయింపుల శాతం ?

జ. 8%

303. 10వ ప్రణాళికలో నీటిపారుదల, వరదల నివారణకు కేటాయించిన వ్యయశాతం ?

జ. 6.8%

304. మొత్తం వ్యవసాయరంగానికి పదవ ప్రణాళికలో కేటాయించిన వ్యయశాతం ?

జ. 20%

305. 10వ ప్రణాళికలో పరిశ్రమలు, ఖనిజాలపై కేటాయించిన వ్యయశాతం ?

జ. 3.9%

306. 10వ ప్రణాళికలో ఏరంగంలో అత్యధిక ఉపాధి అవకాశాలు అధికంగా లభ్యమవుతాయని ఉపాధి అవకాశాలపై గల ప్రత్యేక గ్రూపు పేర్కొంది ?

జ. గ్రామీణరంగం మరియు చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలు.

307. 10వ పంచవర్ష ప్రణాళిక పూర్తి అయిన తేది ?

జ. 2007, మార్చి 31

308. 10వ ప్రణాళికలో సాధించిన వృద్ధిరేటు ఎంత ?

జ. 7.8% (మొదటి 7.6%ను 7.8%గా సవరించిరి)

309. 10వ ప్రణాళికలో GDP లో శాతంగా స్థూలదేశీయ పొదుపు శాతం ఎంత ?

జ. 28.2% (9వ ప్రణాళికలో పొదుపు శాతం 23.1%)





www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



310. 2005-2006 సంవత్సరంలో C.S.O. దేశీయ పొదుపు రేటును ఎంతగా అంచనా వేసింది ?

జ. 32.4%

311. 2005-06 సంవత్సరానికి C.S.O. స్థూల పెట్టుబడి రేటు ఎంతుంటుందని అంచనా వేసెను ?

జ. 33.8%

312. 10వ పంచవర్ష ప్రణాళిక చివరికి (2007 ఫిబ్రవరి నాటికి) విదేశీ మారక నిల్వలు ఎంతున్నాయి ?

జ. 185 బిలియన్లు

313. 2005-06 నాటికి మనదేశం మొత్తం విదేశి పెట్టుబడుల్లో ప్రత్యక్ష పెట్టుబడుల వాటా ఎంత ?

జ. 35.6%

314. 2006-07 నాటికి మొత్తం పెట్టుబడుల్లో విదేశి ప్రత్యక్ష పెట్టుబడుల వాటా ఎంత ?

జ. సగంకంటే ఎక్కువ (76%)

315. 2004-05 నాటికి (NSSO వారి 61వ రౌండు) URP ప్రకారం భారతదేశ పేదరిక శాతం ?

జ. 27.5% (1993-94 లో ఇది 36% ఉండేది. 2004-05లో 300 మిలియన్లు పేదరికపు గీతకు దిగువునున్నారు.)

316. NSSO వారి 61 రౌండ్‌లో అత్యధిక పేద జనాభా గల రాష్ట్రం ?

జ. ఉత్తరప్రదేశ్ 69 మిలియన్లు, తరువాత బీహార్ 36.9 మిలియన్లు.

317. NSSO వారి 61వ రౌండ్‌లో రోజువారీ నిరుద్యోగిత ప్రకారం (CDS) నిరుద్యోగిత ఎంత శాతముంది ?

జ. 8.3% (10వ ప్రణాళిక అంతానికి నిరుద్యోగిత రేటును 5.11% ఉండాలని నిర్ణయించెను.)

318. 1994-2004 మధ్య వ్యవస్థీకృతరంగ ఉపాధి వృద్ధిరేటు ?

జ. రుణాత్మకంగా ఉంది. (ప్రభుత్వరంగం అదనపు ఉద్యోగులను తొలగించుటయే కారణం)

319. 10వ ప్రణాళికలో వ్యవసాయరంగ వృద్ధిరేటు లక్ష్యం 4% కాగా సాధించినది ?

జ. 2 శాతము

320. పదవ పంచవర్ష ప్రణాళిక వైఫల్యాల్లో ముఖ్యమైనవి ?

జ. పేదరికం తగ్గించుటలో వైఫల్యం, నిరుద్యోగిత పెరిగింది. వ్యవసాయంలో అనుకున్న వృద్ధి సాధించుటలో వైఫల్యం, ప్రాంతీయ అసమానతలు తగ్గలేదు. ధనికులకు వెళ్ళే సబ్సిడీలను నిరోధించలేకపోవుట, IMR, MMR ను తగ్గించుటలో వైఫల్యం.

321. 2005 నాటికి శిశుమరణాల రేటు ?

జ. 58 (ప్రతి 1000 సజీవ జననాలకు)

322. 2005-06 నాటికి అల్పబరువుతో భాదపడేవారి పిల్లల శాతం ?

జ. 46%

323. 10వ ప్రణాళికలో మొత్తం ప్రభుత్వరంగ ప్రణాళికా వ్యయం 16,18,460 కోట్లు (ముందు కేటాయించినది 15,25,639) కోట్లు.



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



324. సవరించిన కేటాయింపులో 10వ ప్రణాళికలో అధిక కేటాయింపు పొందిన రంగం.

జ. సాంఘీక సేవలు

325. UTI-I, UTI-II గా విడిపోయిన సంవత్సరం.

జ. 2003 సం॥

326. జాతీయ రైతు కమీషన్ ఏ ప్రణాళికలో ఏర్పాటు చేయబడెను ?

జ. 10వ ప్రణాళిక

327. జాతీయ పనికి ఆహార పథకాన్ని స్థాపించబడిన సంవత్సరం ?

జ. 2004

328. "భారత నిర్మాణ్" పథకంలో గల అంశాలేవి ?

జ. ఎ) నీటిపారుదల బి) త్రాగునీరు సి) గ్రామీణ రహదారులు

డి) గ్రామీణ విద్యుత్ ఇ) గ్రామీణ టెలిఫోన్ యఫ్) గృహ నిర్మాణము జి) గ్రామీణ రోడ్లు

329. 2006 ఫిబ్రవరి 2న 200 వెనుకబడ్డ జిల్లాల్లో ప్రారంభమయిన ఉద్యోగితా పథకం.

జ. జాతీయ గ్రామీణ ఉపాది హామీ పథకం. (NREGS) 2008 ఏప్రిల్ 1 నుంచి దేశంలోని అన్ని జిల్లాలకు విస్తరించెను.

330. "జవహర్‌లాల్ నెహ్రూ అర్బన్ రెన్యువల్ మిషన్" ఏ ప్రణాళికలో ప్రారంభించబడింది ?

జ. 10వ ప్రణాళిక (2005-06). దీనిలో రెండు భాగాలు కలవు. పట్టణ పేదలకు మౌళిక సౌకర్యాల పథకం (BSUP), మరియు సమీకృత గృహ, మురికి వాడల అభివృద్ధి పథకం (IHSDP).

**11వ పంచవర్ష ప్రణాళిక :**

331. 11వ పంచవర్ష ప్రణాళిక ప్రారంభమయిన కాలం

1) 2007 ఏప్రిల్ 1 నుంచి 2012 మార్చి 31 వరకు.

332. "Towards faster and more inclusive growth" అనేది ఏ ప్రణాళిక టైటిల్‌గా ఉంది ?

జ. 11వ పంచవర్ష ప్రణాళిక

333. 11వ పంచవర్ష ప్రణాళిక ప్రారంభంనాటికి మన ఆర్థిక వ్యవస్థలో ప్రోత్సాహకరంగా ఉండే అంశాలేవి ?

జ. రికార్డుస్థాయిలో వృద్ధిరేటు 7.8% నమోదైంది, పొదుపు పెట్టుబడుల రేట్లు పెరిగాయి, విదేశీ పెట్టుబడి దారులు మన ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడి పెట్టేందుకు ఉత్సాహం చూపుతున్నారు.

334. 11వ పంచవర్ష ప్రణాళిక ప్రారంభంనాటికి మన ఆర్థిక వ్యవస్థలో కనపడే బలహీన అంశాలేవి ?

జ. 2004-05 నాటికి URP ప్రకారం 27.5% పేదరికం ఉంది. 46% పౌష్టికాహారలేమితో భాదపడుతున్నారు. 2001-06 సంవత్సరానికి పురుషులలో ఆయుర్థాయం 63.9 సంవత్సరాలు కాగా, స్త్రీలలో 66.9 సంవత్సరాలు ఉంది. ఇది చైనా సగటు ఆయుర్థాయం 72 సం॥ కంటే తక్కువే. వ్యవసాయాభివృద్ధి రేటు 2.1% గానే ఉంది.



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



335. 11వ పంచవర్ష ప్రణాళికలో వృద్ధిరేటు లక్ష్యం.

జ. 9% (చివరి సంవత్సరంలో 10 శాతానికి చేర్చాలి)

336. వేగమైన వృద్ధితోపాటు, సమ్మిళిత వృద్ధి అనగా

జ. SC, ST, OBC, మైనారిటీల జీవన నాణ్యతను పెంచుతూ వృద్ధి ఫలాలు అందరికీ చేరేటట్టు ప్రయత్నించుట.

337. 11వ ప్రణాళికలో వ్యవసాయ వృద్ధిరేటు లక్ష్యం.

జ. 4 శాతం

338. 11వ ప్రణాళిక విద్యావంతులలోని నిరుద్యోగితను ఎంతశాతం కంటే తక్కువగా నిర్దేశించెను ?

జ. 5 శాతం

339. 11వ ప్రణాళిక పేదరికాన్ని ఎంతశాతం తగ్గించాలని నిర్దేశించింది ?

జ. 10% (పాయింట్లు)

340. 11వ ప్రణాళిక ఎన్ని సంవత్సరాలకు తలసరి ఆదాయాన్ని రెట్టింపు చేయాలని నిర్దేశించింది. (తలసరి ఆదాయం 7.5% తో పెరగాలి)

జ. 10 సంవత్సరాలు

341. 11వ ప్రణాళిక ఎంతమందికి ఉపాది అవకాశాలు కల్పించాలని భావించింది.

జ. 70 మిలియన్లు

342. 2003-04 సం॥లో 52.2 శాతంగా ఉన్న ప్రాథమిక స్థాయిలోని Drop-out (డ్రాప్-అవుట్) లను ఎంత శాతానికి తగ్గించాలని నిర్దేశించెను ?

జ. 20 శాతం

343. ప్రణాళికాంతానికి 7 సం॥లు పైబడిన వారిలో అక్షరాస్యతను ఎంత శాతానికి పెంచాలని 11వ ప్రణాళిక లక్ష్యం.

జ. 85 శాతం

344. 11వ ప్రణాళిక అంతానికి అక్షరాస్యతలో లింగ వ్యత్యాసాన్ని ఎంత శాతం తగ్గించాలనెను ?

జ. 10 శాతం పాయింట్లు

345. 11వ ప్రణాళిక అంతానికి ఉన్నత విద్యను అభ్యసించేవారి శాతాన్ని ఎంత శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకొనెను ?

జ. 15 శాతం

346. ప్రణాళిక అంతానికి శిశు మరణ రేటును ఎంతకు తగ్గించాలి ?

జ. 28 (ప్రతి వెయ్యి సజీవ జననాలకు)

347. 11వ ప్రణాళిక అంతానికి ప్రసూతి మరణరేటు ఎంతకు తగ్గించాలి ?

జ. 1 (ప్రతి 1000 సజీవ జననాలకు)

348. 11వ ప్రణాళిక అంతానికి మొత్తం ప్రత్యుత్పత్తి రేటు ఎంతకు తగ్గాలి (TFR) ?

జ. 2.1



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



349. అందరికీ పరిశుభ్రమైన నీరు ఏ సం॥ నాటికి అందుబాటులోకి తీసుకురావాలి ?

జ. 2009వ సం॥

350. ప్రస్తుత స్థాయి నుంచి 'రక్తహీనత' తో బాధపడుతున్న స్త్రీలు, బాలికలు శాతాన్ని ప్రణాళికాంతానికి ఎంతకు తగ్గించాలి ?

జ. సగము

351. 0-6 సం॥లు వయో వర్గం గల జనాభాలో స్త్రీ, పురుష నిష్పత్తిని 11వ ప్రణాళిక అంతానికి ఎంతకు చేర్చాలి ?

జ. 935 (2015 నాటికి 950కి చేర్చాలి)

352. ఏ సంవత్సరం నాటికి అన్ని గ్రామాలకు మరియు పేదరికపు రేఖకు దిగువనున్న కుటుంబాలకు విద్యుత్‌ను అందించాలని నిర్ధేశించెను.

జ. 2009

353. ఏ సం॥ నాటికి 1000 కంటే ఎక్కువ జనాభా కలిగిన ప్రాంతాలలో అన్ని కాలాల్లో పనికివచ్చే రోడ్లను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకొనెను.

జ. 2009 (గిరిజన ప్రాంతాల్లో 500 జనాభా దాటితే)

354. అన్ని గ్రామాలను టెలిఫోన్ మరియు 'బ్రాడ్‌బాండ్ కనక్టవిటీ' తో అనుసంధానం ఏ సంవత్సరానికి చేయాలనెను ?

జ. 2012

355. 11వ ప్రణాళిక అడవుల విస్తీర్ణతను ఎంత శాతానికి పెంచాలని నిర్ణయించెను ?

జ. 5 శాతం

356. 11వ ప్రణాళిక మొత్తం ప్రభుత్వరంగ ప్రణాళికా వ్యయం ఎంత అంచనా వేయబడింది.

జ. 36,44,718 కోట్లు (10వ ప్రణాళిక వ్యయం కంటే 125 శాతం ఎక్కువ)

357. ప్రభుత్వరంగ ప్రణాళికా వ్యయంలో కేంద్రం వాటా ఎంత ?

జ. 59.2 శాతం (21,56,571 కోట్లు)

358. ప్రభుత్వరంగ ప్రణాళికా వ్యయంలో రాష్ట్రాల వాటా ఎంత ?

జ. 48.8% (14,88,147 కోట్లు)

359. 11వ ప్రణాళికలో తలసరి ఆదాయ వృద్ధిరేటు ఎంత ఉండాలని నిర్ణయించెను ?

జ. 7.6 శాతం

360. 11వ ప్రణాళికలో దేశీయ పొదుపురేటు (GDP లో శాతంగా) లక్ష్యం.

జ. 34.8%

361. 11వ ప్రణాళికలో పెట్టుబడి రేటు (GDP లో శాతంగా) లక్ష్యం ?

జ. 36.7%



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



362. 11వ ప్రణాళికలో కరెంట్ అకౌంట్ లోటు (GDP లో శాతంగా) ?

జ. 1.88%

363. 11వ ప్రణాళికలో ఉపాంత మూలధన ఉత్పత్తి నిష్పత్తి.

జ. 4.1%

364. 11వ ప్రణాళికలో వ్యవసాయరంగం యొక్క వృద్ధిరేటు లక్ష్యం.

జ. 4 శాతం (10వ ప్రణాళికలో 2.1% సాధించగా, 9వ ప్రణాళికలో 2.4%గా ఉంది)

365. 11వ ప్రణాళికలో పొదుపుశాతం 34.8% లో అధిక వాటా ఏ రంగం నుండి వస్తుందని అంచనా వేయడం జరిగింది.

జ. గృహరంగం (22.8%) (కార్పోరేట్ రంగం 8.5%)

366. 11వ ప్రణాళికలో వ్యవసాయము, నీటిపారుదల, గ్రామీణాభివృద్ధిపై కేటాయించిన వ్యయశాతం.

జ. 18.5% (10వ ప్రణాళికలో 20.2%)

367. 11వ ప్రణాళికలో ప్రభుత్వ ప్రణాళికా వ్యయంలో అత్యధిక కేటాయింపులు చేయబడ్డ రంగం.

జ. సాంఘీక సేవలు (30.3%) (10వ ప్రణాళికలో 27%)

368. 11వ ప్రణాళికలో సమాచారంపై కేటాయించబడ్డ శాతం.

జ. 2.6% (10వ ప్రణాళికలో ఇది 5.1%, అంటే సగం తగ్గిపోయింది)

369. 11వ ప్రణాళికలో పరిశ్రమలు, ఖనిజాలపై కేటాయించిన శాతం.

జ. 4.2% (10వ ప్రణాళికలో 4%)

370. 11వ ప్రణాళికలో అత్యధిక కేటాయింపులు జరిగిన సాంఘీక సేవల వ్యయం.

జ. 11,02,327 కోట్లు (30.3%)

371. సాంఘీక సేవలలో అత్యధిక ప్రాధాన్యత పొందిన రంగం.

జ. విద్య (9.5 శాతం), దీనిపై 3,47,338 కోట్లు కేటాయింపు జరిగింది.

372. భారత ప్రధాని మన్మోహన్ సింగ్ ఏ ప్రణాళికను 'విద్యా ప్రణాళిక' గా వ్యాఖ్యానించెను.

జ. 11వ ప్రణాళిక

373. 10వ ప్రణాళికలో విద్యుత్ రంగంలో అదనంగా ఎన్ని మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని నిర్దేశించెను?

జ. 41,110 మెగావాట్లు (21,080 మెగావాట్లు సృష్టించడం జరిగింది)

374. 11వ ప్రణాళికలో విద్యుత్ రంగంలో ఎన్ని మెగావాట్లు అదనపు సామర్థ్యాన్ని ఉత్పత్తి చేయాలని నిర్దేశించెను.

జ. 92,577 (ఈ అధనపు శక్తిలో 63% థర్మల్ విద్యుత్తే)

375. 11వ ప్రణాళిక అంతానికి ఐ.టి.రంగం ఎంతమందికి ఉపాది కల్పించగలదని అంచనావేసెను.

జ. 18 మిలియన్లు

376. 10వ ప్రణాళికలో 50 మిలియన్ల మందికి ఉపాది కల్పించాలని లక్ష్యంగా పెట్టుకోగా ఎన్ని ఉపాది అవకాశాలు సృష్టించబడ్డాయి.

జ. 47 మిలియన్లు





www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



377. 1993-94 నుంచి 2004-05 మధ్య నిరుద్యోగిత రేటు.

జ. పెరిగింది (6.1 నుంచి 8.3కి పెరిగింది)

378. 2004-05 సంవత్సరానికి వ్యవసాయరంగంలో లభ్యమయ్యే ఉపాధి ?

జ. 52.1% (1993-94లో 61% ఉండేది)

379. 2004-05 సంవత్సరానికి పారిశ్రామికరంగం అందించే ఉపాది వాటా ?

జ. 19.5% (1993-94 లో 15.9%గా ఉండేది)

380. 2004-05 సంవత్సరానికి సేవారంగం అందించే ఉపాది వాటా ?

జ. 28.4% (1993-94లో 23.1% గా ఉండేది)

381. 11వ ప్రణాళికలో శ్రామికశక్తి (Labour force) అదనంగా ఎంత పెరగగలదని అంచనా వేసెను ?

జ. 45 మిలియన్లు

382. 2007లో అవ్యవస్థీకృత రంగంపై పరిశీలనకు నియమించిన కమిటీ

జ. అర్జున్ సేన్ గుప్త కమిటీ

383. 11వ ప్రణాళిక అంతానికి అదనంగా ఎంతమందికి ఉపాది అవకాశాలు లభ్యం కాగలవని అంచనా వేయబడెను ?

జ. 58 మిలియన్లు (ఇది సవరించబడింది)

384. 11వ ప్రణాళికలో ఎక్కువ ఉపాది అవకాశాలు కల్పించగలదని ఆశించిన రంగం ?

జ. వర్తకం, హోటళ్ళు, రెస్టారెంట్లు

385. 2004-05 నాటికి URP ప్రకారం పేదరికం శాతం.

జ. 27.5% (గ్రామీణ ప్రాంతాల్లో 28.3%, పట్టణాల్లో 25.7%)

386. 2004-05సం॥ నాటికి పేదరికపు రేఖను నిర్ధారించడానికి అవసరమైన తలసరి నెలసరి వినియోగ వ్యయం గ్రామీణ ప్రాంతంలో ఎంత ?

జ. గ్రామాల్లో 356/- రూ॥, పట్టణాల్లో 458/-రూ॥లు.

387. 10వ ప్రణాళికలో జాతీయ సగటు వృద్ధిరేటు 7.6% కాగా ఆంధ్రప్రదేశ్ సగటు వృద్ధిరేటు ఎంత ?

జ. 6.7%

388. జాతీయ రైతు కమీషన్ అధ్యక్షుడు

జ. యమ్.యస్.స్వామినాథన్

389. 11వ ప్రణాళిక “అప్రోచ్ పేపర్” 65 మిలియన్లకు ఉపాది కల్పించాలని భావించగా ప్రణాళికా సంఘం దాన్ని ఎంతకు తగ్గించింది.

జ. 58 మిలియన్లు

390. 'ఇండియా విజన్ 2020' డాక్యుమెంటరీని రూపొందించింది.

జ. శ్యామ్ ప్రసాద్ గుప్తా





www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



391. 'ఆమ్ ఆద్మి భీమా యోజన' ఏ సం॥లో ప్రారంభించబడింది.

జ. 2007 అక్టోబర్ 2 (గ్రామీణ ప్రాంతాల్లో భూమిలేని వారికి)

392. పేదరికపు రేఖకు దిగువున ఉండి, అవ్యవస్థీకృత రంగంలో పనిచేసే వారికై ప్రారంభించబడ్డ భీమా పథకం.

జ. రాష్ట్రీయ స్వాస్థ్య భీమా యోజన

393. 2007 డిశంబర్‌లో ప్రారంభించబడ్డ "ఉజ్వల" పథకం ఎవరి పునరావాసం కొరకు ఉద్దేశించబడింది.

జ. వేశ్య వృత్తిలో ఉన్నవారి పునరావాసానికి.

## పేదరిక నిర్మూలనా, నిరుద్యోగ నిర్మూలనా పథకాలు

394. ట్రికిల్ డౌన్ సిద్ధాంతం దేనికి సంబంధించినది.

జ. ఆర్థిక వ్యవస్థలో వృద్ధి జరిగినప్పుడు దాని ఫలాలు దిగువ వర్గాలకు చేరి పేదరికం తగ్గునని విశ్వసించే దృక్పథం.

395. ఏ దశాబ్దం ప్రారంభంలో 'ట్రికిల్ డౌన్ సిద్ధాంతం'పై విశ్వాసం సడలింది.

జ. 1970 దశకం

396. గ్రామీణ ఉపాధి పథకాలని ఎన్ని రకాలుగా చెప్పవచ్చు ?

జ. రెండు. (1) స్వయం ఉపాధి పథకాలు, (2) వేతన ఉపాధి పథకాలు.

397. IRDP ఏ రకమైన పథకం.

జ. స్వయం ఉపాధి పథకం (TRYSEM, DWCRA, SITRA, GKY, MWS అనే ఉప పథకాలను IRDP లో విలీనం చేసి 1999లో స్వర్ణజయంతి గ్రామ్ స్వరాజ్‌గార్ యోజన' గా ప్రారంభించబడెను.)

398. మనదేశంలో ముఖ్యమైన గ్రామీణ వేతన ఉపాధి, స్వయం ఉపాధి పథకాలేవి ?

జ.

| గ్రామీణ స్వయం ఉపాది పథకాలు | | గ్రామీణ వేతన ఉపాది పథకాలు | |
|---|---|---|---|
| 1. IRDP | 1978-79 | 1. EGS | 1972-73 |
| TRYSEM | 1979 | 2. FWP | 1977-78 |
| DWCRA | 1982 | 3. NREP | 1980 |
| SITRA | 1992 | 4. RLEGP | 1983 |
| GKY | 1997 | 5. JRY | 1989 |
| MWS | 1988-87 | 6. EAS | 1993 |
| | | 7. JGSY | 1999 |
| | | 8. SGRY | 2001 |
| 2. SGSY | 1999 | 9. NFFWP | 2004 |
| (IRDP + అనుబంద పథకాలు) | | 10. NREGS | 2006 |



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



399. IRDP మిలియన్ బావుల పథకం కలిసి నూతనంగా ఏర్పడ్డ పథకం.
జ. స్వర్ణజయంతి గ్రామ స్వరాజ్‌గార్ యోజన (SGSY)
400. SGSY ఎప్పుడు ప్రారంభమయింది ?
జ. 1999 ఏప్రిల్ 1 (ఇది స్వయం ఉపాది పథకం)
401. TRYSEM ఏర్పడిన సంవత్సరం. (Training to Rural youth for Self Employment)
జ. 1979 (నిరుద్యోగులైన గ్రామీణ యువకులకు స్వయం ఉపాదికవసరమైన శిక్షణ ఇచ్చుట). ఇది SGSY లో విలీనం అయింది.
402. DWCRA ఏర్పడిన సంవత్సరం.
జ. 1982 సెప్టెంబర్ (ఇది IRDP తో కలిపి 1999లో SGSY లో విలీనం అయింది)
403. SITRA ఏర్పడిన సంవత్సరం.
జ. 1992 (సాంకేతిక నైపుణ్యం కలిగిన గ్రామీణ కళాకారులకు ఆధునిక పరికరాలు అందించుట, ఇది SGSY లో విలీనం అయింది.)
404. GKY (Ganga Kalyan Yojana) ఏర్పడిన సంవత్సరం.
జ. 1997 (భూగర్భ జలాలను బయటకు తీసేందుకు రైతులకు ఆర్థిక సహాయం కల్పించుటకు. ఇది SGSY లో విలీనం అయింది.)
405. MWS (Million Wells Scheme) ఎప్పుడు ప్రారంభించబడింది.
జ. 1988-89. (1995-96 నుంచి JRY నుంచి విడివడి స్వతంత్ర స్థాయి పొందింది. ప్రస్తుతం ఇది SGSY లో విలీనం అయింది.)
406. IRDP (Integrated Rural Development Programme) ఎప్పుడు ప్రారంభించబడింది.
జ. 1978-79 లో 2.300 బ్లాకుల్లో, 1980లో దేశం మొత్తానికి విస్తరించెను. (ఇది తన అనుబంధ పథకాలైన TRYSEM, DWCRA, SITRA, GKY, MWS తో కలిసి SGSY లో భాగమయింది.)
407. ఖాదీ గ్రామీణ పరిశ్రమల కమీషన్ చే నిర్వహించబడే పథకం.
జ. REGP (Rural Employment Generation Programme) 1995.
408. పని హక్కును గుర్తిస్తూ ఉద్యోగహామీ పథకాన్ని (1972-73) ప్రవేశపెట్టిన రాష్ట్రం.
జ. మహారాష్ట్ర
409. పనికి ఆహార పథకాన్ని ప్రారంభించిన సంవత్సరం.
జ. 1977
410. పనికి ఆహారపథకాన్ని పునర్ నిర్మించి ఈ పథకంగా పేరు మార్చిరి.
జ. జాతీయ గ్రామీణ ఉపాది పథకం (NREP) (వ్యవసాయ పనులు లేని కాలంలో వేతన ఉపాధిని అందిస్తూ సామాజిక ఆస్తులను సృష్టించడం దీని లక్ష్యం. 1989లో ఇది JRY లో విలీనం అయింది.)



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



411. గ్రామీణ ప్రాంతాల్లో భూమిలేని పేదలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రారంభించబడ్డ పథకం.
జ. RLEGP (1983) (ఇది NREP తో కలిసి JRY లో విలీనం అయింది)
412. ఏ రెండు పథకాలు విలీనమయి JRY ఏర్పడింది. (Jawahar Rojgar Yojana)
జ. NREP (1980) + RLEGP (1983) (JRY నే తరువాత JGSY గా పునర్ నిర్మించెను)
413. JRY ని పునర్ నిర్మించి 1999లో ప్రారంభించబడిన పథకం.
జ. JGSY (Jawahar Gram Samridhi Yojana)
414. వ్యవసాయ పనులు లేని కాలంలో 100 రోజులు తక్కువ కాకుండా ఉపాధిని అందించేందుకు 1993లో ప్రారంభించబడ్డ పథకం.
జ. EAS (Employment Assurance Scheme)
415. సంపూర్ణ గ్రామీణ రోజ్‌గార్ యోజన (SGRY) ఏఏ పథకాలు విలీనంతో ఏర్పడింది.
జ. EAS + JGSY అనే రెండు పథకాలను విలీనంచేసి 2001 సెప్టెంబర్ 25న SGRY ని ప్రారంభించెను. (ప్రస్తుతం ఇది NREGP లో భాగం.)
416. జాతీయ పనికి ఆహార పథకం ఏ సం॥లో ప్రారంభించబడింది. (NFFWP)
జ. 2004 నవంబర్ 14. (ప్రణాళికా సంఘం గుర్తించిన 150 జిల్లాల్లో ప్రారంభించబడింది. ఇది NREGP లో భాగమయింది.)
417. ఏఏ పథకాల విలీనంతో NREGP ఏర్పడింది.
A. SGRY + NFFWP
418. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏ సం॥లో ప్రారంభించబడింది ?
జ. 2006 ఫిబ్రవరి 2.
419. ప్రస్తుతం దేశంలో గ్రామీణ ప్రాంతంలో అమలవుతున్న ఏకైక వేతన ఉపాది పథకం.
జ. NREGP (National Rural Employment Guarantee Programme)
ప్రారంభంలో 200 జిల్లాల్లో ప్రారంభించినప్పటికీ 2008 ఏప్రిల్ 1 నుంచి దేశంలోని అన్ని జిల్లాలకు విస్తరించబడెను.
420. దేశంలో గ్రామీణ ప్రాంతాల్లో అమలవుతున్న ఏకైక స్వయం ఉపాది పథకం.
జ. స్వర్ణజయంతి గ్రామ్ స్వరాజ్ యోజన (SGSY)
421. ప్రస్తుతం దేశంలో అమలవుతున్న పట్టణ ఉపాధి పథకం.
జ. స్వర్ణజయంతి సహారీ రోజ్‌గార్ యోజన (SJSRY)

www.CareerJobIndia.com



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



422. ముఖ్యమైన పట్టణ ఉపాధి పథకాలేవి ?

| | | |
|---|---|---|
| జ. SEPUP | 1986 | |
| NRY | 1989 | (SEPUP దీనిలో విలీనం అయింది) |
| UBSP | 1990-91 | |
| PMIUPEP | 1995 | |
| SJSRY | 1997 | (NRY + UBSP + PMIUPEP) |

పట్టణ పేదలకై SEPUP ని 1986లో ప్రారంభించెను. దీనిని 1989లో NRY గా మార్చెను. తరువాత 1990-91లో UBSP (Urban Basic Services for Poor), 1995 లో PMIUPEP (Prime Minister Integrated Urban Poverty Eradication Programme) లను ప్రారంభించెను. 1997లో UBSP ని PMIUPEP ని NRY తో కలిపి స్వర్ణజయంతి సహరి రోజ్‌గార్ యోజనగా ప్రవేశపెట్టెను. ఇది స్వయం ఉపాధి, మరియు వేతన ఉపాధి పథకం.

423 ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన (PMGSY) ప్రారంభించబడ్డ సంవత్సరం.

జ. 2000 (ఇది కేంద్ర పథకం అన్ని కాలాలకు పనికివచ్చే విధంగా 500 జనాభా కలిగిన గ్రామాలకు రోడ్లు వేయుట దీని లక్ష్యం. డీజిల్‌పై విధించే 'సెస్' ద్వారా దీనికి నిధులు సమకూరుతున్నవి.)

424. ప్రధానమంత్రి గ్రామోదయ యోజన ఎప్పుడు ఏర్పాటు చేయబడింది.

జ. 2000-01 (6 రంగాలలో మానవాభ్యుదయం దీని లక్ష్యం - ఆరోగ్యం, విద్య, త్రాగునీరు, గృహనిర్మాణం, పోషకాహారం, విద్యుదీకరణ.)

425. AYUSH (ఆయుష్) విస్తరించండి.

జ. ఆయుర్వేదం, యోగ మరియు నేచరోపతి, యునాని, సిద్ధ, హోమియోపతి.

426. ప్రణాళికా కాలంలో భారతదేశం సాధించిన విజయాలు ఏవి ?

జ. 1) జాతీయ తలసరి ఆదాయం పెరిగింది.

2) వ్యవసాయ రంగంలో పురోగతి సంభవించింది.

3) పారిశ్రామికీకరణలో వైవిధ్యీకరణ సంభవించింది.

4) ఆర్థిక అవస్థాపన సౌకర్యాలు అభివృద్ధి చెందాయి.

5) ఎగుమతులు-దిగుమతుల్లో వైవిధ్యీకరణ సంభవించింది.

6) శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందింది.

7) విద్యా విధానం అభివృద్ధి చెందింది.

వీటితోపాటుగా పొదుపు పెట్టుబడులు పెరుగుట, ఆహార ధాన్యాల్లో స్వయం స్వావలంబన, పరిశ్రమల నిర్మాణంలో మార్పు, బ్యాంకింగ్ రంగం అభివృద్ధి, ప్రణాళిక యుగంలో మనం సాధించిన విజయాలు.

427. ఏ దశాబ్దం నుండి భారతదేశం రాజ్‌కృష్ణ పేర్కొన్న హిందూ వృద్ధి రేటును అధిగమించింది.

జ. 1980 దశాబ్దం నుండి.



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



428. అధిక దిగుబడి వంగడాల కార్యక్రమంలో ఏ పంటల విషయంలో ఎక్కువ పెరుగుదల కనబడుతుంది ?

జ. వరి, గోధుమ

429. Development Planning - The Indian Experience గ్రంథ రచయిత.

జ. సుకుమోయ్ చక్రవర్తి

430. 50 Years of Indian Economy రచయిత.

జ. పి.ఆర్. బ్రహ్మానందం

431. ప్రణాళిక యుగంలో సాధించలేని అంశాలు (వైఫల్యాలు).

జ. 1) పేదరికాన్ని తగ్గించుటలో విఫలం చెందింది.

2) ఉపాధి కల్పనలో విఫలం చెందింది.

3) నల్ల ద్రవ్యాన్ని నిరోధించడంలో విఫలం అయింది.

4) ఆర్థిక శక్తి కేంద్రీకరణను నిరోధించలేకపోయింది.

5) భూ సంస్కరణలు సమర్థవంతంగా అమలు చేయలేకపోయింది.

432. 1వ ప్రణాళికలో అత్యధిక వనరుల కేటాయింపు ఏ రంగానికి జరిగింది ?

జ. వ్యవసాయం నీటిపారుదల (31%)

433. వ్యవసాయం, నీటిపారుదలకు అధిక వ్యయ కేటాయింపులు ఏ ప్రణాళికలలో జరిగినవి.

జ. 1, 4 ప్రణాళికలు

434. పరిశ్రమలకు అత్యధిక వ్యయ కేటాయింపులు జరిగిన ప్రణాళిక.

జ. 5వ ప్రణాళిక (26%)

435. శక్తిపై అత్యధిక వ్యయ కేటాయింపులు జరిగిన ప్రణాళికలు.

జ. 6, 7, 8 ప్రణాళికలు (వరుసగా 28, 28, 27) శాతాలలో

436. రవాణా, సమాచారంపై అత్యధిక వ్యయ కేటాయింపులు జరిగిన ప్రణాళికలు.

జ. 2, 3, 9 ప్రణాళికలు (వరుసగా 28, 25, 25.1) శాతాలలో

437. సాంఘిక సేవలపై అత్యధిక కేటాయింపులు జరిగిన ప్రణాళికలు.

జ. 10, 11 (వరుసగా 27, 30.3%) శాతాలలో

438. మొదటి ఎనిమిది ప్రణాళికలలో తక్కువ లోటు ద్రవ్యం కలిగిన ప్రణాళిక.

జ. 5వ ప్రణాళిక (3%)

439. మొదటి ఎనిమిది ప్రణాళికలలో అధిక లోటు ద్రవ్యం కలిగిన ప్రణాళిక.

జ. 2వ ప్రణాళిక (20%)

440. అత్యధిక విదేశీ సహాయం పొందిన ప్రణాళిక.

జ. 3వ ప్రణాళిక (28%)





www.CareerJobIndia.com

www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



**మార్కెట్‌లో ప్రణాళికా రచన :**

441. పెట్టుబడిదారీ విధానం స్థానంలో సామ్యవాదం వస్తుందని పేర్కొన్నది.
జ. కార్ల్ మార్క్స్

442. ప్రస్తుత సరళీకరణ, ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రణాళికలు ఏవిధంగా మారుతున్నవి.
జ. మార్కెట్ ప్రాధాన్యతతో కూడిన ప్రణాళికలు (Market Friendly Economies)

443. మార్కెట్ ఆర్థిక వ్యవస్థలో కొరత వనరుల అమలులో ముఖ్య పాత్ర పోషించేది.
జ. ధరల యంత్రాంగం

444. మార్కెట్ ఆర్థిక వ్యవస్థలో ధరలను నిర్ణయించేది.
జ. డిమాండ్, సప్లై

445. మార్కెట్ ఆర్థిక వ్యవస్థలో సార్వభౌముని(రాజు)గా వ్యవహరించేది.
జ. వినియోగదారుడు

446. మౌలిక, ఆర్థిక సమస్యలైన ఏమిటి, ఎలా, ఎవరి కొరకు ఉత్పత్తి చేయాలి అనేది ఎవరిచే నిర్ణయించబడును?
జ. ధరల యంత్రాంగం

447. మార్కెట్ ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి కారకాలకు ఉండే డిమాండ్‌ని ఏమంటారు ?
జ. ఉత్పన్న డిమాండ్

448. ప్రభుత్వం ఏ సందర్భంలో మార్కెట్ ఆర్థిక వ్యవస్థలో జోక్యం చేసుకోవాలి.
జ. మార్కెట్ తన పాత్ర నిర్వహణలో వైఫల్యం చెందినపుడు.

449. పబ్లిక్ వస్తువులకు ఉదాహరణ.
జ. రక్షణ, శాంతిభద్రతలు, పర్యావరణ రక్షణ. వీటి నుండి అందరికీ ప్రయోజనం లభిస్తుంది కాబట్టి వీటిని ప్రైవేటు వ్యక్తులు అందించరు.

450. మార్కెట్ ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వం ఏ సందర్భంలో జోక్యం చేసుకొనును. (ఏ సందర్భంలో మార్కెట్ వైఫల్యం చెందును ?)
జ. ఎ) పబ్లిక్ వస్తువులను ప్రైవేటు వ్యక్తులు అందించలేరు కాబట్టి ప్రభుత్వ జోక్యం అవసరం.
బి) ప్రైవేటురంగం పర్యావరణ కాలుష్యాన్ని నియంత్రించనపుడు ప్రభుత్వ జోక్యం అవసరం.
సి) వినియోగదారులు, ఉత్పత్తిదారుల మధ్య అసంపూర్ణ సమాచారం ఉన్నపుడు.

451. ప్రణాళికా ఆర్థిక వ్యవస్థలో వినియోగం, ఉత్పత్తి, పంపిణీ, వినిమయం ఎవరిచే నిర్ణయించబడెను ?
జ. కేంద్రీకృత ప్రణాళిక వ్యవస్థ

452. ప్రణాళిక ఆర్థిక వ్యవస్థలో ఏమిటి, ఎలా, ఎవరి కొరకు ఉత్పత్తి చేయాలనేది నిర్ణయించేది ఎవరు ?
జ. ప్రణాళిక వేత్తలు

453. వ్యాపార చక్రాలు ఏ ఆర్థిక వ్యవస్థలో కనిపిస్తాయి ?
జ. మార్కెట్ ఆర్థిక వ్యవస్థ.





www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



454. ప్రణాళిక ఆర్థిక వ్యవస్థలో ఇవి సంభవించే ప్రశ్న ఉద్భవించదు ?

జ. వ్యాపార చక్రాలు

455. ప్రణాళిక ఆర్థిక వ్యవస్థలో విధానకర్తలు నిర్ణయాల ప్రకారం పెట్టుబడి పెట్టగా మార్కెట్ ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడులు ఏవిధంగా జరుగుతాయి ?

జ. లాభాలు వస్తాయని ఊహించే రంగంలో పెట్టుబడులు పెడతారు.

456. ధనికులపై పన్నులు విధిస్తూ ఆదాయ సమ పంపిణీకి దోహదపడే ఆర్థిక వ్యవస్థ ఏది ?

జ. ప్రణాళిక ఆర్థిక వ్యవస్థ

457. ప్రభుత్వ అదిక జోక్యం సాంఘిక న్యాయం, సమత్వం కనబడే ఆర్థిక వ్యవస్థ ఏది ?

జ. ప్రణాళిక ఆర్థిక వ్యవస్థ

458. ప్రణాళిక ఆర్థిక వ్యవస్థ ఈ విషయంలో విఫలం చెందవచ్చు.

జ. ఆర్థిక సామర్థ్యాన్ని గరిష్టం చేయుటలో

459. స్వాతంత్ర్యం తరువాత పేదరికం, నిరుద్యోగిత, ఆదాయ అసమానతలపై దాడిచేయుటకు వాహనంగా ఉపయోగించినది.

జ. ప్రణాళికలు

460. 1960-70 దశకాలలో అబిలషనీయ వనరుల కేటాయింపులో మార్కెట్ వైఫల్యం చెందునని బావించి భారత ఆర్థిక వేత్తలు వీటికి ప్రాదాన్యత ఇచ్చిరి ?

జ. ప్రభుత్వ జోక్యం, ప్రభుత్వరంగంచే బారీ పెట్టుబడులు.

461. ప్రణాళికలు ప్రారంభం అయిన నాలుగు దశాబ్దాల తరువాత ఏ రంగం వైఫల్యాన్ని ఆర్థిక వేత్తలు గుర్తించిరి?

జ. ప్రభుత్వరంగం వైఫల్యం (వనరుల కేటాయింపులో దుర్వినియోగం, PSU లు నష్టాలలో నడుచుట)

462. భారతదేశంలో ప్రణాళికా అనుభవాన్ని ఈ విధంగా వర్ణించవచ్చు.

జ. Limited success (పరిమితంగా విజయవంతం అయ్యెను)

463. 1991లో ప్రవేశపెట్టిన ఆర్థిక సరళీకరణలో భారత ప్రణాళికల్లో ప్రధాన మార్పు.

జ. ప్రభుత్వపాత్రను తగ్గించి, మార్కెట్ శక్తులకు స్వేచ్ఛ ఇచ్చెను.

464. నూతన ఆర్థిక విధానం యొక్క ముఖ్య తృష్ణ (Thrust).

జ. ఆర్థిక వ్యవస్థలో పోటీ వాతావరణాన్ని సృష్టించి ఉత్పాదకతను, సామర్థ్యాన్ని పెంచుట. (పారిశ్రామిక విధానం దేశీయ పోటీ వాతావరణాన్ని వర్తక విధానం అంతర్జాతీయ పోటీ తత్వాన్ని పెంపొందించేవిధంగా సంస్కరణలు చేపట్టబడెను.





www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



## ఆర్థిక సంస్కరణలు

465. ప్రభుత్వ సంస్థల యాజమాన్యాన్ని నిర్వహణను ప్రైవేటు పరం చేసే ప్రైవేటీకరణ ఈ పుస్తకంలో ప్రస్తావించబడింది.

జ. The age of discontinity (దీన్ని పీటర్ డ్రకర్ వ్రాసెను)

466. ప్రైవేటీకరణ అనే బావన ఎందువలన ప్రాచుర్యంలోకి వచ్చింది.

జ. ఇంగ్లాండ్‌లో మార్గరేట్ థాచర్ ప్రభుత్వ సంస్థలను ప్రవేటీకరించుట వలన, రష్యాలో సామ్యవాద వ్యవస్థ పతనం, చైనా చేపట్టిన మార్కెట్ సామ్యవాదం ఈ వాదానికి బలం చేకూర్చినవి.

467. నూతన ఆర్థిక సంస్కరణలకు పూర్వం భారత ఆర్థిక వ్యవస్థ లక్షణాలు.

జ. 1) మిశ్రమ ఆర్థిక వ్యవస్థ స్థాపించబడింది.

2) ప్రభుత్వరంగాన్ని విస్తరించడం.

3) ప్రవేటు రంగంపై నియంత్రణ

4) విదేశీ పెట్టుబడులపై ఆంక్షలు

5) విదేశీ వ్యాపారంపై ఆంక్షలు

468. మిశ్రమ ఆర్థిక వ్యవస్థకు ఉదాహరణ.

జ. ప్రభుత్వ ప్రవేటు రంగాలు కలసి ఉండుట (1948 పారిశ్రామిక తీర్మానం దీనికి పునాది వేయగా 1956 తీర్మానం దీనిని బలోపేతం చేసింది.)

469. ప్రభుత్వరంగం విస్తరించిందని చెప్పడానికి ఉదాహరణ.

జ. 1951లో 5 యూనిట్లతో ఉండేది 1991-92 నాటికి 237 యూనిట్లకు పెరిగింది. ఇదే కాలంలో ప్రభుత్వరంగ సంస్థలలో పెట్టుబడి 29 కోట్ల నుండి 118 కోట్లకు పెరిగింది.

470. ప్రభుత్వరంగ విస్తరణలో బాగంగా జాతీయం చేయబడ్డ ముఖ్యమైన సంస్థలు

జ. 1949లో RBI, 1955లో SBI, 1969లో 14 వాణిజ్య బ్యాంకులు, 1980లో 6 వాణిజ్య బ్యాంకులు, 1956లో LIC, 1972 GIC లు జాతీయం చేయబడినాయి.

471. సంస్కరణలకు పూర్వం ప్రవేటు రంగంపై నియంత్రణకు ఏర్పాటు చేయబడ్డ ముఖ్యమైన చట్టాలు.

జ. 1) 1951 పారిశ్రామిక అబివృద్ధి క్రమబద్దీకరణ చట్టం.

2) ధత్ కమిటి సిఫారసులపై ఏర్పాటు చేయబడ్డ MRTP చట్టం ముఖ్యమైనవి.

472. స్వాతంత్ర్యం వచ్చినప్పటితో పోల్చితే 1991 నాటికి విదేశీ పెట్టుబడుల శాతం.

జ. తగ్గుతూ వచ్చింది.

473. 1991 వరకు భారత వర్తక విధానం ఎట్లా ఉంది ?

జ. ఎగుమతుల ప్రోత్సాహం, దిగుమతుల ప్రతిస్థాపన.

474. స్టేట్ ట్రేడింగ్ కార్పోరేషన్ ఏ సంవత్సరంలో స్థాపించబడింది.

జ. 1956 (దీనిద్వారా విదేశీ వ్యాపారాన్ని ప్రభుత్వమే నిర్వహించేది)



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



475. మినరల్స్ అండ్ మెటల్స్ కార్పోరేషన్‌ను ఏ సంవత్సరంలో స్థాపించబడింది ?

జ. 1963 (దీనిద్వారా ప్రభుత్వం ఖనిజాల వెలికితీత, ఎగుమతుల వ్యవహారాలను నిర్వహించేది.)

476. విదేశీ మారక ద్రవ్యాన్ని నియంత్రించేందుకు FERA చట్టం ఎప్పుడు ఏర్పాటు చేయబడింది.

జ. 1973

477. 1991 నాటికి భారత ఆర్థిక వ్యవస్థ లక్షణాలు.

జ. తక్కువ వృద్ధిరేటు (5%), అధిక ద్రవ్యోల్బణం.

ప్రభుత్వరంగ సంస్థల నష్టాలు పెరుగుట, కోశలోటు పెరుగుట, ముఖ్యంగా విదేశీ వ్యాపార చెల్లింపుల శేషంలో సంక్షోభం ఏర్పడుట.

478. నూతన ఆర్థిక వ్యవస్థల ముఖ్య లక్ష్యాలు.

జ. అనవసర అధికార నియంత్రణ నుండి ఆర్థిక వ్యవస్థకు స్వేచ్ఛను కల్పించుట.

1) కోశలోటును తగ్గించుట

2) ప్రభుత్వరంగ పరిధి తగ్గించి ప్రవేటు రంగానికి అప్పగించుట

3) పారిశ్రామిక లైసెన్సుల తొలగింపు

4) విదేశీ పెట్టుబడుల ప్రోత్సాహం, విదేశీ వ్యాపారంలో టారిఫ్‌ను తగ్గించి కోటాలు ఎత్తివేయుట.

479. BOP సంక్షోభం, అధిక ద్రవ్యోల్బణం, పోటీతత్వం కొరత, ప్రభుత్వరంగ సంస్థలలో అసమర్థ యాజమాన్యం, అధిక కోశలోటుతో బాధపడుతున్న భారత ఆర్థిక వ్యవస్థలో నూతన ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టిన సంవత్సరం.

జ. 1991

480. నూతన ఆర్థిక విధానంలో తీసుకున్న ముఖ్యమైన చర్యలు.

జ. 1) స్థూల ఆర్థిక స్థిరీకరణ చర్యలు

2) నిర్మాణాత్మక సర్దుబాటు విధానం (structural adjustment policies)

481. నూతన సంస్కరణలలో భాగంగా చేపట్టబడిన స్థూల ఆర్థిక స్థిరీకరణ చర్యలు ఏ కాలానికి చెందినవి.

జ. స్వల్పకాలానికి సంబంధించినవి. (అధిక ద్రవ్యోల్బణం, BOP లో కరెంట్ అకౌంటు లోటు లాంటి సమస్యలు ఎదుర్కొనుటకు)

482. ఆర్థిక వ్యవస్థలో అడ్డంకులు తొలగించుటకు దీర్ఘకాలానికి సంబంధించి చేపట్టబడ్డ చర్యలు.

జ. నిర్మాణాత్మక సర్దుబాటు చర్యలు (SAP)

483. 1990-91లో భారతదేశ రెవిన్యూ లోటు ఎంత ?

జ. 3.3% (GDPలో శాతం)

484. 1990-91లో భారతదేశ ప్రాథమిక లోటు ఎంత ?

జ. 2.8% (GDPలో శాతం)

485. 1990-91లో భారతదేశ కోశలోటు ఎంత ?

జ. 6.6% (GDPలో శాతం)



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



486. కోశలోటును తగ్గించుటకు ప్రభుత్వం తీసుకొన్న చర్యలు

జ. ప్రణాళికేతర వ్యయాన్ని తగ్గించుటకు, పన్ను రాబడిని పెంచుటకు, సబ్సిడీలు తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకొన్నది.

487. పన్ను సంస్కరణలపై నియమించబడిన కమిటి.

జ. రాజా చెల్లయ్య కమిటి (1991లో)

488. రాజా చెల్లయ్య సిఫారుసులలో ముఖ్యమైనవి.

జ. 1) వ్యవసాయ ఆదాయంపై పన్ను విధించాలి. (గతంలో రాజ్ కమిటీ సూచించెను)

2) సర్వీసులను పన్ను పరిధిలోకి తీసుకురావాలి.

3) VAT ను అమలుపరచాలి. (మొదట యల్.కె.ఝా కమిటి సూచించెను)

4) టిన్ (TIN) స్థానంలో PAN ప్రవేశపెట్టాలి.

489. ప్రభుత్వం ప్రణాళికేతర వ్యయాన్ని తగ్గించుటకు నియమించిన కమిటీ.

జ. గీతా కృష్ణన్ కమిటి

490. ఆహార, ఎరువుల సబ్సిడీలు తగ్గించమని, ప్రభుత్వ సిబ్బంది తగ్గించాలని సిఫారసు చేసింది.

జ. గీతా కృష్ణన్ కమిటి

491. ప్రభుత్వం తీసుకొన్న చర్యల ఫలితంగా కోశలోటు ధోరణి ఎట్లా సాగింది.

జ. 2001-02 సంవత్సరం వరకు మొదట తగ్గి తరువాత పెరిగింది. 2003లో FRBM చట్టం ప్రవేశపెట్టిన తరువాత కోశలోటు తగ్గుతూ వచ్చింది.

492. 2003-04లో కోశలోటు ఎంత ?

జ. 4.5% (2004-05 లో 4%, 2005-06 లో 4.1%, 2006-07లో 3.4%)

493. 2008-09 బడ్జెట్‌లో కోశలోటు ఎంత ఉండగలదని అంచనా వేసెను.

జ. 2.5% (2007-08 రివైజ్డ్ బడ్జెట్‌లో ఇది 3.1%గా ఉంది)

494. వ్యవస్థాపూర్వక సంస్కరణలలో (SAP) బాగంగా ప్రవేశపెట్టిన సంస్కరణలను ఏవిధంగా వర్గీకరిస్తారు.

జ. సరళీకరణ, ప్రవేటీకరణ, ప్రపంచీకరణ

495. సరళీకరణ అనగా

జ. నియంత్రిత ఆర్థిక వ్యవస్థకు స్వేచ్ఛా వాతావరణాన్ని అందించుటయే సరళీకరణ.

496. సరళీకరణలో బాగంగా చేపట్టబడిన చర్యలు ఏవి ?

జ. పరిశ్రమలపై నియంత్రణలు తొలగించుట, విదేశీ పెట్టుబడులపై గల గరిష్ఠ పరిమితిని చాలా రంగాలలో ఎత్తివేయుట.

497. ప్రవేటీకరణలో బాగంగా తీసుకొన్న చర్యలు ఏవి ?

జ. ప్రభుత్వరంగానికి రిజర్వుచేసిన పరిశ్రమలను తగ్గించుట, ప్రభుత్వరంగ సంస్థలలో పెట్టుబడులను ఉపసంహరించుట.



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



498. ప్రపంచీకరణలో బాగంగా చేపట్టబడిన సంస్కరణలు ఏవి ?

జ. దిగుమతులు లైసెన్సులను సరళీకరించుట, చెల్లయ్య కమిటీ సిఫారసులపై టారీఫ్‌లను హేతుబద్ధీకరించుట, విదేశీ మారకపు నియంత్రణలో సరళీకరణ.

499. రూపాయి మార్పిడికి సంబందించి ద్వంద్వ వినిమయరేటును ఏ సం॥లో ప్రవేశపెట్టెను.

జ. 1992-93 బడ్జెట్‌లో (దీనిని పాక్షిక మార్పిడి అంటారు)

500. ద్వంద్వ వినిమయ రేటు అనగా

జ. ఎగుమతిదారుడుకు వచ్చిన విదేశీ మారక ద్రవ్యంలో 40% RBI కి ఇచ్చి, 60% మార్కెట్‌లో వినిమయం చేయవచ్చు.

501. ద్వంద్వ వినిమయరేటును నిర్మూలించిన సంవత్సరం

జ. 1993-94 బడ్జెట్

502. ట్రేడ్ అకౌంట్‌లో రూపాయికి పూర్తి మార్పిడి అవకాశం కల్పించిన సంవత్సరం.

జ. 1993-94 బడ్జెట్

503. కరెంట్ అకౌంట్‌లో రూపాయికి పూర్తి మార్పిడి అవకాశం కల్పించిన సంవత్సరం.

జ. 1994 ఆగష్టు (1994-95)

504. మూలధన ఖాతాలో రూపాయి మార్పిడికి సంబంధించి సాద్యాసాధ్యాలను పరిశీలించేందుకు 1997లో నియమించబడిన కమిటీ.

జ. యస్.యస్. తారాపోర్ కమిటీ

505. మూలధన ఖాతాలో రూపాయి మార్పిడిపై 2వ సారి 2006లో నియమించబడిన కమిటీ.

జ. తారాపోర్ కమిటీ

506. 2వ సారి నియమించబడిన తారాపోర్ కమిటీ మూలధన ఖాతాలో (CAC) రూపాయి మార్పిడిని ఎన్ని దశలలో అమలుపర్చాలనెను.

జ. 3 దశలు (2006-07 లో 1వ దశ, 2007-09లో 2వ దశ, 2011 నాటికి 3వ దశ)

507. ద్రవ్య విధానం పనితీరుపై 1982లో నియమించబడ్డ కమిటీ

జ. చక్రవర్తి కమిటీ

508. 1991లో విత్త వ్యవస్థపై నియమించబడిన కమిటీ.

జ. నర్సింహం కమిటీ

509. 1998లో 2వ సారి బ్యాంకింగ్ రంగంలో సంస్కరణలను సూచించేందుకై నియమించబడ్డ కమిటీ.

జ. నర్సింహం కమిటీ

510. నర్సింహం కమిటీ మొదటి దఫా సిఫార్సులలో (1991) ముఖ్యమైనవి.

జ. 1) SLR ను దశలవారీగా 25%నికి తగ్గించుట

2) ప్రాధాన్యత రంగాలకు ఇవ్వవలసిన శాతాన్ని 40% నుంచి 10% నికి తగ్గించుట



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



3) గ్రామీణ ప్రాంతాలలో బ్రాంచీలు మూసివేయడానికి, ప్రారంభించడానికి స్వేచ్ఛ ఇచ్చుట

4) నిరర్ధక ఆస్తులు తగ్గించుటకు 'Asset Reconstruction fund' ఏర్పాటు చేయాలి.

5) బ్యాంకింగ్ నిర్మాణం నాలుగు అంచెలుగా ఉండాలి.

511. బ్యాంకిగ్ నిర్మాణంలో నర్సింహం కమిటీ ఎన్ని అంచెలు వ్యవస్థను సూచించెను.

జ. నాలుగు (అంతర్జాతీయ, జాతీయ, స్థానిక, మరియు RRB లు)

512. 1998 నర్సింహం కమిటీ 2వ సారి బ్యాంకింగ్‌రంగంపై చేసిన సిఫార్సులలో ముఖ్యమైనవి.

జ. 1) బలిష్టమైన బ్యాంకులను, బలహీనమైన బ్యాంకులతో విలీనం చేయరాదు.

2) 2002 నాటికి కేపిటల్ ఆద్వకషీ రేషియోని 10% నికి పెంచాలి

3) BSRB ను రద్దుచేయాలి

4) క్రింది చట్టాలను సమీక్షించాలి.

RBI చట్టం - 1934

బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం - 1949

SBI జాతీయికరణ చట్టం - 1955

బ్యాంకుల జాతీయికరణ చట్టం - 1969

513. నర్సింహం కమిటీ సిఫార్సులపై ప్రభుత్వం తీసుకున్న చర్యలలో ముఖ్యమైనవి.

జ. 1) SLR ను 25%నికి తగ్గించుట

2) BSRB ను (2001-02) రద్దుచేయుట

3) అసెట్ రీకనస్ట్రక్షన్ ఫండ్‌ను ఏర్పాటు చేయుట (2002)

4) కేపిటల్ ఆద్వకషీ రేషియోని 'బాసిల్' నియమం ప్రకారం 9% వద్ద నిర్ధారణ చేయుట

514. ఖాతాదార్లుకు మెరుగైన సేవలందించేందుకు, బ్యాంకుల పనితీరును మెరుగుపరిచేందుకు ఎవరి అధ్యక్షతన కమిటీని నియమించెను ?

జ. గొయి పోరియా కమిటీ

515. బ్యాంకుల పనితీరుపై ప్రత్యక్ష పరిశీలన, పర్యవేక్షణకు 1995లో నియమించబడిన కమిటీ.

జ. పద్మనాభన్ కమిటీ

516. ప్రభుత్వరంగంలోని బలహీన బ్యాంకులను పునర్వ్యవస్థీకరించుటకు నియమించబడిన కమిటీ.

జ. వర్మ కమిటీ

517. బ్యాంకులను, అభివృద్ధి విత్త సంస్థలను సమన్వయ పర్చుటకు 1998లో నియమించబడ్డ కమిటీ.

జ. ఖాన్ వర్కింగ్ గ్రూప్

518. భీమా పరిశ్రమలో సంస్కరణలపై నియమించబడ్డ కమిటీ

జ. మల్హోత్రా కమిటీ

www.CareerJobIndia.com



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



519. మల్హోత్రా కమిటీ సూచనపై LIC, GIC ల ఏకస్వామ్య ప్రతిపత్తిని అంతంచేస్తూ భీమా రంగంలో ఏర్పాటు చేయబడ్డ వ్యవస్థ

జ. ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ డెవలప్‌మెంట్ అథారిటీ.

560. మొదటిదశ ఆర్థిక సంస్కరణలను స్థూలంగా ఈవిధంగా విభజిస్తారు.

జ. 1) పారిశ్రామిక రంగ సంస్కరణలు

2) కోశ విధానంలో సంస్కరణలు

3) వర్తక విధానంలో సంస్కరణలు

4) విత్త రంగంలో సంస్కరణలు

561. మొదటిదశ పారిశ్రామికరంగ సంస్కరణలలో ముఖ్యమైనవి.

జ. - ప్రభుత్వరంగ పాత్రను కుదించుట

- పారిశ్రామిక లైసెన్సింగ్ ఎత్తివేత

- MRTP గరిష్ఠ పరిమితి ఎత్తివేత

- PSU లకు స్వతంత్ర ప్రతిపత్తిని అందించుట

562. నూతన ఆర్థిక సంస్కరణలలో భాగంగా కోశ విధానంలో చేపట్టబడిన సంస్కరణలలో ముఖ్యమైనవి.

జ. - చెల్లయ్య కమిటీ సిఫార్సులపై పన్నురేటు తగ్గించుట

- ప్రభుత్వ వ్యయ విధానంలో మార్పులు

563. నూతన ఆర్థిక సంస్కరణలలో భాగంగా వర్తక విధానంలో చేపట్టబడిన సంస్కరణలలో ముఖ్యమైనవి.

జ. - దిగుమతి సుంకాలు తగ్గింపు

- దిగుమతుల సరళీకరణ

- పరిమాణాత్మక ఆంక్షలు పూర్తిగా ఎత్తివేత

- 1991లో రూపాయి మూల్య న్యూనీకరణ

- రూపాయికి కరెంట్ అకౌంట్‌లో పూర్తి మార్పిడి కల్పించుట మొదలగునవి

564. నూతన ఆర్థిక సంస్కరణలలో భాగంగా విత్తరంగంలో చేపట్టబడిన సంస్కరణలలో ముఖ్యమైనవి.

జ. - SLR ను 25%నికి తగ్గించుట

- CRR ను తగ్గించుట

- 1993 నుంచి నూతన ప్రైవేట్ బ్యాంకులకు అనుమతినిచ్చుట

565. 2వ దశ నూతన ఆర్థిక సంస్కరణలలో ముఖ్యమైనవి.

జ. 1) మొదటితరం సంస్కరణలు కొనసాగింపు (బ్యాంకింగ్, పన్ను, వ్యాపార, పారిశ్రామిక రంగ సంస్కరణలు)

2) నూతనంగా ప్రవేశపెట్టిన సంస్కరణలు





www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



566. 2వ దశ ఆర్థిక సంస్కరణలలో భాగంగా నూతనంగా ప్రవేశపెట్టబడిన సంస్కరణలలో ముఖ్యమైనవి.

జ. – శ్రామికరంగ సంస్కరణలు (కార్మిక చట్టాలు సరళీకరించుట)

– వ్యవసాయరంగ సంస్కరణలు (Agri-Export ఏర్పాటు)

– శాసనపరమైన చర్యలు (కంపెనీల చట్ట సవరణ, మనీ లాండరింగ్ శాసనం ఆమోదం, MRTP స్థానంలో CCI)

– రాష్ట్రాలకు సంస్కరణలను విస్తరించుట (VAT అమలు, FRBA చట్టం అమలు)

567. నూతన ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టిన తర్వాత అనుకూల అంశాలేవి.

జ. – వృద్ధిరేటు పెరిగింది. (2006-07లో 9.6% వృద్ధి సాధించింది)

– జాతీయాదాయం నిర్మాణంలో మార్పులొచ్చాయి (తృతీయ రంగం నుంచి సగం కంటే ఎక్కువ ఆదాయం పొందుచున్నాం)

– పొదుపు, పెట్టుబడులు పెరిగాయి (30% దాటాయి)

– విదేశీ వ్యాపారంలో వాటా పెరిగింది. (1990-91లో ప్రపంచ ఎగుమతుల్లో భారత్ వాటా 0.5% కాగా, 2005-06 నాటికి 1%నికి పెరిగింది. అంటే రెట్టింపు అయింది.)

568. 1990-91లో GDP లో విదేశీ వ్యాపారం వాటా 17% కాగా, 2006-07 నాటికి ఎంతకు పెరిగింది?

జ. 26%నికి

569. నూతన ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టిన తర్వాత అసంతృప్తిని కలిగించిన అంశాలు.

జ. – పేదరికం తగ్గుదలరేటు సంస్కరణల పూర్వం కంటే సంస్కరణల తర్వాత తక్కువగా ఉంది. అంటే సంస్కరణలు పేదరికాన్ని తగ్గించడంలో విఫలం చెందాయి.

– సంస్కరణలతర్వాత ఉద్యోగితా వ్యాకోచత్వం తగ్గింది. తాత్కాలిక శ్రామికుల శాతం పెరిగింది.

– ఆదాయ అసమానతలను సంస్కరణలు తగ్గించలేకపోయాయి.

– ప్రాంతీయ అసమానతలను తగ్గించలేకపోయాయి.

– వ్యవసాయరంగంలో ప్రభుత్వరంగ పెట్టుబడులు తగ్గుతూ వచ్చాయి.

570. FDI (విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు)ను ఆకర్షించుటకు నియమించబడ్డ కమిటీ.

జ. కె.యన్.సింగ్ కమిటీ

571. 1991 నుంచి చేపట్టిన ఆర్థిక సంస్కరణలు అభివృద్ధి చెందిన, వెనుకబడిన రాష్ట్రాల మధ్య ఆర్థిక వ్యత్యాసాలు పెంచాయని విమర్శించినది.

జ. యన్.జె. కురియన్

572. నూతన సంస్కరణలలో భాగంగా అంతర్జాతీయ పోటీని పెంచేందుకు, ఆర్థిక సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రారంభించబడ్డ సంస్కరణలను ఏమంటారు.

జ. వ్యవస్థాపూర్వక సర్దుబాటు చర్యలు



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



573. ఆధునిక సాంకేతిక విజ్ఞానాన్ని ఉపయోగించి స్థాపిత శక్తిని పూర్తిగా వినియోగించాలని, ఉత్పాదకతను పెంచాలనే లక్ష్యంతో మొదటిసారిగా 1985లో ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టింది.

జ. రాజీవ్‌గాంధీ (ఈ కాలంలో లైసెన్సింగ్ విధానాన్ని సరళతరం చేయడం జరిగింది. అయితే రాజీవ్‌గాంధీ చేపట్టిన సంస్కరణలు ఆశించిన ఫలితాలను ఇవ్వలేదు.)

574. ప్రపంచీకరణ అందరికీ సమానంగా లబ్ధి చేకూర్చలేదని కొద్దిమంది తీసుకున్న నిర్ణయాలు ప్రపంచవ్యాప్తంగా అమలు కావడం మారాలని పేర్కొన్నది.

జ. 2001 అర్థశాస్త్ర నోబుల్ బహుమతి గ్రహీత 'స్టిగ్లిజ్' (Stigliz)

575. 2007 సం॥లో అర్థశాస్త్రం నోబుల్ బహుమతి గ్రహీతలు.

జ. లియోనాడ్ హుర్విజ్, ఎరిక్ మస్కిన్, రోజర్ మేయర్‌సన్ (2006లో అర్థశాస్త్రంలో ఫిలిప్స్ నోబుల్ బహుమతిని పొందెను.)

576. గౌరవదత్ సంస్కరణల తర్వాత పేదరికం తగ్గిందా అనే అంశంలో పేదరికంపై వెలుబుచ్చిన అభిప్రాయం.

జ. పట్టణ ప్రాంతాల్లో పేదరికం తగ్గినా, గ్రామీణాభివృద్ధి జరగకపోవుట గ్రామీణ పేదరికం తగ్గలేదు.

www.CareerJobIndia.com



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



## APPSC గత ప్రశ్నా పత్రాలలోని ప్రశ్నలు - సమాధానాలు

1. 11వ పంచవర్ష ప్రణాళిక ఉద్దేశ్యమేమంటే వ్యవసాయరంగ వార్షిక వృద్ధిరేటు స్థాయిని [ DL.2007 ]
   1) సాలీనా 5% 2) సాలీనా 4% 3) సాలీనా 3% 4) సాలీనా 55%
2. ప్రణాళికా సంఘనిర్వచనము ప్రకారము, భారతదేశ దారిద్ర్యరేఖను క్రిందివిధముగా నిర్ధారించినారు [ DL.2007 ]
   1) 1980-81 ధరలు ప్రకారము పట్టణప్రాంతంలో సాలీనా తలసరిఆదాయము రూ॥ 1800గాను గ్రామప్రాంతాలలో సాలీన తలసరి ఆదాయము రూ॥ 1200గాను
   2) తీసుకునే కాలరీల ప్రకాము పట్టణములో 2,100 కాలరీలుగాను, గ్రామీణప్రాంతంలో 2,400 కాలరీలుగా
   3) ఐదుగురు గలపట్టణ కుటుంబంలో ఇద్దరు ఉద్యోగులుగా ఉండాలి. గ్రామీణప్రాంతంలో ఒకరు ఉద్యోగిగా ఉండాలి
   4) 1990 -91 ధరలలో పట్టణ ప్రాంత సాలీనా తలసరి ఆదాయము. రూ॥ 3,200గాను, గ్రామీణ సాలీనా తలసరి ఆదాయము రూ॥ 2,800గా నిర్ణయించబడమైనది.
3. ఉత్పాదక, ఉత్పత్తుల వృద్ధినమూనా తెలిపినవారు [ DEO-2007]
   1) ఎ.సి. పిగు 2) మార్షల్ 3) లియాంటిఫ్ 4) వాల్‌రాస్
4. భారతదేశంలో ప్రణాళిక సంఘాన్ని మొట్టమొదటి సారిగా ఏ సంవత్సరములో ఏర్పాటుచేశారు ? [ DEO-2008 ]
   1) 1950 2) 1952 3) 1958 4) 1956
5. 2006 -07 కాలంలో, GNP లో సేవారంగంయొక్క వాటా [ DEO-2008 ]
   1) 52% 2) 42% 3) 42% 4) 22%
6. క్రిందివానిలో ఏ ప్రభావం విఫలమవడం వల్ల IRDP ప్రారంభించారు ? [ DEO-2008 ]
   1) వ్యాపించు ప్రభావం 2) ట్రికల్ డౌన్ ప్రభావం
   3) బాక్ వాస్ ప్రభావం 4) పిగ్ వియన్ ప్రభావం
7. ప్రణాళికా సంఘం మొదటి అధ్యక్షుడు [ DEO -2008 ]
   1) జవహర్‌లాల్ నెహ్రూ 2) వల్లభాయ్ పటేల్
   3) ఆచార్య మహల్‌నోబిస్ 4) రాజేంద్ర ప్రసాద్
8. భారతదేశం మొదటి పంచవర్ష ప్రణాళికలో ఏరంగానికి అధిక ప్రాధాన్యం ఇచ్చారు [ DEO -2008 ]
   1) వ్యవసాయ రంగం 2) పారిశ్రామిక రంగం 3) సేవా రంగం 4) విదేశాంగ రంగం
9. జవహర్ రోజ్‌గార్ యోజన పథకం ప్రవేశపెట్టినది ఎప్పుడు [ DEO -2008 ]
   1) 1979 2) 1980 3) 1989 4) 1990





www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



10. ప్రణాళిక విరామము ఉన్నకాలం [ GTG - 2000 ]
    1) 1966 – 1969 2) 1989 – 1992
    3) 1956 – 1059 4) (1), (2) మరియు (3)
11. భారతదేశంలో అమలైన పంచవర్ష ప్రణాళికలలో దారిద్ర్యనిర్మూలన మరియు ఆర్థిక స్వావలంబన సాధించడమనే రెండు లక్ష్యాలను కలిగి ఉన్న ప్రణాళిక ఏదనగా ? [ GTG - 2000 ]
    1) 2వ ప్రణాళిక 2) 4వ ప్రణాళిక 3) 3వ ప్రణాళిక 4) 5వ ప్రణాళిక
12. " పనికి ఆహారం " కార్యక్రమమునకు ఈ విధంగా పునిర్మించిరి [ GTG - 2000 ]
    1) జాతీయగ్రామీణ ఉపాది కార్యక్రమము 2) సమగ్ర గ్రామీణాభివృద్ధి కార్యక్రమము
    3) సమగ్ర స్థల ప్రణాళిక కార్యక్రమము 4) కమాండ్ స్థల అభివృద్ధి కార్యక్రమము
13. సమాజ వికాస పథకం ఈ సంవత్సరంలో ప్రవేశపెట్టబడింది? [ GTG - 2000 ]
    1) 1952 2) 1975 3) 1960 4) 1980
14. సాంద్రవ్యవసాయ జిల్లాల పథకం (IADP) ఈ కాలంలో ప్రవేశపెట్టబడింది ? [ GTG - 2000 ]
    1) మొదటి ప్రణాళిక 2) 5వ ప్రణాళిక 3) 2వ ప్రణాళిక 4) 7వ ప్రణాళిక
15. కనీస అవసరాల పథకం ఈ ప్రణాళిక కాలంలో ప్రవేశపెట్టబడింది ? [GTG- 2000]
    1) 4వ ప్రణాళిక 2) 6వ ప్రణాళిక 3) 5వ ప్రణాళిక 4) 7వ ప్రణాళిక
16. భారతీయ ప్రణాళిక సంఘం దారిద్ర్యరేఖను క్రింది పౌష్ఠికాహార అవసరాన్ని ఆధారంచేసుకొని నిర్వచించెను. [GTG- 2000]
    1) గ్రామీణ ప్రాంతాలలలో ఒక వ్యక్తికి రోజుకు 2,400 కేలరీలు పట్టణ ప్రాంతాలలో ఒక వ్యక్తికి రోజుకు 2,100 కేలరీలు
    2) గ్రామీణ ప్రాంతాలలో వ్యక్తికి రోజుకు 2,100 కేలరీలు, పట్టణాలలో వ్యక్తికి 2,400 కేలరీలు
    3) గ్రామీణ ప్రాంతాలలో వ్యక్తికి రోజుకు 1400 కేలరీలు, పట్టణాలలో వ్యక్తికి 1800 కేలరీలు
    4) గ్రామీణ ప్రాంతాలలో వ్యక్తికి రోజుకు 1800 కేలరీలు, పట్టణాలలో వ్యక్తికి 2,300 కేలరీలు
17. "ప్లాన్డ్ ఎకానమీ ఫర్ ఇండియా " అనే గ్రంధాన్ని రచించిన వారు [GTG- 2000]
    1) వి.కె. ఆర్.వి. రావు 2) ఎమ్. కె. గాంధీ 3) విశ్వేశ్వరయ్య 4) జవహర్‌లాల్ నెహ్రూ
18. 8వ పంచవర్ష ప్రణాళికా కాలము [GTG- 2000]
    1) 1990 – 95 2) 1992 – 97 3) 1991 – 96 4) పైవేవీకావు
19. ఉత్పాదక – ఉత్పత్తి విశ్లేషణ ఈయనతో ముడిపడి ఉన్నది [GTG- 2000]
    1) ఆడమ్‌స్మిత్ 2) మార్షల్ 3) కీన్స్ 4) లియోంటిఫ్
20. కేంద్ర ప్రణాళికా సంఘమనేది [J.L. 2007]
    1) అమలు పరిచే సంస్థ 2) చట్టబద్ద సంస్థ 3) సలహాలు నిచ్చే సంస్థ 4) స్వతంత్ర సంస్థ





www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



21. ప్రణాళికా సంఘమును ఏర్పాటుచేసిన సంవత్సరము [J.L. 2007]

1) 1949 2) 1950 3) 1952 4) 1951

22. 9వ పంచవర్ష ప్రణాళికా ముఖ్య ఉద్దేశము [J.L. 2007]

1) వృద్ధితోపాటు సమానత్వము మరియు పంపిణీ న్యాయాన్ని సాధించడం
2) ప్రజల జీవన ప్రమాణాన్ని పరిణామాత్మకంగా మెరుగుపరచడం
3) పేదరికాన్ని పరిశీలించి స్వయంసంవృద్ధిని సాధించడం
4) నిలకడతో కూడిన వృద్ధి

23. 10వ పంచవర్ష ప్రణాళిక ననుసరించి ప్రణాళికా కాలంలో 2002 – 07 అంచనా వేసిన జనాభా వృద్ధిరేటు [J.L. 2007]

1) సాలీనా 1.4 2) సాలీనా 1.7 3) సాలీనా 1.6 4) సాలీనా 1.8

24. ఏ ప్రణాళికా కాలంలో " స్థిరత్వంతో కూడిన వృద్ధి (Growth with stability) మరియు " స్వయం స్వావలంబనము (Self - reliance) దిశగా లక్ష్యమును చేసుకున్నది

1) 4వ పంచవర్ష ప్రణాళిక 2) 5వ పంచవర్ష ప్రణాళిక
3) 6వ పంచవర్ష ప్రణాళిక 4) 7వ పంచవర్ష ప్రణాళిక

25. క్రింది వానిని జతపరుచుము [J.L. 2007]

| | |
|---|---|
| 1) 3వ పంచవర్ష ప్రణాళిక | (ఎ) ఏప్రియల్ 1, 1980 – మార్చి 31, 1985 |
| 2) 4వ పంచవర్ష ప్రణాళిక | (బి) ఏప్రియల్ 1, 1969 – మార్చి 31 1974 |
| 3) 5వ పంచవర్ష ప్రణాళిక | (సి) ఏప్రియల్ 1, 1980 – మార్చి 31 1985 |
| 4) 6వ పంచవర్ష ప్రణాళిక | (డి) ఏప్రియల్ 1, 1961 – మార్చి 31 1966 |
| | (ఇ) ఏప్రియల్ 1, 1960 – మార్చి 31 1965 |
| | (ఎఫ్) ఏప్రియల్ 1, 1960 – మార్చి 31 1971 |
| | (జి) ఏప్రియల్ 1, 1974 – మార్చి 31 1979 |

| | i | ii | iii | iv | | i | ii | iii | iv |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1) | e | f | c | d | 2) | e | b | c | d |
| 3) | d | b | g | c | 4) | d | g | b | c |

26. క్రింది వానిలో ఏది గ్రామీణ ఉపాది పథకముకాదు [J.L. 2007]

i) RPW - Rural Public Works
ii) E.A.S - Employment Assurance Scheme
iii) S.A.P. - Structural Adjustment Programme
iv) R.L.E.G.P. - Rural Landless Employment Guarantee Programme

1) i, ii 2) కేవలం iii 3) iv, ii 4) ii, i, iv

27. ఆంధ్రప్రదేశ్‌లో డ్వాక్రా ఎప్పుడు ప్రారంభించబడింది [J.L. 2007]

1) 1980 – 81 2) 1985 – 86 3) 1982 – 83 4) పైవేవీకావు



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



28. ఏ ప్రణాళికా కాలంలో " గాడ్గిల్" విధానము రూపొందించబడినది [J.L. 2007]
   1) 4వ పంచవర్ష ప్రణాళిక 2) 3వ పంచరవ్ష ప్రణాళిక
   3) 5వ పంచవర్ష ప్రణాళిక 4) 2వ పంచవర్ష ప్రణాళిక
29. ఆర్థిక ప్రణాళిక దేనికి సంబందించినది [J.L. 2007]
   1) కేంద్ర లిస్టు 2) ఉభయలిస్టు
   3) రాష్ట్ర లిస్టు 4) ఖచ్చితంగా ఏలిస్టులో లేదు
30. SJSRY దీనికి సంబందించినది [J.L. 2007]
   1) పట్టణ ప్రాంతాలకు 2) నగరపట్టణ లక్షణాలు గల ప్రాంతాలకు
   3) గ్రామీణ ప్రాంతాలకు 4) పైవన్నీ
31. నిర్ణీత కాలము కంటే సంవత్సరం ముందుగా రద్దు పరిచిన ప్రణాళిక [J.L. 2007]
   1) మొదటి ప్రణాళిక (1951 –56) 2) 6వ ప్రణాళిక (1980 –85)
   3) 3వ ప్రణాళిక (1966 – 71) 4) 5వ ప్రణాళిక (1974 – 79)
32. ఏ జత సరి అయినది కాదు ? [J.L. 2007]
   1) 1వ ప్రణాళిక (1951 – 56) 2) 6వ ప్రణాళిక (1980 – 85)
   3) 3వ ప్రణాళిక (1966 – 71) 4) 10వ ప్రణాళిక (2002 – 07)
33. TRYSEM అనేది [J.L. 2007]
   1) వ్యవసాయ ఉత్పత్తిలో నూతన సాంకేతిక పద్దతి 2) అంతరిక్ష శాస్త్రములో ఉపయోగించే కోడ్
   3) స్వయం ఉపాదికొరకు గ్రామీణ యువతకు శిక్షణ ఇచ్చే కార్యక్రమము
   4) పైవి ఏవీకావు
34. ఆర్థిక వ్యవస్థ పురోగతిలో ఉంది అని చెప్పడానికి తృతీయరంగం వాటా, జాతీయ ఆదాయంలో [J.L. 2007]
   1) తగ్గడం 2) స్థిరంగా ఉండడం
   3) పెరగడం 4) మొదటి పెరిగి తరువాత తగ్గడం
35. లకడావాలా ఆర్థికవేత్త ప్రవేశపెట్టినది [2006 - Gaz]
   1) అభివృద్ధి ప్రణాళిక 2) రోలింగ్ ప్లాన్
   3) వార్షిక ప్రణాళిక 4) మానవ వనరుల ప్రణాళిక
36. భారతదేశ 5వ పంచవర్ష ప్రణాళిక కాలంలో ప్రవేశపెట్టిన ముఖ్య పథకము [2006 - Gaz]
   1) కుటుంబ సంక్షేమ కార్యక్రమము 2) IRDP
   3) కనీస అవసరాలు కార్యక్రమము 4) గ్రామీణ వనరుల పథకము

www.CareerJobIndia.com



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



37. మహల్‌నోబిస్ నమూనాకు ప్రత్యామ్నాయంగా వేతన వస్తువులు నమూనాను వివరించినవారు [2006 - Gaz]

1) వకీల్ బ్రహ్మానంద 2) జగదీష్ భగవతి
3) ఎస్. చక్రవర్తి 4) డి.ఆర్. గాడ్గిల్

38. TRYSEM పథకాన్ని ప్రవేశపెట్టిన సంవత్సరము [2006 - Gaz]

1) 1986 2) 1981 3) 1984 4) 1979

39. భారతదేశంలో " రోలింగ్ ప్రణాళిక " (Rolling Plan) మొదట ప్రవేశపెట్టబడిన సంవత్సరము [2006 - Gaz]

1) 1981 – 82 2) 1978–79 3) 1969 – 70 4) 1968 – 69

40. భారతదేశ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రాథమికరంగం నుంచి జనించే ఆదాయం ఇలా ఉంది [Non-GTG-2005]

1) సేవల రంగంనుంచి జనించే ఆదాయం కంటే ఎక్కువ, కాని ద్వితీయ రంగం నుంచి జనించే దానికంటే తక్కువ
2) మాధ్యమిక రంగం నుంచి జనించే దానికంటే తక్కువ. అలాగే సేవలు రంగం నుంచి జనించే దానికంటే కూడా ఎక్కువ
3) ద్వితీయ, తృతీయ రంగాలనుంచి వచ్చే అదాయం కంటే తక్కువ
4) ద్వితీయ రంగం నుంచి వచ్చే ఆదాయంకంటే ఎక్కువ. కాని తృతీయరంగం నుంచి వచ్చేదానికంటే తక్కువ

41. 10వ పంచవర్ష ప్రణాళికలో క్రింది వానిలో దీనికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు [Gr-2005]

1) వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి 2) ఇంధనం (శక్తి)
3) సాంఘిక సేవలు 4) రవాణా

42. 10వ పంచవర్ష ప్రణాళికా కాలానికి స్థూలదేశీయ పొదుపు (GDP) స్థూలదేశీయోత్పత్తిలో ఎంత శాతం అని అంచనా వేశారు [Gr-2005]

1) 26.8 2) 24.0 3) 25.6 4) 23.0

43. భారతదేశంలో ప్రాథమిక రంగంలో జనిస్తున్న ఆదాయశాతం [Gr-2005]

1) తృతీయరంగం నుంచి ఉత్పన్నం అయేదానికంటే ఎక్కువ, మాధ్యమిక రంగంలో జనించే దానికంటే తక్కువ
2) ద్వితీయ, తృతీయ రంగాలు నుంచి జనించే దానికంటే ఎక్కువ
3) తృతీయ, ద్వితీయరంగాలు నుంచి జనించే దానికంటే తక్కువ
4) ద్వితీయ రంగంనుంచి జనించేదానికంటే ఎక్కువ, కాని తృతీయ రంగంనుంచి జనించే దానికంటే తక్కువ

www.CareerJobIndia.com



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



44. 10వ పంచవర్ష ప్రణాళిక ఈ వృద్ధిరేటును సాధించాలనుకుంటున్నది [J.L. 2004]
1) 9% సాలీనా 2) 10% సాలీనా 3) 8% సాలీనా 4) పైవేవీకాదు

45. 9వ పంచవర్షప్రణాళికా కాలంలో భారతదేశంలో ఉత్పత్తి కారకాల దృష్ట్యా జాతీయ ఉత్పత్తి సగటు వార్షికవృద్ధిరేటు [J.L. 2004]
1) 5.5% 2) 5.7% 3) 5.6% 4) 5.8%

46. 10వ ప్రణాళికలో భారతదేశ GDP లో గృహరంగం చేసిన పొదుపుశాతం [J.L. 2004]
1) 26.7 2) 22.6 3) 24.2 4) 19.2

47. 2003–04 నాటికి భారతదేశంలో ఆహారధాన్యాల ఉత్పత్తి [J.L. 2004]
1) 182 మి.ట. 2) 230 మి.ట 3) 212 మి.ట 4) 196 మి.ట

48. 2వ పంచవర్ష ప్రణాళికలో ఉపయోగించిన అభివృద్ధి వ్యూహంకు ప్రాథమిక ఆధారం [J.L. 2004]
1) మహల్‌నోబిస్ నమూనా 2) ఫెల్డ్ మన్ నమూనా
3) కాల్డర్ నమూనా 4) వకీల్ – బ్రహ్మానంద నమూనా

49. 10వ పంచవర్ష ప్రణాళికలో ఆశించిన వృద్ధిరేటు [J.L. 2006]
1) సాలీనా 9% 2) సాలీనా 8% 3) సాలీనా 10% 4) సాలీనా 7%

50. 1999లో ప్రవేశపెట్టబడ్డ " స్వర్ణజయంతి గ్రామ స్వయం ఉపాధి యోజన" క్రింది పథకాలను కలుపగా ఏర్పడ్డది [J.L. 2006]
1) IRDP మరియు 10 లక్షల బావుల పథకం 2) IRDP మరియు ఇందిరా గృహనిర్మాణ పథకం
3) IRDP మరియు ఉద్యోగ గ్యారంటీ పథకం 4) IRDP మరియు జవహర్ రోజ్‌గార్ యోజన

51. జాతీయ అభివృద్ధి సంస్థను ఎప్పుడు నెలకొల్పారు [J.L. 2006]
1) 1950 2) 1952 3) 1951 4) 1956

52. 1990 – 91 లోని ఆర్థిక సంస్కరణలు వీటిలో ప్రవేశపెట్టలేదు [DL. 2007]
1) విదేశీ వర్తకము 2) పన్నుల విధానము
3) శ్రామిక చట్టాలు 4) బ్యాంకింగ్ రంగము

53. ప్రభుత్వరంగ సంస్థలలో స్వచ్ఛంద పదవీ విరమణ పథకం ప్రవేశపెట్టడానికి కారణం [DEO- 08]
1) అధిక సిబ్బంది 2) అసమర్థ సిబ్బంది 3) దుర్నిర్వహణ 4) భ్రష్టాచారము

54. భారతదేశంలో మొదటి పెట్టుబడి వెనుకకు తీసుకొను సంఘం (Disinvestment commission) అధ్యక్షుడు ఎవరు [DEO- 08]
1) ఆర్.సి. దత్తా 2) జి.వి. రామకృష్ణ
3) జె. వర్మ 4) సి.హెచ్. హనుమంతరావు

55. ఆహారధాన్యాలకు సంబందించి ఇండియా, యు.ఎస్.ఎ మధ్య ఒప్పందాన్ని ఎమంటారు
1) గాట్ ఒప్పందం 2) డంకెల్ ప్రతిపాదన 3) పి.యల్. 480 4) యస్.యల్. 480





www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



56. 'నవరత్నాలు' హోదా కలిగిన ప్రభుత్వరంగ సంస్థలు అనుభవించేది [DEO- 08]
1) స్వతంత్ర పరిపాలన పరమైన ప్రతిపత్తి 2) స్వతంత్ర కార్యపర ప్రతిపత్తి
3) స్వతంత్ర ఆర్థికపరమైన ప్రతిపత్తి 4) 1 మరియు 3

57. అవస్థాపనా అభివృద్ధిని ఇటీవలి కాలంలో చేసేదెవరు ?
1) పబ్లిక్ మాత్రమే 2) ప్రైవేట్ మాత్రమే
3) పబ్లిక్ మరియు ప్రైవేటు రెండూ 4) పబ్లిక్ - ప్రైవేటు భాగస్వామ్యం

58. ఆర్థిక వృద్ధి ప్రతిఫలాలు అన్ని తరగతులు వారికి చేరి పేదరికం తగ్గును అని నమ్మే సిద్ధాంతం [JL-2003]
1) వికేంద్రీకరణ వృద్ధి సిద్ధాంతం 2) పరిహార వ్యయసిద్ధాంతం
3) ట్రికిల్ డౌన్ సిద్ధాంతం 4) వ్యత్యాసాల సిద్ధాంతం

59. 1991 తరువాత ప్రణాళికా వృద్ధి వ్యూహానికి ప్రాధాన్యత ఇవ్వని అంశం [JL-2003]
1) ప్రయివేటు రంగం 2) FDI
3) దిగుమతుల ప్రతిస్థాపన 4) సరళీకృత పారిశ్రామిక విధానం

60. ప్రణాళికా సంఘం 1999 -2000 సంవత్సరంలో పేదరికంపై వేసిన అంచనాలు ప్రకారం పేదరికానికి దిగువన ఉన్నవారి శాతం [JL-2003]
1) 26.1% 2) 29.2% 3) 27.1% 4) 36.0%

61. భారీపరిశ్రమల వ్యూహం దీనికి అధికప్రాధాన్యత ఇచ్చెను [JL-2003]
1) ప్రభుత్వరంగం 2) ప్రయివేటు రంగం
3) ప్రభుత్వ - ప్రయివేటురంగం 4) ఉత్పత్తి, వినియోగవస్తువులు

62. పనికి ఆహారపథకాన్ని ఈవిధంగా పునర్ నిర్మించెను [JL-2003]
1) ఉపాది హామీ పథకం (EGS) 2) జాతీయ గ్రామీణ ఉపాధి పథకం (NREP)
3) క్రస్ ప్రోగ్రామ్ ఫర్ రూరల్ ఎంప్లాయ్‌మెంట్ 4) పైవేవీకావు

63. ఈ రంగపు పొదుపు అత్యధికము [GP-II -2003]
1) గృహరంగము 2) కార్పోరేటు రంగము 3) ప్రభుత్వరంగము 4) పైవేవీకావు

64. సరళీకరణ అనగా [GP-II -2003]
1) డీలైసెన్సింగ్ 2) ప్రైవేటీకరణ
3) విదేశీవ్యాపారం, పెట్టుబడులపై ఆంక్షలను తగ్గించుట 4) పైవన్నీ

65. 1991లో ఈ క్రింది విధంగా రూపాయి మూల్యహీనకరణ జరిగింది [GP-II -2003]
1) 18% 2) 33% 3) 22% 4) 15.5%

66. ఆర్థికరంగములో సంస్కరణలును సూచించిన సంఘము [GP-II -2003]
1) రాజాచెల్లయ్యకమిటీ 2) నరసింహం కమిటీ 3) దంత్వాలా కమిటీ 4) పైవేవీకావు



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



67. నూతన ఆర్థిక విధానం ప్రధాన లక్ష్యం [GTL - 2001]
1) ప్రభుత్వరంగసంస్థల పాత్రను తగ్గించుట 2) ప్రయివేటు రంగసంస్థల పాత్రను తగ్గించుట
3) ఎగుమతులను పెంచడం 4) 1 మరియు 2

68. 1951 నుంచి భారతదేశ జాతీయోత్పత్తి పారిశ్రామిక మూలము (Industral Origin) దృష్ట్యా [GTL -2001]
1) ఇతర రంగాలతో పోల్చినప్పుడు ప్రాథమిక రంగపు వాటా మెరుగైనది
2) ద్వితీయ రంగపు వాటి ఇతర రంగాలతో పోల్చినప్పుడు తగ్గింది.
3) అన్ని రంగాలు వాటాలు పెరిగినవి
4) ప్రాథమిక రంగంవాటా తగ్గి, ద్వితీయ, తృతీయ రంగాల వాటాలు పెరిగినవి.

69. నరసింహం కమిటీ ఎన్ని అంచెల బ్యాంకింగ్ నిర్మాణాన్ని సూచించెను
1) 2 2) 3 3) 4 4) 5

70. ప్రభుత్వరంగ సంస్థల లక్ష్యం [GTG-2000]
1) ప్రబుత్వానికి లాభాలను సంపాదించటం
2) ప్రైవేట్ రంగ సంస్థలతో పోటీపడటం
3) దేశ పారిశ్రామికీకరణకు బలమైన పునాది వేయడం
4) పైవన్నియు

71. భారతదేశంలో 1990లో సంభవించిన నిర్మాణాత్మక సంక్షోభం ఇలా ప్రతిబింబించింది. [GP-2005]
1) సాధారణ స్థూల ఆర్థిక అసంతులనం
2) విస్తరిస్తున్న ప్రభుత్వ వ్యయ ఆధాయాల అంతరం
3) తగినంత విదేశీ ద్రవ్యమారకం రాశి లేకపోవడం
4) వ్యాపార చెల్లింపుల శేషం సంక్షోభం

72. భారతదేశంలో ‘ ప్రయివేటీకరణ’ అంటె అర్థం [GP - 2005]
1) PSU లలో ప్రభుత్వ ఈక్విటీలను తగ్గించడం
2) కొత్త క్షేత్రాలలో ప్రయివేటు పెట్టుబడిని అనుమతించడం
3) జాతీయంచేసిన పరిశ్రమలను డీ నేషనలైజ్ చేయడం
4) పైవన్నీ

73. 1973 నాటి విదేశీ ద్రవ్య మారక రెగ్యులేట్ చట్టం దీని ద్వారా పునఃస్థాపితం చేయబడింది [GP-2005]
1) విదేశీ ద్రవ్యమారక నియంత్రణ చట్టం 2) విదేశీ ద్రవ్యమారక మేనేజ్‌మెంట్ చట్టం
3) మని లాండరింగ్ చట్టం 4) భారతీయ విత్తచట్టం.





www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



74. భారతదేశంలో 10వ పంచవర్షప్రణాళిక ఎప్పుడు ప్రారంభించారు [JL-2003]
1) 1-4-2002 2) 1-4-2007 3) 1-4-2000 4) 1-4-2003

75. ఉత్పత్తి ఉత్పాధికతము సాంకేతికతను కనుగొన్నది ఎవరు [JL-2003]
1) కోసే 2) మార్షల్ 3) చాంద్‌లేర్ 4) లియాంటిప్

76. ట్రికిల్ డౌన్ వ్యూహం (పద్ధతి) తెలియుజేయునది [JL-2001]
1) అధికజాతీయాదాయం వల్ల వృద్ధిరేటు పెరిగి పేదరికంను తగ్గించగలదు
2) పుఃనపంపిణీ పద్ధతులు ద్వారా అధిక ఆదాయవర్గంవారి ఆదాయంను తగ్గించవచ్చు
3) సామాజిక రంగానికి ప్రాధాన్యతనిచ్చెను
4) పైవేవీకావు

77. ICOR అనగా [JL-2001]
1) Industrial capital - output Ratio 2) International capital - output ratio
3) Investment capital - out put ratio 4) Incremental capital - output ratio

78. " గ్రామీణ ఉపాదిని కల్పించు" జవహర్ రోజ్‌గార్ యోజన కార్యక్రమమును ఎప్పుడు ప్రవేశపెట్టారు [JL-2001]
1) 1965 2) 1979 3) 1989 4) 1990

79. భారతదేశంలో 4వ పంచవర్ష ప్రణాళిక యొక్క వ్యూహరూపశిల్పి ఎవరు [JL-2001]
1) A.S. Manne and Rudhra 2) A.K. Sen and K.N. Raj
3) P.c. Mahalnobis 4) Sukhomoi chakravarthy

80. 2వ పంచవర్ష ప్రణాళికలో మన వ్యూహం [JL-2003]
1) సమగ్ర ప్రణాళిక పద్ధతి 2) మిశ్రమ ఆర్థిక వ్యవస్థ
3) సంతులిత వృద్ధి 4) అసంతులిత వృద్ధి

81. దీర్ఘదర్శి ప్రణాళిక దీనికి సంబంధించినది [JL-2003]
1) స్వల్పకాల ప్రణాళిక 2) బ్లాకు స్థాయి ప్రణాళిక
3) దీర్ఘకాల ప్రణాళిక 4) సూక్ష్మస్థాయి ప్రణాళిక

82. దారిద్ర్య నిరుద్యోగితల నిర్మూలనను స్పష్టంగా ఈ ప్రణాళికలో ఉద్ఘాటించబడినది [JL-2003]
1) 3వ ప్రణాళిక 2) 4వ ప్రణాళిక 3) 5వ ప్రణాళిక 4) 6వ ప్రణాళిక

83. భారతదేశ 10వ పంచవర్ష ప్రణాళిక కాలం [JL-2003]
1) 1992 -97 2) 1997 -2002 3) 1985 - 90 4) 2002 - 2007

84. 10వ పంచవర్ష ప్రణాళిక సగటు జి.డి.పి పెరుగుదల లక్ష్యం [JL-2005]
1) 6.5 2) 7.5 3) 8.0 4) 8.5

85. యల్.పి.జి. నమూనాభివృద్ధి 1991న పరిచయం చేసినది [JL-2005]
1) పి.వి. నరసింహారావు 2) వి.పి. సింగ్ 3) చిదంబరం 4) మన్మోహన్‌సింగ్



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



86. పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థలో వనరుల కేటాయింపు యొక్క ముఖ్య అంశాలు [JL-2002]
1) కార్మిక సంఘాల యొక్క బలము 2) ప్రభుత్వ విధానాలు
3) మూలధన వస్తువుల డిమాండు 4) ధరల యంత్రాగము

87. భారతదేశము స్వతంత్రము వచ్చిన తరువాత వ్యవస్థ నిర్మాణము
1) పెట్టుబడిదారి వ్యవస్థముందుగా 2) కమ్యూనిస్టు ఆర్థిక వ్యవస్థగా
3) మిశ్రమ ఆర్థి వ్యవస్థగా 4) పెట్టుబడిదారి వ్యవస్థగా

88. ప్రదమ పంచవర్ష ప్రణాళిక ఎప్పుడు ప్రారంభమయ్యెను [JL-2002]
1) 1961 2) 1951 3) 1971 4) 1981

89. 9వ పంచవర్ష ప్రణాళిక ప్రధానముగా [JL-2002]
1) వృద్ధి, సామాజిక న్యాయము మరియు సమానత్వము 2) వ్యవసాయ రంగము మాత్రమే
3) విద్య 4) స్వయంప్రతిపత్తి

90. 9వ పంచవర్ష ప్రణాళికలో వ్యయ కేటాయింపులో అధిక ప్రాధాన్యత ఇవ్వబడినది [JL-2002]
1) వ్యవసాయము మరియు గ్రామీణ అభివృద్ధి 2) పారిశ్రామిక అభివృద్ధి
3) ప్రాంతీయ అభివృద్ధి 4) పైవి ఏవికావు

91. 9వ పంచవర్ష ప్రణాళికలో ప్రభుత్వ రంగ పెట్టుబడి (ప్రతిపాదించినది) [JL-2002]
1) 5,00,000కోట్లు 2) 8,59,200కోట్లు 3) 7,00,000కోట్లు 4) పైవి ఏవికావు

92. IRDP ప్రారంభమయినది [JL-2002]
1) 1988 – 89 2) 1978 – 79 3) 1868 – 69 4) 1998 – 99

93. 9వ పంచవర్షప్రణాళికలో ఎక్కువ శాతం వనరులు [JL-2004]
1) వ్యవసాయ రంగము 2) విద్యుత్ రంగము 3) నీటిపారుదల 4) గ్రామీణ అభివృద్ధి

94. మొదటి పంచవర్ష ప్రణాళిక ప్రాంభమయినది [JL-2004]
1) 1961 2) 1951 3) 1971 4) 1981

95. 9వ పంచవర్షప్రణాళిక ముఖ్య ప్రాధాన్యత [JL-2004]
1) వృద్ధి సామాజిక న్యాయము మరియు సమానత్వము 2) విద్య
3) వ్యవసాయరంగం 4) స్వయంసంవృద్ధి

96. 9వ పంచవర్షప్రణాళిక లక్ష్యాలు ఏవి [JL-2001]
1) సామాజిక న్యాయంతో వృద్ధి 2) వృద్ధితో సమానత
3) వృద్ధితో మానవ వృద్ధి సూచిక 4) వృద్ధితో సామాజిక న్యాయం మరియు సమానత

97. 'లీడ్ బాంక్' పథకము పరిచయమైనది [JL-2001]
1) 3వ ప్రణాళికి 2) 4వ ప్రణాళిక 3) 2వ ప్రాణాళిక 4) 5వ ప్రణాళిక

98. 6వ పంచవర్ష ప్రణాళికలో ప్రభుత్వ రంగ సంస్థలలో మొత్తం పెట్టుబడి కోట్ల రూపాయిలలో [JL-1999]
1) 1960 2) 4600 3) 8.500 4) 1.09,290



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



99. 7వ పంచవర్ష ప్రణాళికలో ప్రభుత్వ రంగం సంస్థలలో మొత్తం పెట్టుబడి కోట్ల రూపాయిలలో (ప్రతిపాదించినది) [JL-1999]
1) 1,80,000 2) 3,48,148 3) 1,54,518 4) 3,22,366

100. ఉత్పత్తి పద్ధతుల ఎంపిక వీటిమధ్య ఎంపికను సూచిస్తుంది [JL-2000 - 01]
1) శ్రమ సాంద్రత మరియు మూలధన సాంద్రత
2) పురాతన సాంకేతిక పరిజ్ఞానం మరియు ఆధునిక సాంకేతికపరిజ్ఞానం
3) పెద్దతరహా మరియు చిన్నతరహా పరిశ్రమలు
4) ప్రభుత్వ రంగం మరియు ప్రైవేటు రంగం

101. 1951 నుండి భారత దేశ జాతీయోత్పత్తి పారిశ్రామిక మూలము దృష్ట్యా [JL-2000 - 01]
1) ఇతర రంగాలతో పోల్చినప్పుడు ప్రాథమిక రంగం వాట మెరుగైనది
2) ద్వితీయ రంగం వాటా తగ్గింది
3) అన్ని రంగాల వాటాలు పెరిగినవి
4) ప్రాథమిక రంగం వాటా తగ్గి, తృతీయ రంగం వాటా ద్వితీయరంగం వాటా కన్నా త్వరితంగా మొరుగవుతున్నది

102. NREP ముఖ్యోద్దేశము [JL-2000 - 01]
1) వ్యవసాయంలో పని లేని కాలంలో ఉపాది కల్పించడం
2) గ్రామాలలో భూమిలేని వారికి ఉపాది విస్తరించడం
3) గ్రామీణ యువకులలో నిరుద్యోగితను నిర్మూలించడం
4) గ్రామీణ యువకులకు శిక్షణ ఇవ్వడం

103. కనీస అవసరాల పథకం ఈ కాలంలో ప్రవేశపెట్టబడింది [JL-2000 - 01]
1) 7వ ప్రణాళిక 2) 6వ ప్రణాళిక 3) 5వ ప్రణాళిక 4) 4 వ ప్రణాళిక

104. భారతదేశ ప్రణాళిక సంఘం అధ్యక్షుడు [JL-2000 - 01]
1) ప్రధానమంత్రి 2) ఆర్థికమంత్రి 3) రాష్ట్రపతి 4) ఉపరాష్ట్రపతి

105. మొదటి పంచవర్ష ప్రణాళిక ఈ రంగానికి ప్రాధాన్యత ఇచ్చింది [JL-2000 - 01]
1) వ్యవసాయం 2) పరిశ్రమలు 3) బ్యాంకింగ్ 4) రవాణా

106. 8వ పంచవర్ష ప్రణాళిక ముఖ్యోద్దేశం [JL-2000 - 01]
1) విదేశీ ఋణాలను తగ్గించడం 2) దిగుమతులను తగ్గించడం
3) ఉద్యోగితను పెంచడం 4) ఎగుమతులను తగ్గించడం

107. ఉత్పాదక ఉత్పత్తి విశ్లేషను ఈ విధంగా కూడా పిలుస్తారు [JL-2000 - 01]
1) NRY 2) ట్రికిల్ డౌన్ సిద్ధాంతం
3) ఉత్పత్తి ఫలం 4) అంతర్ పరిశ్రమ విశ్లేషణ

108. ఉత్పాదక – ఉత్పత్తి విశ్లేషణ ఈయనతో ముడిపడివుంది
1) ఆడమ్‌స్మిత్ 2) లియాంటిఫ్ 3) ఉర్‌సాల హిక్స 4) మహలనోబిస్





www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



109. భారతదేశంలో పంచవర్ష ప్రణాళికలు డ్రాఫ్టును చివరకు ఎవరు ఖరారు చేయుదురు
1) పార్లమెంటు 2) జాతీయ అభివృద్ధి మండలి
3) ప్రణాళికా సంఘము 4) భారతరాష్ట్రపతి

110. భారతదేశమ ప్రణాళికా సంఘానికి చైర్మన్
1) విత్తమంత్రి 2) ప్రణాళికా రచన మంత్రి
3) ప్రధానమంత్రి 3) భారతరాష్ట్రపతి

111. పనికి ఆహారపథకం ఈ సం॥లో ప్రవేశపెట్టబడింది
1) 1966 2) 1956 – 59 3) 1977 4) 1987

112. ప్రణాళికా విరామము ఉన్న కాలం
1) 1966 –69 2) 1956 – 59 3) 1989 – 92 4) 1, 2 మరియు 3

113. 4వ పంచవర్ష ప్రణాళిక ప్రవేశ పెట్టబడిన సంవత్సరము
1) 1966 2) 1968 3) 1969 4) 1971

114. 6వ పంచవర్ష ప్రణాళిక ప్రకారము గ్రామీణ ప్రాంతాల్లో దారిద్ర్య రేఖను యీ ప్రాతిపదిక మీద ధృవీకరించారు
1) ప్రతి దినము తీసుకొనే ఆహారంలో 2100 కాలరీలు
2) ప్రతి దినము తీసుకొనే ఆహారంలో 2200 కాలరీలు
3) ప్రతి దినము తీసుకొనే ఆహారంలో 2300 కాలరీలు
4) ప్రతి దినము తీసుకొనే ఆహారంలో 2400 కాలరీలు

115. నాబార్డు స్థాపించబడిన సంవత్సరము
1) 1982 2) 1991 3) 1965 4) 1974

## ASO 2008

116. 1991లో పన్ను సంస్కరణల కమిటి ఎవరి అధ్యక్షతన ఏర్పాటు చేయడమైనది. [ ]
1) చెల్లయ్య 2) హనుమంతరావు 3) రంగరాజన్ 4) ఐ.జి.పటేల్

117. మిశ్రమ ఆర్థిక వ్యవస్థ అనగా [ ]
1) వ్యవసాయ మరియు పరిశ్రమ సమ్మేళనము
2) సాంప్రదాయ మరియు ఆధునిక సమ్మేళనము
3) పబ్లిక్ మరియు ప్రయివేట్‌రంగ సమ్మేళనము
4) అభివృద్ధి చెందిన మరియు వెనుకబడిన ఆర్థిక వ్యవస్థ సమ్మేళనము

118. భారతదేశములో మొదటి పంచవర్ష ప్రణాళికలో ఏ రంగమునకు ప్రాధాన్యత ఇవ్వడమైనది [ ]
1) వ్యవసాయ రంగము 2) ఉత్పత్తి రంగము
3) తృతీయ రంగము 4) ఉత్పత్తి మరియు తృతీయ రంగము





www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



119. భారతదేశములో పదవ పంచవర్ష ప్రణాళిక పూర్తియైన తేది [ ]
1) 31 డిశంబరు 2006 2) 28 ఫిబ్రవరి 2007
3) 31 మార్చి 2007 4) 30 జూన్ 2007

120. భారతదేశములో ఇంక్లూజివ్ వృద్ధి (inclusive growth) ఉద్దేశము ఏ పంచవర్ష ప్రణాళికలో యున్నది [ ]
1) 5వ పంచవర్ష ప్రణాళిక 2) 8వ పంచవర్ష ప్రణాళిక
3) 10వ పంచవర్ష ప్రణాళిక 4) 11వ పంచవర్ష ప్రణాళిక

121. మహల్‌నోబిస్ అభివృద్ధి వ్యూహము నొక్కి చెప్పినది దేనిపైనా [ ]
1) భారీ పరిశ్రమ వృద్ధి 2) దారిద్ర్య నిర్మూలన
3) చిన్నతరహా రంగ వృద్ధి 4) వ్యవసాయరంగ వృద్ధి

122. పేదరిక నిర్మూలన కొరకు మొదటిసారిగా ఎక్కువగా ప్రాధాన్యత ఇచ్చిన పంచవర్ష ప్రణాళిక [ ]
1) 2వ పంచవర్ష ప్రణాళిక 2) 3వ పంచవర్ష ప్రణాళిక
3) 4వ పంచవర్ష ప్రణాళిక 4) 5వ పంచవర్ష ప్రణాళిక

## ENDOWMENT 2008

123. పదవ ప్రణాళిక సూచించిన వృద్ధిరేటు [ ]
1) 7 శాతం 2) 8 శాతం 3) 9 శాతం 4) 6 శాతం

124. ప్రతిఫల లేదా ఫలన కాలం (Gestation Period) అనగా [ ]
1) ఆరంభ దశ కాలము 2) ఉత్పత్తి చేయుటకగు కాలము
3) ప్రాజెక్ట్ బావన నుండి పూర్తి అయ్యేవరకు గల కాలం
4) పైవేవీ కాదు

125. పనికి ఆహారము కార్యక్రమము ఏ ప్రణాళికలో ప్రవేశపెట్టినారు [ ]
1) 4వ 2) 5వ 3) 6వ 4) 7వ

126. మొదటి ప్రణాళిక దేనికి ప్రాధాన్యత ఇచ్చింది. [ ]
1) వ్యవసాయము 2) పరిశ్రమలు 3) ఉద్యోగిత కల్పనలు 4) పైవేవీ కాదు

127. ఈ క్రింది వానిలో ఏది దారిద్ర్య నిర్మూలన కార్యక్రమము కాదు [ ]
1) NREP 2) IRDP 3) HYV 4) RLEGP

128. ఈ క్రింది వానిలో ఏది చివరగా పంచవర్ష ప్రణాళికలను ఆమోదించును [ ]
1) కేంద్ర మంత్రివర్గము 2) ప్రణాళికల పార్లమెంటు కమిటీ
3) ప్రణాళికా సంఘము 4) జాతీయ అభివృద్ధి సంస్థ




www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



129. స్థూల జాతీయ పొదుపుకు ఏ రంగం ఎక్కువగా తోడ్పడును [ ]

1) గృహ రంగము 2) ప్రభుత్వ రంగము
3) ప్రత్యక్ష ప్రభుత్వ రంగము 4) ప్రైవేట్ కార్పోరేటు రంగము

130. దారిద్ర్య రేఖను నిర్ణయించుట [ ]

1) తలసరి ఆహారము 2) కుటుంబ ఆదాయము
3) ప్రజల సాదారణ ఆరోగ్యము 4) ప్రజల వస్త్ర-గృహ అలవాట్లు

131. ఎప్పుడు గ్రామీణ ప్రాంతీయ బ్యాంకులు స్థాపించబడినవి [ ]

1) 1975 2) 1970 3) 1956 4) 1969

132. IRDP ని ఏ సంవత్సరంలో ప్రవేశపెట్టినారు [ ]

1) 1978-79 2) 1979-80 3) 1980-81 4) 1981-82

133. 2007 నాటికి పదవ ప్రణాళిక అడవుల విస్తీర్ణాన్ని ఎంత శాతంనకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకొంది [ ]

1) 33% 2) 30% 3) 28% 4) 25%

134. రోలింగ్ (Rolling) ప్రణాళిక ఏ కాలంలో రూపొందించబడెను [ ]

1) 1978-83 2) 1980-85 3) 1985-90 4) 2002-07

135. ఎవరు రోలింగ్ ప్రణాళికను వెనుకబడిన దేశములకు సూచించినారు [ ]

1) రోడాన్ 2) లెవిస్ 3) నర్క్స్ 4) గున్నార్ మిర్డల్

## UPSC - 2008

136. 11వ పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయ ఉత్పత్తిని పెంచుటకు తీసుకున్న వ్యూహంలో సరి అయినది ఏది. [ ]

ఎ) నీటి పారుదల గల భూమి వృద్ధిరేటు రెట్టింపు చేయుట
బి) నీటి నిర్వాహణ, వర్షపు నీటి సంరక్షణ, వాటర్ షెడ్ అభివృద్ధిని మెరుగుపరుచుట
సి) పరపతిని సులభంగా పొందేటట్లు ఏర్పాటుచేయుట

1) (ఎ) మరియు (బి) 2) (బి) మరియు (సి) 3) (ఎ) మరియు (సి) 4) (ఎ),(బి) మరియు (సి)

137. భారత నిర్మాణ పథకం (2005-09)లో భాగంకాని అవస్థాపనా సౌకర్యం ఏది [ ]

1) నీటి పారుదల 2) గ్రామీణ రోడ్లు 3) గ్రామీణ ఆరోగ్యం 4) గ్రామీణ ఆవాసం

138. 11వ ప్రణాళికలో Monitorable target లో లేనిది ఏది [ ]

(ఎ) ప్రణాళికాంతానికి GDP వృద్ధి 10% సాదించి 12వ ప్రణాళికలో దానిని కొనసాగించాలి
(బి) 2016-17 నాటికి తలసరి ఆదాయాన్ని రెట్టింపు చేయాలి
(సి) 20 మిలియన్ల నూతన పని అవకాశాలు కల్పించాలి

1) (ఎ) మాత్రమే 2) (బి) మాత్రమే 3) (సి) మాత్రమే 4) (బి) మరియు (సి)



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



## UPSC - 2006

139. క్రింది వాక్యాలలో సరియైనవి ఏవి ? [ ]

(ఎ) 10వ పంచవర్ష ప్రణాళిక 2007నాటికి పేదరికాన్ని 5 పాయింట్లు తగ్గించాలని నిర్ణయించింది

(బి) 10వ ప్రణాళికలో 2007 నాటికి అక్షరాస్యతలోను, వేతన రేటులోను లింగ అంతరాన్ని కనీసం 40శాతం తగ్గించాలని నిర్ణయించింది

(సి) 2001-11 మధ్య దశాబ్ద జనాభా వృద్ధిరేటు 16.2% తగ్గించాలని నిర్దేశించింది

(డి) 10వ ప్రణాళికలో 2007 నాటికి అక్షరాస్యతను 75% పెంచాలని నిర్దేశించెను

1) (ఎ) మరియు (బి) 2) (బి) మరియు (సి)

3) (బి), (సి) మరియు (డి) 4) (ఎ), (సి) మరియు (డి)

140. 2వ పంచవర్ష ప్రణాళికలోని భారీ పరిశ్రమల వ్యూహం అనేక కారణాల దృష్ట్యా విమర్శించబడింది ? వానిలో కానిదేది ? [ ]

1) కుటీర, చిన్న పరిశ్రమలను, వ్యవసాయరంగాన్ని విస్మరించెను

2) వర్తకలోటు పెరుగుశాతం వచ్చింది

3) నిరుద్యోగిత ఆదాయ అసమానతలు పెరిగాయి

4) పారిశ్రామిక సామర్థ్యం వైవిధ్యీకరణ చెందడంలోనూ, మూలధన వస్తురంగం విస్తరించడంలోను విఫలం చెందింది

## UPSC - 2005

141. రెండవ పంచవర్ష ప్రణాళిక ప్రారంభం నుంచి భారతదేశం అవలంభించిన అభివృద్ధి వ్యూహం ఈ అంశాలపై ఆధారపడి ఉంది ? [ ]

(ఎ) భారీ పరిశ్రమలు (బి) ఎగుమతుల ప్రోత్సాహం

(సి) తేలిక పరిశ్రమలు (డి) దిగుమతుల ప్రతిస్థాపన

క్రింది కోడ్‌లలో సరియైన దానిని ఎన్నుకొనుము ?

1) (ఎ) మరియు (బి) 2) (సి) మరియు (డి) 3) (ఎ) మరియు (డి) 4) (బి) మరియు (సి)

142. 10వ ప్రణాళికలో పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం అవలంభించిన నూతన విధానంలో సరియైనది ఏది ? [ ]

(ఎ) స్వయం సహాయక బృందాల ద్వారా పొదుపును సమీకరించి ఆదాయ కల్పన జరిగేటట్లు చూచుట

(బి) తక్కువ వడ్డీకి ఋణాలు అందించుట, ఆస్తులు పంపకం

(సి) పనికి ఆహారాన్ని అందించుట ద్వారా ఉపాది కల్పన

(డి) వ్యవసాయరంగంలో ప్రభుత్వ పెట్టుబడులు చేయుట

1) (ఎ), (బి) మరియు (డి) 2) (బి), (సి) మరియు (డి)

3) (ఎ) మరియు (సి) 4) (ఎ), (బి), (సి) మరియు (డి)



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



143. జతపరచండి. [ ]

**లిస్ట్-1** — **లిస్ట్-2**

(ఎ) 1999 — (1) సంపూర్ణ గ్రామీణ రోజ్‌గార్ యోజన

(బి) 1994 — (2) జిల్లా గ్రామీణ పారిశ్రామిక ప్రాజెక్టు

(సి) 2001 — (3) స్వర్ణజయంతి గ్రామ్ స్వరాజ్‌గార్ యోజన

(డి) 2000 — (4) ప్రధానమంత్రి గ్రామసడక్ యోజన

కోడ్

| | ఎ | బి | సి | డి |
|---|---|---|---|---|
| 1) | 3 | 2 | 1 | 4 |
| 2) | 4 | 1 | 5 | 2 |
| 3) | 3 | 1 | 2 | 4 |
| 4) | 4 | 3 | 1 | 2 |

144. క్రిందివానిలో సరియైనది ఏది ? [ ]

1) విత్తప్రణాళిక కంటే భౌతిక ప్రణాళిక ప్రాముఖ్యత కలిగినది
2) భౌతిక ప్రణాళిక కంటే విత్త ప్రణాళిక ప్రాముఖ్యత కలిగినది
3) రెండూ సమానమైన ప్రాముఖ్యత కలిగినవి
4) భౌతిక, విత్త ప్రణాళికలు పూరకాలు

145. క్రిందివానిలో 10వ ప్రణాళిక లక్ష్యం ఏది ? [ ]

1) లాభదాయకమైన నాణ్యత కలిగిన ఉపాధి నందించుట
2) నిలకడ దరలతో వృద్ధిని వేగవంతం చేయుట
3) 1 మరియు 2
4) ఏదీకాదు

146. క్రింది వానిలో సరియైనది ఏది ? [ ]

1) 10వ పంచవర్ష ప్రణాళికలో అదనంగా 41,110 M.W. శక్తిని పెంచాలని ప్రతిపాదించెను
2) 11వ పంచవర్ష ప్రణాళికలో అదనంగా 60,000 M.W. శక్తిని పెంచాలని ప్రతిపాదించెను
3) రెండూ సరియైనవే
4) 1 మాత్రమే సరియైనది

## UPSC - 2004

147. సూచనాత్మక ప్రణాళిక ఈ సూత్రంపై ఆదారపడును ? [ ]

1) కేంద్రీకృత నిర్వహణ మరియు అమలు
2) వికేంద్రీకృత నిర్వహణ అమలు
3) ఒక రంగం ఉత్పత్తి యొక్క వివరాలు మొత్తం
4) ప్రజలచేత ప్రణాళిక

148. 9వ పంచవర్ష ప్రణాళిక వ్యవసాయ రంగంలో సగటు వార్షిక వృద్ధిరేటు ? [ ]

1) 1.8 2) 2.1 3) 3.2 4) 4.6



www.CareerJobIndia.com

www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



149. 10వ పంచవర్ష ప్రణాళిక ప్రారంభం నాటికి శ్రమశక్తిలో "బ్యాక్‌లాగ్" (Backlog) నిరుద్యోగిత శాతం ? [ ]

1) 14% 2) 9% 3) 27% 4) 3%

150. 2వ పంచవర్ష ప్రణాళికలో అవలంభించిన మహాలనోబిస్ వ్యూహం ఈ రంగంలో పెట్టుబడికి ప్రాధాన్యత ఇచ్చింది ? [ ]

1) భారీ పరిశ్రమలు 2) వ్యవసాయం

3) వినియోగ వస్తు పరిశ్రమలు 4) ఎగుమతి పరిశ్రమలు

151. 9వ పంచవర్ష ప్రణాళికలో ఉపాంత మూలధన ఉత్పత్తి నిష్పత్తి ? [ ]

1) 5 : 2 2) 3 : 4 3) 4.53 4) 6.37

## UPSC - 2003

152. పంచాయితీ రాజ్ సంస్థల ద్వారా బలోపేతం అయ్యేవి ? [ ]

1) సూచనాత్మక ప్రణాళిక 2) నిర్మాణాత్మక ప్రణాళిక

3) కార్యాత్మక ప్రణాళిక 4) కేంద్రీకృత ప్రణాళిక

153. నిరంతర ప్రణాళిక లక్షణం ? [ ]

1) ప్రతి సం॥ లక్ష్యాలు మారవు

2) ప్రతి సం॥ కేటాయింపులు మారును

3) ప్రతి సం॥ లక్ష్యాలు, కేటాయింపులు కూడా మారును

4) ప్రతి సం॥ కేవలం లక్ష్యాలు మాత్రమే మారును

154. క్రిందివానిలో జాతీయాభివృద్ధి మండలి విధి కానిదేది ? [ ]

1) పంచవర్ష ప్రణాళికల ప్రగతిని సమీక్షించును

2) ముఖ్యమైన సాంఘిక, ఆర్థిక విధానాలను పరీక్షించును

3) రాష్ట్రాల మధ్య, బడ్జెట్ కేటాయింపుల నిర్ణయం తీసుకొనెను

4) ప్రణాళిక అమలుకు అవసరమైన పరిపాలన సేవల సామర్థ్యాన్ని మెరుగుపరుచును

155. భారత ప్రణాళిక అనుభవంలో వివిధ ప్రణాళికలలో వివిధ వృద్ధిరేట్లు సంబవించాయి. 5, 6, 7, 8 ప్రణాళికలకు సంబందించి అవరోహణ క్రమంలో సాధించిన వృద్ధిరేట్లను అమర్చండి ? [ ]

1) 5, 6, 7, 8 ప్రణాళికలు 2) 8, 7, 6, 5 ప్రణాళికలు

3) 8, 6, 5, 7 ప్రణాళికలు 4) 7, 8, 5, 6 ప్రణాళికలు

156. క్రిందివానిలో భారత ప్రణాళిక లక్షణం కానిదేది ? [ ]

1) నిర్దేశాత్మక ప్రణాళిక 2) పరిమిత కేంద్రీకృత ప్రణాళిక

3) ప్రజాస్వామ్య, సామ్యవాద ప్రణాళిక 4) సూచనాత్మక ప్రణాళిక



www.CareerJobIndia.com

Powered by : Allpapers.in



157. పంచాయితీరాజ్ వ్యవస్థల ఆధారంగా వికేంద్రీకృత ప్రణాళికను సూచించినది ? [ ]
1) బలవంతరాయ్ మెహత కమిటీ
2) మహలనోబిస్ కమిటీ
3) అశోక్ మెహతా కమిటీ
4) గాడ్గిల్ కమిటీ

158. క్రింది పథకాలలో [ ]
A) IRDP B) TRYSEM C) MWS D) DWCRA
స్వర్ణజయంతి గ్రామ్ స్వరాజ్‌గార్ యోజన (SGSY) లో విలీనం అయినదేది ?
1) A మరియు B
2) B మరియు C
3) A, B మరియు C
4) పైవన్నియు

## UPSC - 2002

159. 4వ పంచవర్ష ప్రణాళిక ఈ ప్రణాళిక తరువాత అమలులోకి వచ్చింది ? [ ]
1) 3వ పంచవర్ష ప్రణాళిక
2) మొదటి వార్షిక ప్రణాళిక
3) 3 సం॥ల ప్రణాళిక విరామం
4) భారత చైనా యుద్ధం 1962

## UPSC - 2001

